

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-5-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 97 పేజీలు: 10+4 వెల: 6.50



రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగిస్తాం: రాహుల్ 5లో

టి కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు 6లో




సోమవారం హైదరాబాద్‌లోని అంబర్‌పేట కార్నర్ సభలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

## మోడీ గ్యారంటీకి వారంటీ పూర్తి

### హైదరాబాద్ విశ్వనగరం కాంగ్రెస్ హయాంలోనే

### బిఆర్ఎస్ చచ్చిన పాముతో సమానం

### అంబర్‌పేట కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్

**హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ చచ్చిన పాముతో సమానం అని, మోడీ గ్యారెంటీకి వారంటీ అయిపోయిందని సిఎం రేవంత్‌రెడ్డి తనదైనశైలిలో తీవ్ర వ్యాఖ్యలు తెలిపారు. సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో >>2

# రైతుల ఖాతాల్లోకి రూ.2వేల కోట్లు



### నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### ఒక్క రోజునే 4 లక్షల మంది రైతులకు అందిన సాయం

### మూడు రోజుల్లో చెల్లింపులు పూర్తి

### ఐదెకరాలు పైబడిన రైతులకూ మంజూరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే6:** రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పంట పెట్టుబడి సాయం కింద రైతులకు అందించే రైతు భరోసా(రైతు బంధు) కింద రూ.2000 కోట్ల నిధులను వ్యవసాయ శాఖ సోమవారం సాయంత్రం విడుదల చేసింది. ఇప్పటి వరకు ఐదు ఎకరాల లోపు వారికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఇప్పుడు ఐదు ఎకరాల పైబడి వ్యవసాయ భూమి ఉన్న వారికి రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు గతంలో ప్రభుత్వం నిధులు ఇచ్చి తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటన రాగానే నిధులు విడుదల చేయడం ఆపేసింది. రైతు బంధు కొనసాగుతున్న కార్యక్రమం కావడంతో ఎన్నికల కోడ్ అడ్డురాదని భావించిన ప్రభుత్వం ఐదు ఎకరాల పైబడిన వారికి కూడా రైతు భరోసా నిధుల చెల్లింపులు ప్రారంభించేందుకు సన్నద్ధమైంది. రూ.2000 కోట్లకు పైగా నిధులను విడుదల >>2

## పంట పరిహారం నేరుగా రైతు ఖాతాల్లో జమ

### రూ. 15 కోట్ల నిధులు మంజూరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే6:** రాష్ట్రంలో వడగళ్ల వానలకు దెబ్బ తిన్న వ్యవసాయ,ఉద్యాన పంటలకు నష్టపరిహారం చెల్లించేందుకు సర్కార్ చర్యలకు ఉపక్రమించింది. రెవెన్యూ శాఖ పరిధిలోని విపత్తుల నిర్వహణ కింద 15కోట్ల 81లక్షల 41వేల రూపాయలను రైతులకు పరిహారంగా మంజూరు చేస్తూ ఆర్థికపరమైన అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ >>2



## కవితకు బెయిలు తిరస్కృతి

### ఢిల్లీ లిక్కర్ కేసు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) బెయిల్ నిరాకరించింది. ఈ మేరకు సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజా సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. తెలంగాణలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ స్టార్ కాంపైనర్‌గా తాను వున్నానని, ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు గానూ తనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని కవిత సిబిఐ ప్రత్యేక కోర్టును కోరడం తెలిసిందే. అయితే కవిత పిటిషన్‌ను సిబిఐతో పాటు ఇడి అధికారులు తీవ్రంగా వ్యతిరేకించడం విదితమే. కవిత బెయిల్ పిటిషన్‌పై ఈ నెల రెండవ తేదీనే వాదనలు పూర్తికాగా ఆరవ తేదీన తీర్పు వెలువరిస్తానని న్యాయమూర్తి చెప్పడం విదితమే. గత మార్చి నెల 15వ తేదీన కవితను ఇడి అధికారులు హైదరాబాద్ >>2

### మన గోదావరి మనకే.. యుద్ధం చేద్దాం

### బిజెపి పాలనలో అచ్ఛేదిన్ కాదు.. చచ్చేదిన్

### నిజామాబాద్‌లో మాజీ సిఎం కెసిఆర్



సోమవారం సాయంత్రం నిజామాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మాజీ సిఎం కెసిఆర్

## బిఆర్ఎస్ పిడికిలి బిగిస్తేనే 'రైతు బంధు' వస్తోంది..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే6:** కెసిఆర్ రథం ఎక్కంగనే రాష్ట్రంలో ప్రభుత్వానికి దెయ్యం వదిలిందని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వ్యాఖ్యానించారు. కెసిఆర్ బస్సెక్కి గర్జన జెయ్యంగనే దెబ్బకు దెయ్యం వదిలి బంద్ పెట్టిన రైతుబంధు మళ్లీ వేస్తున్నరని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేసిన కెసిఆర్... సోమవారం రాత్రి నిజామాబాద్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ పార్క్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో కెసిఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగ రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. పోరాడితే తప్ప ఏదీ జరగదు, తెలంగాణ శక్తి బిఆర్ఎస్, తెలంగాణ బలం బిఆర్ఎస్, తెలంగాణ గళం బిఆర్ఎస్, తెలంగాణ దళం బిఆర్ఎస్ అని పేర్కొన్నారు. ఇయ్యాల బిఆర్ఎస్ పిడికిలి బిగిస్తేనే దెయ్యం వదిలి,ముఖ్యమంత్రికి వణుకుడు పెట్టి రైతుబంధు ఏస్తున్నడు అని కెసిఆర్ అన్నారు. ఇప్పుడు రైతుబంధు ఏస్తున్నరు కానీ ముందుముందు దెబ్బ పెడతరు,గ్యారంటీగా ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నోళ్లకు రైతుబంధు ఎయ్యరట. ఎందుకు ఆరెకరాలు ఉన్నోళ్లు ఏం పాపం చేసింద్రు? ఏడెకరాలోళ్లు ఏం పాపం చేసింద్రు? వాళ్లకు రైతుబంధు ఎయ్యరట అని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన గ్యారంటీలన్నింటినీ అమలు చేయించాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలే.. బిఆర్ఎస్‌కు శక్తి ఉంటేనే తెలంగాణకు శక్తి ఉంటది' అని కెసిఆర్ చెప్పారు. గత ఐదు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపించిందని, ఒక్క గ్యారంటీ కూడా అమలు కాలేదన్నారు. కల్యాణ లక్ష్మీ తులం బంగారం వచ్చిందా? వడ్డు కొనడం లేదు. రూ.500 బోనస్ లేదు. తడిసిపోయిన ధాన్యం కొనే దిక్కులేదన్నారు. >>2

## బిఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో రజాకార్ల పాలనే

### గతంలో 74 ఎయిర్‌పోర్టులుంటే బిజెపి హయాంలో 140 అయ్యాయి

### మోడీ నాయకత్వంలో బలమైన దేశంగా భారత్: బిజెపి అధ్యక్షుడు నడ్డా



సోమవారం పెద్దపల్లి బహిరంగ సభలో నడ్డా

**పెద్దపల్లి, మే 6, ప్రభాతవార్త:** గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ తెలంగాణలో రజాకార్ల పరిపాలనను కొనసాగిస్తున్నాయని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. దళిత, ఆదివాసి, ఓబిసి రిజర్వేషన్లను ముస్లింలకు ఎలా కట్టపెట్టిందో ఆ పార్టీ మేనిఫెస్టో చూస్తే కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు మద్ధతుగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న నడ్డా కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై పదునైన విమర్శలు చేశారు. బిజెపికి నాలుగు వందల సీట్లు ఇస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తారని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు. మతపరమైన రిజర్వేషన్లు చేయరాదని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, అయినా ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించి విఫలం అయ్యిందని గుర్తు చేశారు. కోర్టు ఆదేశాలను సైతం పక్కన పెట్టి చట్టం చేసి మరీ నాలుగు శాతం రిజర్వేషన్లను అమలు చేసిన రజాకార్‌పార్టీ కాంగ్రెస్ అని నడ్డా అభివర్ణించారు. ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్లను ఎవరి కోటా నుంచి ఇచ్చారని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మతపరమైన రిజర్వేషన్లు ఎత్తివేస్తామని స్పష్టం చేశారు.

**ఆర్థికమైన శక్తిగా భారత్...**

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో దూసుకుపోతుందని, 8శాతం జిడిపితో 5వ స్థానానికి చేరుకుందన్న ఆయన, ఆటోముబైల్, ఫార్మా రంగాల్లో >>7

## నీట్ ప్రశ్నపత్రం తారుమారు!

### ఆసిఫాబాద్‌లో అధికారుల నిర్వాకం

### ఎస్‌బిఐనుంచి తేవాల్సిన పేపర్‌కు బదులు కెనరాబ్యాంక్‌లోని పేపర్ తెచ్చిన నిర్వాహకులు

### విద్యార్థులు రాసిన పత్రాలను పరిగణనలోకి తీసుకుంటామన్న అధికారులు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ఎంబిబిఎస్, బిడిఎస్‌తోపాటు మెడికల్ విద్యలో ప్రవేశాల కోసం.. ఆదివారం దేశ వ్యాప్తంగా జరిగిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2024లో భాగంగా కుమురంభీం ఆసిఫాబాద్‌జిల్లా కేంద్రంలో జరిగిన పరీక్ష కేంద్రంలో నీట్ ప్రశ్నాపత్రం తారుమారైంది దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఎన్‌టిఎ అందించిన పేపర్ కాకుండా .. >>7

## మేడిగడ్డ కుంగుబాటుకు గత సర్కారే కారణం

### బ్యారేజి మరమ్మతుకోసం నీటిని ఖాళీ చేయడానికి అనుమతించని ప్రభుత్వం

### చంద్రశేఖర్ అయ్యర్ కమిటీకి ఇఎన్‌సి జనరల్ అనిల్‌కుమార్ నివేదిక

**హైదరాబాద్, మే 6,ప్రభాతవార్త:** మేడిగడ్డ కుంగుబాటు పూర్తిగ బాధ్యత గత సర్కార్‌దే అని 2019లో వరదల సమయంలోనే మేడిగడ్డ నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయని నీటిపారుదలశాఖ ఇఎన్‌సి జి. అనిల్‌కుమార్ మార్చినెలలో రాష్ట్రానికి వచ్చిన ఎన్‌డిఎస్‌ఎ నిపుణుల కమిటీ చంద్రశేఖర్ అయ్యర్‌కు లిఖిత పూర్వకంగా నివేదించారు. అతితీవ్రవర్షం కురియడంతో 27లక్షల క్యూసెక్కులకు మించి వరదనీరు బ్యారేజి గుండా కొన్ని గంటల్లో ప్రవహించడంతో బ్యారేజి కింది వైపు బాగం పూర్తిగా దెబ్బతిన్నది. దీని మరమ్మతు కోసం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పలుమార్లు నిర్మాణ సంస్థకు కూడా మెమోలు అందించారు. నిర్మాణ సంస్థ బ్యారేజిలో నీళ్లు ఖాళీ చేస్తే మర్మతులు చేపడుతామని తెలిపింది. ఖాళీ చేయడానికి ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం అనుమతించకపోవడంతోనే బ్యారేజి పరిస్థితి నానాటికి క్షీణించిందని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ ఎన్‌డిఎస్‌ఎ విచారణ అధికారి చంద్రశేఖర్ అయ్యార్ స్పష్టంగా సమాధానం ఇచ్చింది. 2019 వర్షాకాలం >>2

### గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లా రైతుల కాళ్లు కడుగుతాం

### ఎన్నికల కోడ్ ముగియగానే ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజలు

### కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిశాక మరోపార్టీకి చోటులేదు

### కార్నర్ మీటింగ్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



సోమవారం బోనకల్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి

## ఇక బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు

**బోనకల్, మే6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి లేదని ఇవాళ ఏమి చూసుకొని ఖమ్మంలో ఆపార్టీ అభ్యర్థిని పోటీలోదింపారో ప్రజలకు అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిశాక మరో పార్టీకి స్థానం లేదని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర నియోజకవర్గం బోనకల్ మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.గతంలో కాంగ్రెస్ హయాంలోని ప్రభుత్వాలు ఏ విధంగా అభివృద్ధి చేశాయో భవి ష్యత్తులోనూ అదే విధంగా >>2

## ఎపి కొత్త డిజిపిగా హరీష్ గుప్తా

### తక్షణమే విధుల్లో చేరాలని సిఇసి ఆదేశం



**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి కొత్త డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తాను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది.ఆయన తక్షణం విధుల్లో చేరాలని ఆదేశించింది.ఇందుకు వీలుగా ఏపీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డికి ఆదేశాలను జారీ చేసింది.దీంతో హరీష్‌కుమార్ గుప్తా ఈ రోజు మధ్యాహ్నమే విధులు చేపట్టారు. ఎన్నికల విధులు, శాంతి భద్రతలకు భంగం కలుగకుండా ఎన్నికల నిర్వహణ తదితరం అంశాలకు సంబంధించిన అన్ని స్థాయిల అధికారులతో ఆయన సమీక్షను చేపడుతున్నారు.ఈ మధ్యాహ్నానికి పూర్వ వరకు డీజీపీగా ఉన్న కేవీ రాజేంద్రనాథ్ పై కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేసింది. ఆయనను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఆదేశించింది. నూతన డీజీపీ పోస్టులో నియమించేదుకు ముగ్గురు పేర్లతో కూడిన ప్యానెల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఈసీకి పంపింది. సీనియార్టీ జాబితాలో ఉన్న ఐపీఎస్ అధికారులు ద్వారకా తిరుమలరావు (ఆర్టీసీ ఎండీ), మాదిరెడ్డి ప్రతాప్, హరీశ్ కుమార్ గుప్తా పేర్లను సిఫార్సు చేసింది. >>2

## మూడోవిడత పోలింగ్ నేడే



పోలింగ్ కేంద్రాలకు ఇవిఎంలు తరలిస్తున్న దృశ్యం

### బరిలో పలువురు మహామహులు

**న్యూఢిల్లీ, మే 6:** మహామహుల పోటీతోమూడోవిడత లోక్‌సభ ఎన్నికలు అత్యంత ఉత్కంఠ భరితంగా సాగనున్నాయి. మంగళవారంనాడు జరిగే పోలింగ్‌లో మొత్తం 94 నియోజక వర్గాలున్నాయి. 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపరిధిలో ఈ పోలింగ్ జరుగు తుంది. 1300 మందికిపైగా అభ్యర్థులు బరిలో నిలిచారు. వారిలో 120 మంది మహిళలుసైతం పోటీకి సై అంటున్నారు. 11కోట్లమంది ఓటర్లు మూడోదశ పోలింగ్‌లో పాల్గొంటున్నారు. పోటీ చేస్తున్న ప్రముఖుల్లో కేంద్రమంత్రులు గాంధీనగర్‌నుంచి అమిత్‌షా, >>2



సోమవారం ధర్మశాలలో హిమాచల్ ప్రదేశ్ సెంట్రల్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# మూడోవిడత పోలింగ్ నేడే

>> మధ్య ప్రదేశ్‌లోని గుణనుంచి జ్యోతిరాదిత్యసింధియా, పోర్బందర్‌నుంచి మన్సుక్ మాండవీయ, రాజ్‌కోట్‌నుంచి పర్సోత్తం రూపాలా, ధార్వాడ్‌నుంచి ప్రహ్లాద్‌జోషి, ఆగ్రానుంచి ఎస్పీసింగ్ బాఘేల్‌లు బరిలోఉ న్నారు. ఇప్పటికే గుజరాత్‌లోని సూరత్ నియోజకవర్గంలో పోటీయే లేకుండా బిజెపి గెలిచింది.
ప్రధానిమోడీ సొంతరాష్ట్రంలో 25స్థానాలు పోలింగ్‌కువస్తు న్నాయి. మహారాష్ట్రలో 11, ఉత్తరప్రదేశ్‌లో పది, కర్ణాటకలో 14 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. అదనంగా ఛత్తీస్‌ఘర్, బీహార్, అసోం, పశ్చిమ బెంగాల్, గోవా, కేంద్రపాలితప్రాంతం దాద్రా నాగర్ హవేలి, డామన్ డయ్యూలు కూడా మూడో విడత పోలింగ్‌లోనే ఉన్నాయి. ప్రధానిమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు తమ ఓటు హక్కును గుజరాత్‌లో వినియోగించుకో నున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎంలు శివరాజ్ సింగ్‌చౌహాన్, దిగ్విజయ్‌సింగ్‌లు కూడా ఈసారి లోక్‌సభఎన్నికల బరిలోకి వచ్చారు. ఇక మహారాష్ట్ర లోని బారామతి నియోజకవర్గంపై ఈసారి అందరి దృష్టిపడింది. ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌కుమార్తె సుప్రియా సూలే పోటీచేస్తుంటే రెబెల్ ఎన్సీపీ నేత డిప్యూటి సిఎం అజిత్‌పవార్ భార్య సేనేత్రాపవార్ మరోవైపు పోటీలోఉన్నారు. మహారాష్ట్రలో రాయల్ కుటుంబానికి చెందిన షాహు ఛత్రపతి కాంగ్రెస్ నుంచి కోల్హాపూర్‌లోను, బిజెపిలో ఉదయన్‌రాజే భోసాలే సతారానుంచి కేంద్రమంత్రి నారాయణ్ రాణే రత్నగిరినుంచి పోటీలో ఉన్నారు. మొత్తం 2.09 కోట్లమంది ఇక్కడ పోటీలోఉన్నారు. మూడో దశలో 258 మందిబరిలో ఉన్నారు. ఇక ఉత్తరప్రదేశ్‌లో అయితే అఖిలేష్ సతీమణి డింపుల్ యాదవ్ మెయిన్‌పురి నుంచి పోటీలోఉన్నారు. ఫిరోజాబాద్ నుంచి రామ్‌గోపాల్‌యాదవ్ తన యుడు అక్షయ యాదవ్ తనబలం నిరూపించుకోనున్నారు. శివ్‌పాల్ యాదవ్ కుమారుడు ఆదిత్య యాదవ్ బదౌన్‌నుంచి పోటీలో ఉంటే కర్ణాటకలో మాజీ సీఎం బసవరాజ్‌బొమ్మై హావేరినుంచి ఎఐఎడిఎఫ్ బద్రుద్దీన్‌అజ్మల్ అస్సాంలోనిదుబ్రి స్థానంలోను పోటీలో ఉన్నారు.

# ఎపి డిజిపిగా హరీష్ గుప్తా

>> వీరిలో ద్వారకా తిరుమలరావు 1990 బ్యాచ్‌కు చెందిన అధికారి, మాదిరెడ్డి ప్రతాప్ 1991, హరీశ్‌కుమార్ గుప్తా 1992 బ్యాచ్‌లకు చెందినవారు.
హరీశ్‌కుమార్ గుప్తా ప్రస్తుతం హోంశాఖ కార్యదర్శిగా ఉన్నారు. ఈ ముగ్గిరిలో ఒకరని డీజీపీగా ఎన్నికల సంఘం ఎంపిక చేసే క్రమంలో సీనియార్టీ రీత్యా. ద్వారకా తిరుమలరావు నియమితులయ్యే అవకాశం ఉందని పోలీసు వర్గాల్లో చర్చ జరుగింది. అయితే సర్వీసులో పలు అంశాల ఆధారంగా హరీష్‌కుమార్ గుప్తాను డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. ఆయన ఏపీ పోలీసు పరిధిలోని ఎస్పీ స్థాయి నుంచి వివిధ గుర్తింపు పొందిన బాధ్యతలను నిర్వహించారు.

# రూ. 2వేల కోట్లు

>> చేస్తూ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రైతుల రైతుల ఖాతాల్లో నగదును ప్రభుత్వం జమ చేయడం ప్రారంభించింది. మూడు రోజుల్లో చెల్లింపుల ప్రక్రియ పూర్తవుతుందని సమాచారం.
9వ తేదీలోగా రైతుల ఖతాల్లో నిధులు జమ కానున్నాయి. తాము అధికారంలోకి రాగానే రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. కాగా, ఇప్పటి వరకు యాసంగి సీజనుకు సంబంధించి ఇంకా 39 లక్షల ఎకరాలకు రైతుబంధు సాయం చెల్లించాల్సి ఉంది. ఇందుకు దాదాపు 2 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసి ఇది వరకే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా, సోమవారం నిధులు విడుదల చేసింది. కాగా, ఈ యాసంగిలో ఇప్పటి వరకూ 64,75,319 మంది రైతులకు రైతు బంధు నిధులు పంపిణీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 1.50 కోట్ల ఎకరాల విస్తీర్ణానికి రైతు బంధు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 1కోటీ 11లక్షల 50 వేల ఎకరాలకు ఎకరానికి 5 వేల రూపాయలచొప్పున పంపిణీ చేయడం జరి గింది. ఇందుకు గాను 5,574.77 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసింది.
ఇప్పుడు నిధులు సర్దుబాటు కావడంతో ఇంకా 39 లక్షల ఎకరాలకు రైతు బంధు నగదు పంపిణీ చేయడం ప్రారంభించింది. రైతు భరోసా నిధులను ఈనెల 9వ తేదీలోగా పూర్తి స్థాయిలో జమ చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవల పలు ఎన్నికల ప్రచార సభల్లో స్పష్టం చేశారు.
ఈ మేరకు ఐదు ఎకరాలకు పైగా వ్యవసాయ భూములున్న రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం ప్రారంభమైంది. సోమవారం దాదాపు4లక్షలమంది రైతుల ఖాతాల్లో నిధులు జమఅయినట్లు సమాచారం. రైతు భరోసా నిధులు పడుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వేళ రైతు భరోసా నిదులు పడటంతో రాజకీయంగా హాట్ టాపిక్ అయింది.

# రైతు ఖాతాల్లో జమ

>> బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది యాసంగి సీజన్‌లో భాగంగా మార్చి 16 నుంచి 24వ తేదీ వరకు కురిసిన వడగండ్ల వర్షాల ప్రభావంతో కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట,మెదక్, ఆదిలాబాద్,నిర్మల్, మంచిర్యాల,కరీంనగర్,సంగారెడ్డి తదితర పది జిల్లాలోన పంట నష్టం జరిగింది. క్షేత్ర స్థాయిలో సర్వే చేసిన అనంతరం 15వేల 814.03 ఎకరాల విస్తీర్ణంలో వివిధ వ్యవసాయ,ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ప్రభుత్వ పెద్దల హామీ మేరకు రూ.15కోట్ల 81 లక్షల 40వేలను రైతులకు పంట నష్టపరిహారం కింద చెల్లించాల్సిన ఉన్న దృష్ట్యా ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయింది. రైతుల ఇబ్బందులు పరిగణలోకి తీసుకుని ఆ మొత్తం విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరగా ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. ఆమోదం తెలిపి వారం రోజుల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసేందుకు సన్నద్ధమైంది. ఈ నేపథ్యంలో తదనుగుణంగా నష్టపరిహారం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో మంగళవారం,బుధవారం లోపు పూర్తి స్థాయిలో జమ చేయడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించి ఆధార్‌కార్డు బ్యాంకు ఖాతా నంబరుతో లింకేజీ లేకపోతే తక్షణమే బ్యాంకు వెళ్లి రైతులు అనుసంధానం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. ప్రతి రైతు కూడా ఆ మొత్తం నష్టపరిహారం సాయం వ్యవసాయ సంబంధ పెట్టుబడుల కోసం వినియోగించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కామారెడ్డిలో 10వేల 328 ఎకరాలు, నిజామాబాద్‌లో 1,652 ఎకరాలు, రాజన్న సిరిసిల్లలో 1,014, సిద్దిపేటలో 746 ఎకరాలు, మెదక్‌లో 714 ఎకరాలు, ఆదిలాబాద్ 545 ఎకరాలు నిర్మల్‌లో 332 ఎకరాలు, మంచిర్యాలలో 244 ఎకరాలు, కరీంనగర్‌లో 160 ఎకరాలు, సంగాంరెడ్డిలో 76 ఎకరాలలో వ్యవసాయ,ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. ఎకరానికి రూ.10వేల చొప్పున 15వేల 246 మంది రైతులకు పరిహారం అందుతోంది. వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయి.



సోమవారం యుపిలోని కనౌజ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సమాజ్‌వాది అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్

# వారంటీ పూర్తి

>> భాగంగా సికింద్రాబాద్ కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా అంబర్‌పేట నియోజకవర్గంలోని ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో జరిగిన బహిరంగసభలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఏమి అభివృద్ధి చేశారో కెటిఆర్ తెలుసుకోవాలంటే పట్టుచీర కట్టుకుని ఆర్టీసి బస్సుల్లో ప్రయాణిస్తే తెలుసుకోవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనదైనశైలిలో పంచ్‌లు విసిరారు. 2004 నుంచి 2014 వరకు జంటనగరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో చేసిన అభివృద్ధి తప్ప పది సంవత్సరాల బిఆర్‌ఎస్ పాలనలో చేసిందేమి లేదన్నారు. కృష్ణాగోదావరి జలాల ద్వారా జంటనగరాల ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చిన ఘనత ఆనాడు సిఎంగా వైఎస్.రాజశేఖరెడ్డి, మంత్రిగా దానం నాగేందర్ ద్వారా సాధ్యమైంద న్నారు. దానంనాగేందర్‌కు నగరంలోని అన్ని ప్రాంతాలు గల్లీగల్లీ తెలుసునని, సమస్యలు కూడా తెలుసునని, అటువంటి వ్యక్తిని గెలిపిస్తే రేపు రాబోయే ఇండియా కూటమిలోదానం నాగేందర్‌కు కేంద్రంలో మంత్రిపదవి ఇప్పించే బాధ్యత తనది అని అన్నారు.
హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందింది అంటే అది కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమైందని అన్నారు. మాజీ ఎంపి హన్మంతరావు చేసిన విజ్ఞప్తి మేరకు వచ్చే బతుకమ్మ పండుగ వేడుకలను అధికారికంగా బతుకమ్మకుంటలోనే జరిపేలా చర్యలుతీసుకుంటానన్నారు. నగరంలో ఫైఓవర్లు, రోడ్లవెడల్పు, ఐటి పరిశ్రమలు, ఫార్మాకంపెనీలు, అంతర్జాతీయ స్థాయిలో ఆసుపత్రులను అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగానే సాధ్యమైందని అన్నారు. హైదరాబాద్ నగరానికి బతుకుదెరువు కోసం వచ్చే ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకోవడమే కాకుండా వారందరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు ఆదకుంటామన్నారు.

# 'రైతు బంధు' వస్తోంది..

>> కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై కెసిఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నరేంద్ర మోడీ పాలనలో అచ్ఛేదిన్ కాదు, చచ్చేదిన్ వచ్చిందని కెసిఆర్ విమర్శించారు. నిజామాబాద్‌లో పోయినసారి బిజెపి ఎంపిని గెలిపించారు. ఏమన్న లాభం జరిగిందా? ఏకాణా పని కూడా కాలేదు కదా? ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించారు. నేను సిఎం అయినప్పుడు మోడీ ప్రధాని అయ్యారు. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యే ముందు ప్రధాని అయిన తర్వాత ఒక వంద యాభై నినాదాలు చెప్పారు. ఒక్కటన్న నిజమైందా? సబ్‌కా సాత్, సబ్ వికాస్ అయిందా? కాలేదు. కానీ దేశ్ కా సత్యనాశ్ అయింది. మేకిన్ ఇండియాలో,డిజిటిల్ ఇండియాలో ఏమైనా వచ్చిందా? బేటీ బచావావో బేటీ పడావో అన్నారు. కానీ దేశంలో మహిళల మీద అత్యాచారాలే. బాలికలకు రక్షణకు లేకుండా పోయింది. అచ్ఛేదిన్ వచ్చిందా? రాలేదు కానీ సచ్చేదిన్ వచ్చింది. పెట్రోల్,డిజీల్ ధరలు పెరిగాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అన్నాడు. కానీ రెట్టింపు కాలేదు. వికసిత్ భారత్ అయిందా? జన్‌ధన్ యోజన్ వల్ల ఏమన్నా లాభం అయిందా? అని ప్రశ్నించారు. మోడీ గోదావరిని తీసుకుపోయి తమిళనాడుకు ఇస్తా అంటున్నాడు... యుద్ధం చేద్దామా? మన గోదావరి మనకే ఉండాలి. ఆ నది మీద నీళ్ల హక్కు మనకు ఉండాలి అని పేర్కొన్నారు. ఈ గ్యాస్ గాళ్ల గెలిస్తే... ఉన్న గోదావరి ఊసిపోతది. బిజెపి ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర చేతులు కట్టుకుంటారు. మన హక్కుల కోసం నోరు మెదపరు అని కెసిఆర్ దుయ్యబట్టారు.

# ఇక బిఆర్‌ఎస్ అడ్రస్ గల్లంతు

>>అభివృద్ధి కొనసాగు తుందన్నారు. ఎక్కడో గేట్లు ఎత్తితే కృష్ణమ్మ ఖమ్మం జిల్లా భూములను తడుపుతుంది అన్నారు. కాంగ్రెస్ హయంలో నిర్మించిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారానే ఇది సాధ్యమైందన్నారు.
ఖమ్మం జిల్లా భూములు సస్యశ్యామలం చేసేందుకు మన ప్రియతమ నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 1400 కోట్లతో రాజీవ్, ఇందిరాసాగర్ ఎత్తిపోతల పథకాలు చేపడితే బిఆర్‌ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో 25వేల కోట్లకు అంచనాలు పెంచారు. ఇప్పటి వరకు ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసి చుక్క నీరు అందించని దుర్మార్గులు బిఆర్‌ఎస్ పాలకులు అని డిప్యూటీ సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ఆధ్వర్యంలో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి ఖమ్మం జిల్లా రైతుల కాళ్లు కడుగుతామన్నారు. ధనిక రాష్ట్రాన్ని పదేళ్ల బిఆర్‌ఎస్ పాలకుల చేతిలో పెడితే ఏ ఒక్క నెల మొదటి వారంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేకపోయారు. అదే ఇంది రమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలు నుంచి ప్రతి నెల మొదటి తేదినే ఉద్యోగుల బ్యాంక్ ఖాతాలో జీతాలు జమ చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు,హాస్టళ్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 69లక్షల మంది రైతులకు గాను ఇప్పటి వరకు 65లక్షల మందికి రైతుబంధు నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. ఈ రోజు కూడా జమ అయ్యాయి. మీరు రైతుబంధు మొదలు పెట్టి తొమ్మిది నెలలు పాటు వేశారు. మేం ఐదు నెలలు లోపే పూర్తి చేస్తుంటే కాంగ్రెస్ వాళ్ల రైతుబంధు ఎదని టిఆర్‌ఎస్ నేతలు కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. అబద్దాల పునాదులపై పుట్టిన బిఆర్‌ఎస్ ఇంకా అబద్దాలు మాట్లాడుతోంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు బండకేసి బాదిన బుద్ధిరాలేదు. సిఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిడు తున్నారు.
ఇది ప్రజల ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతిపైసా వృధా పోనివ్వకుండా రాష్ట్రంలోని ప్రజలకు పంచుతాము. అందుకే ఆరు గ్యారెంటీలు ప్రకటించాం,వాటిని అమలు చేస్తున్నాం అన్నారు. కెసిఆర్ చేసే దోపిడిలు ఆపితే సంక్షేమ పథకాలు అమలు చేస్తాం అని ఎన్నికల ముందు చెప్పాం, అన్నట్టే మీరు గెలిపించారు. అధికారం చేపట్టిన అరగంటలోనే మహిళలకు ఉచిత బస్సు రవాణా, ఆరోగ్యశ్రీ పరిమితిని 10లక్షలకు పెంచామన్నారు.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేస్తున్నామన్నారు.

# బెయిలు తిరస్కృతి

>> లోని ఆమె నివాసంలో అరెస్టు చేసి నేరుగా విమానంలో ఢిల్లీకి తరలించి మరుసటి రోజు కోర్టులో హాజరు పరిచి అనంతరం ఆమెను కస్టడీలోకి తీసుకుని విచారించాక తీహార్ జైలుకు తరలించారు. కవిత తీహార్ జైల్లో వుండగానే సిబిఐ అధికారులు మరోసారి అరెస్టు చేశారు. మొత్తం మీద లిక్కర్ స్కాంలో కవితను ఇడితో పాటు సిబిఐ కూడా అరెస్టు చేయడం గమనార్హం. కాగా తన అరెస్టు అక్రమమని కవిత కోర్టులో పిటిషన్ దాఖలు చేసి కుమారుడి పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ కోరగా, అనంతరం దానిని రద్దు చేసుకుని రెగ్యులర్ బెయిల్ కోసం మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు. ఈ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను సిబిఐ ప్రత్యేక కోర్టు సోమవారం విచారించిన తరువాత కవితకు బెయిల్ ఇవ్వరాదన్న ఇడి, సిబిఐ వాదనలతో ఏకీభవించి బెయిల్‌ను నిరాకరించింది. కాగా కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా ఆమె తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ కవితను అన్యాయంగా అరెస్టు చేశారని, ఎలాంటి నేరం చేయకున్నా నిందితురాలిగా చూపారని వాదించారు.

**కవితను నేడు కోర్టులో హాజరు పరచనున్న జైలు అధికారులు**

ఇదిలావుండగా కోర్టులో తన కేసు విచారణ సమయంలో వర్చువల్‌గా కాకుండా నేరుగా హాజరు పరచాలని కవిత దాఖలు చేసిన పిటిషన్‌పైనా సిబిఐ ప్రత్యేక కోర్టులో సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి మంగళవారం నాడు కవిత జుడిషియల్ కస్టడీ ముగియనుండడంతో ఆమెను వర్చువల్‌గా కాకుండా నేరుగా కోర్టులో హాజరు పరచాలని తీహార్ జైలు అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కవితను జైలు అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

# సర్కారే కారణం

>> నుంచి క్రమంగా కాళ్వేశరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలోని బ్యారేజిలు నెర్రలు వారుతూ బుంగలు పడుతూ పాడవుతూ వస్తున్నాయని ప్రాజెక్టు యంత్రాంగం సకాలంలో మరమ్మతులు నిర్వహణ చేపట్టకపోవడం బ్యారేజి పియర్లు ర్యాఫ్ట్‌లు కుంగిపయాని అని సుందిళ్లలో కూడా అదే సంవత్సరం మరమ్మతులు చేయడం వల్ల పరిస్థితి మేడిగడ్డ అంతగా పాడయిపోలేదని ఇంజనీర్లు తెలిపారు. బ్యారేజిలోని 46,52,50,33గేట్ల వదనద సిపేజి ఏర్పాడగా పియు గ్రౌటింగ్ ద్వారా పూడ్చివేశారని బ్యారేజి దిగువన చెల్లా చెదురుగా పడిన సిసి బ్లాక్‌లు మళ్లీపూర్వస్థితికి తెచ్చినట్ల నిపుణుల కమిటీకి తెలియజేసింది.మేడిగడ్డలో ఆరు,ఏడుబ్లాక్‌లలో పియర్లు కుంగిపోవడమే కాకుండా 20టన్నుల బరువుకలిగిన బ్యారేజి పెద్దపెద్ద సిమెంట్ దిమ్మలు కూలి గోదావరిలో కొట్టుకుపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజిల్లోని లోపాలపై అధ్యనం జరిపి పరిష్కారాలను సూచించడానికి చంరదశేఖర్ అయ్యర్ నేతృత్వంలో నిపుణుల కమిటిని జాతీయ ఆనకట్టల భద్రత ప్రాదికారసంస్థ ఏర్పాటు చేయగా వారు విచారణ చేపట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 07-05-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
చతుర్దశి ఉ.11.41, అశ్వని 3.32
వర్జ్యం మ.11.53-1.21,
దు.సా.ఉ.8.21-9.12, రా.11.45-12.36,
శుభసమయం ఉ.5.40-6.09,సా.6.54-9.07
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** బంధుమిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. వాహన సౌఖ్యం పొందుతారు.

**కర్కాటకం :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**సింహం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కన్య :** దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**తుల :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన విరోధాలు తొలగుతాయి. అతిథుల నుండి కీలక సమాచారం తెలుస్తుంది.

**ధనుస్సు:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్త్రాలు కొను గోలు చేస్తారు.వాహన సౌఖ్యం పొందుతారు.

**మకరం :** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలిసి సంతోషంగా గడుపుతారు.

**కుంభం :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మీనం :** భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు. సోదరులతో ఏర్పడిన కలహాలు తీరతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 682179
2nd Prize Rs.7000/- 17723
3rd Prize Rs.3500/-
02137 02604 11360 12540 52967
62499 64385 74023 80049 92946
4th Prize Rs.200/-
0237 0713 5299 6155 6799 6911 8031
9004 9170 9448
5th Prize Rs.100/-
0418 0488 0642 1585 3269 4125 5129
5885 7377 8186
6th Prize Rs.50/-
0011 1520 2837 4204 6056 7721 9201
0235 1719 2954 4722 6161 7775 9204
0258 1804 3010 4908 6272 7823 9237
0643 1806 3025 4941 6457 7856 9250
0701 2147 3122 4963 6502 7876 9328
0754 2246 3171 5101 6525 7910 9568
0787 2376 3452 5251 6529 8080 9664
0826 2431 3470 5354 6740 8231 9686
1086 2449 3478 5361 6794 8412 9924
1121 2501 3510 5412 7216 8416 9955
1146 2556 3549 5554 7244 8744
1231 2692 3550 5821 7319 8861
1243 2703 3569 5866 7615 8896
1339 2734 3571 5873 7648 9062
1486 2805 3862 6032 7717 9158

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 233834
2nd Prize Rs.7000/- 31698
3rd Prize Rs.3500/-
02245 08220 17900 21881 38235
41215 43395 68684 77057 77184
4th Prize Rs.200/-
0864 0874 1742 2308 3348 3840 6015
6140 7490 8928
5th Prize Rs.100/-
1811 2425 3160 4405 5062 5334 5616
6662 8485 9947
6th Prize Rs.50/-
0070 1464 3114 4497 6097 7123 9110
0100 1554 3115 4560 6122 7168 9504
0238 1624 3319 4574 6237 7375 9510
0274 1695 3694 4593 6252 7578 9558
0306 1876 3698 4665 6278 7624 9579
0382 1942 3811 4677 6305 7705 9591
0410 1983 3901 4970 6312 7836 9891
0711 2007 3943 5049 6438 7896 9917
0717 2564 3971 5071 6482 7936 9936
0757 2640 4181 5436 6699 8520 9989
0995 2686 4207 5441 6702 8525
1269 2833 4286 5450 6796 8638
1343 2852 4378 5524 6808 8714
1423 2955 4403 5546 6929 8805
1433 3070 4415 5555 6933 8976

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 935375
2nd Prize Rs.7000/- 57574
3rd Prize Rs.3500/-
06202 06907 34705 44350 50332
64879 78611 85732 92290 98838
4th Prize Rs.200/-
2010 2921 4428 4714 5275 6473 6970
7516 8659 9031
5th Prize Rs.100/-
1759 2109 2860 3654 4178 4285 5393
5403 7766 9326
6th Prize Rs.50/-
0045 1132 3812 4613 6176 7642 8975
0064 1180 3983 4745 6379 7720 8984
0067 1610 3988 4812 6542 7862 9006
0176 1665 4000 4941 6849 7973 9033
0288 2019 4072 5153 6927 8020 9130
0304 2182 4096 5216 6930 8069 9155
0322 2239 4100 5382 7072 8071 9484
0428 2413 4104 5391 7075 8075 9493
0497 2775 4235 5476 7114 8086 9812
0520 2792 4264 5607 7262 8094 9848
0527 3232 4291 5918 7269 8332
0898 3312 4366 6001 7314 8536
0910 3488 4385 6042 7491 8585
1012 3542 4471 6054 7559 8830
1022 3653 4478 6085 7601 8872

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 449656
2nd Prize Rs.7000/- 03758
3rd Prize Rs.3500/-
03980 21853 29472 30814 32912
45605 67411 73227 79621 81302
4th Prize Rs.200/-
0143 0502 0538 0625 2989 4121 4979
5299 7910 8267
5th Prize Rs.100/-
1205 2342 3517 3572 4071 4997 5504
6765 7991 9854
6th Prize Rs.50/-
0145 1363 3409 4826 5675 7178 8554
0230 1368 3607 5024 5738 7234 8692
0231 1582 3721 5031 5806 7480 8868
0241 1790 3787 5113 5860 7721 8929
0330 1795 4046 5114 5912 7744 8948
0413 1862 4076 5206 5924 7793 8954
0447 2010 4089 5268 6207 7803 9299
0713 2136 4165 5294 6225 7804 9370
0911 2398 4209 5367 6286 7936 9439
0917 2719 4252 5393 6311 8086 9904
0990 2902 4576 5440 6463 8179
1077 2905 4662 5444 6582 8315
1137 2922 4681 5537 6587 8334
1225 3292 4732 5606 6588 8343
1321 3371 4736 5674 7087 8398

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 128341
2nd Prize Rs.7000/- 01307
3rd Prize Rs.3500/-
00670 11796 37130 37936 39911
52668 67007 71578 72601 93773
4th Prize Rs.200/-
2384 2482 4923 5045 5291 5831 8833
9100 9326 9900
5th Prize Rs.100/-
0607 1429 2589 3045 4173 4987 5105
6363 7846 8078
6th Prize Rs.50/-
0013 1556 3124 3877 5139 7323 8852
0029 1574 3298 4017 5314 7571 9177
0093 1779 3313 4030 5459 7603 9309
0151 1785 3463 4083 5641 7798 9410
0239 1868 3502 4213 5658 7830 9529
0250 2157 3503 4499 5956 7854 9629
0254 2281 3509 4559 6043 7914 9642
0265 2454 3529 4640 6155 7937 9681
0292 2623 3538 4721 6163 7977 9733
0418 2656 3614 4745 6257 7979 9895
0639 2730 3640 4761 6263 8036
0822 2764 3661 4799 6338 8172
0866 2982 3712 5029 6962 8744
1380 3099 3831 5078 7009 8816
1386 3121 3866 5090 7267 8829

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 315495
2nd Prize Rs.7000/- 01460
3rd Prize Rs.3500/-
05586 11023 25790 28529 29627
31559 32782 76804 89151 92812
4th Prize Rs.200/-
0990 3548 3664 3827 3861 5706 6444
6888 7826 8708
5th Prize Rs.100/-
0467 1551 3844 3946 5366 6070 6703
6819 7930 8165
6th Prize Rs.50/-
0164 1399 2511 4408 5729 7422 9298
0208 1634 2515 4493 5751 7615 9333
0210 1696 2536 4510 6016 7642 9386
0507 1746 2702 4706 6086 7736 9483
0534 1819 2898 4755 6180 7789 9577
0538 1933 2899 4864 6511 7849 9615
0658 1996 2995 4912 6520 7905 9665
0672 2036 3216 5044 6545 7936 9675
0726 2065 3296 5117 6651 7998 9958
0738 2089 3540 5263 6687 8211 9967
0777 2111 3583 5292 6754 8221
0859 2262 4122 5484 6807 8320
0900 2298 4126 5505 7162 8332
1339 2344 4139 5670 7334 8362
1379 2386 4256 5672 7417 8624

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 857727
2nd Prize Rs.7000/- 19932
3rd Prize Rs.3500/-
01033 05024 17113 32821 34917
39771 58165 61969 75146 93976
4th Prize Rs.200/-
1635 2196 2254 5454 6110 6263 6572
9013 9014 9390
5th Prize Rs.100/-
0344 1978 3695 6437 6628 7472 7645
7956 8399 8571
6th Prize Rs.50/-
0272 1561 2740 4172 5421 7714 9140
0292 1591 2766 4295 5453 7941 9164
0307 1626 2807 4352 5524 8029 9518
0323 1932 3071 4419 5690 8046 9524
0364 2104 3131 4654 5932 8066 9530
0438 2138 3154 4663 6019 8274 9688
0558 2176 3316 4813 6131 8354 9703
0596 2181 3324 4907 6157 8548 9741
0931 2361 3396 4935 6174 8580 9744
0983 2454 3558 4963 6202 8616 9819
1015 2508 3599 5012 6751 8785
1069 2594 3727 5033 6766 8818
1186 2672 3813 5036 7077 8852
1414 2700 3954 5341 7213 9080
1422 2733 4021 5385 7640 9105

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 583269
2nd Prize Rs.7000/- 51240
3rd Prize Rs.3500/-
03319 41121 57965 60368 72013
79717 83379 86400 95432 95543
4th Prize Rs.200/-
2121 2235 2348 2488 2879 4450 4779
4840 5827 6841
5th Prize Rs.100/-
0481 1290 2536 4319 5622 5777 6940
9167 9659 9998
6th Prize Rs.50/-
0054 1302 3139 4481 5972 7929 9407
0266 1373 3195 4522 6083 7970 9538
0323 1687 3255 4548 6173 8039 9589
0492 1823 3561 4574 6367 8201 9618
0615 2065 3674 4591 6468 8305 9673
0650 2285 3687 4694 6596 8308 9714
0687 2310 3735 4701 6946 8389 9750
0731 2333 3966 5066 7052 8592 9895
0794 2428 4046 5328 7066 8653 9923
0809 2566 4051 5398 7179 8741 9926
0864 2640 4133 5408 7268 8749
0943 2908 4183 5504 7328 8929
1127 2991 4328 5560 7351 8979
1154 3012 4419 5926 7726 9226
1282 3122 4478 5956 7770 9297

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 728556
2nd Prize Rs.7000/- 88877
3rd Prize Rs.3500/-
09655 12462 21285 35749 39451
53308 59227 75424 76939 95150
4th Prize Rs.200/-
1590 2556 2738 4597 4981 5434 5686
6389 7628 8754
5th Prize Rs.100/-
0887 1205 3516 4218 4756 5467 5548
5557 6109 9514
6th Prize Rs.50/-
0172 1414 3438 5057 6230 7883 9331
0217 1534 3445 5182 6366 7959 9339
0447 1552 3551 5184 6580 8056 9501
0504 1623 3588 5225 6587 8076 9513
0638 1676 3632 5351 6732 8090 9574
0699 1825 3655 5373 6788 8100 9693
1032 1934 3902 5415 6896 8282 9736
1093 2170 4000 5519 7351 8397 9794
1112 2172 4390 5609 7471 8875 9977
1180 2366 4562 5664 7558 8883 9996
1264 2529 4629 5724 7608 9031
1296 2747 4688 5854 7698 9045
1339 3004 4867 5877 7757 9065
1392 3008 4868 5990 7769 9122
1413 3204 4966 6058 7776 9221

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 234700
2nd Prize Rs.7000/- 47452
3rd Prize Rs.3500/-
11024 23176 51405 51526 55301
55446 56011 66804 73859 95059
4th Prize Rs.200/-
1894 2042 2459 2939 3395 6328 6946
7310 7362 9148
5th Prize Rs.100/-
0366 1779 1787 3199 3976 6337 7221
7522 7551 9418
6th Prize Rs.50/-
0035 1309 2344 3906 5080 6876 8489
0067 1328 2440 4057 5239 6929 8607
0083 1386 2494 4190 5326 6989 8709
0113 1444 2515 4240 5409 7035 9111
0248 1448 2517 4261 5531 7079 9145
0296 1594 2594 4277 5646 7102 9226
0330 1663 2631 4322 5676 7379 9317
0407 1745 2643 4358 5778 7550 9798
0752 1828 2707 4399 5802 7639 9897
0809 1831 2857 4547 5821 7772 9913
0916 1982 2929 4671 6008 7887
0940 2080 3178 4692 6303 7902
1026 2098 3452 4806 6348 8123
1065 2205 3649 4825 6395 8335
1203 2317 3874 4914 6771 8472

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/05/24

DAY - SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 984446
2nd Prize Rs.7000/- 94567
3rd Prize Rs.3500/-
14980 17979 24906 32750 45559
59809 69125 71314 88565 94323
4th Prize Rs.200/-
0105 0545 1023 5592 6552 6784 7013
7280 7425 8470
5th Prize Rs.100/-
0484 1975 2480 2888 5601 6898 6947
7348 9393 9407
6th Prize Rs.50/-
0101 1484 3316 4981 6355 7619 8501
0194 1502 3345 5023 6383 7780 8782
0290 1721 3382 5268 6510 7784 8885
0418 1729 3553 5447 6616 7795 8901
0428 1738 3583 5586 6708 7812 8970
0464 1989 3729 5669 6738 7881 9023
0746 2066 3813 5700 6789 7922 9050
0784 2156 3847 5713 6816 7927 9476
0853 2364 4282 5742 6979 7955 9528
0908 2380 4291 5771 7051 8033 9863
1080 2416 4324 5817 7108 8069
1125 2479 4361 5876 7325 8221
1333 2586 4794 6226 7331 8301
1449 2632 4925 6279 7376 8303
1459 2683 4959 6308 7436 8491

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 126132
2nd Prize Rs.7000/- 56284
3rd Prize Rs.3500/-
16472 24137 32729 35678 44544
51178 69696 75632 86501 97606
4th Prize Rs.200/-
2553 3764 4148 5208 7472 7668 7718
7844 8058 8316
5th Prize Rs.100/-
0436 2432 3440 5021 6875 7091 8085
8466 9342 9572
6th Prize Rs.50/-
0085 1547 2934 4154 5858 7568 8831
0101 1587 2935 4163 6005 7616 8844
0215 1633 3209 4261 6108 7881 8943
0272 1653 3252 4448 6234 8203 9046
0293 1672 3397 4546 6239 8230 9084
0404 1674 3432 4581 6366 8248 9132
0519 1697 3544 4741 6693 8377 9195
0828 2040 3727 4762 6734 8388 9307
0833 2196 3784 4988 6845 8486 9813
0837 2259 3908 5059 6918 8495 9966
0979 2386 3988 5139 6947 8505
1046 2438 4006 5262 6970 8547
1091 2776 4026 5478 7020 8549
1236 2825 4098 5561 7051 8652
1262 2907 4131 5733 7505 8665

# కల్వకుర్తి ఎమ్మెల్యే కారును ఢీకొన్న బైక్

## ఒకరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం

## ఎమ్మెల్యే కసిరెడ్డికి ఛాతిలో, కాలికి గాయాలు



ప్రమాదానికి గురైన ఎమ్మెల్యే నారాయణరెడ్డి కారు

**కల్వకుర్తి, మే 6, ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలో ప్రచారం ముగించుకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా ఎమ్మెల్యే కారును రాంగ్ రూట్‌లో వచ్చిన బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రచారం ముగించుకున్న అనంతరం మిడ్జిల్ మండల కేంద్రం మీదుగా చారకొండకు బయలుదేరారు. వెల్జాల్ గ్రామ సమీపంలోని రామాసిపల్లి మైసమ్మ ఆలయం క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా రాంగ్ రూట్‌లో వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వెంకటాపూర్ గ్రామానికి చెందిన నరేష్ (26) సంఘటన స్థలంలోనే మృతి చెందగా, రాములు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య సేవలకు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. అప్రమత్తమైన ఎమ్మెల్యే కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో అదుపు తప్పి రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లి చెట్టుకు ఢీకొట్టడంతో ఎమ్మెల్యే కాలుకు, ఛాతికి గాయాలు అయ్యాయి. దీంతో ఎమ్మెల్యేకు మలక్‌పేట యశోద ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కారు ప్రమాదం జరిగిన సమయంలో కారు సేఫ్టీ బెలున్స్ ఓపెన్ కావడం, ఎమ్మెల్యే సీట్ బెల్ట్ ధరించి ఉండటంతో పెను ప్రమాదం తప్పిందని పలువురు పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ పెట్టుబడుల పేరిట కోట్లల్లో టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన ఎనిమిది మంది కేటుగాళ్లు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** స్టాక్ ఎక్స్చేంజి, ఆన్‌లైన్ పెట్టుబడుల పేరిట అమాయకులను ముంచుతున్న రెండు ముఠాలను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఎనిమిది మంది నేరగాళ్లను అరెస్టు చేయడంతోపాటు వారి నుంచి భారీగా సెల్‌ఫోన్లను, నకిలీ బ్యాంకు ఖాతాల పుస్తకాలు, చెక్ బుక్కులు, కొంత బంగారు నగలు, ఇతర వస్తువులను జప్తు చేశారు. వీరికి విదేశీ నేరగాళ్లతో సంబంధం వుందని తేలింది. వివరాలను సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సోమవారం మీడియాకు వెల్లడించారు. మొదటి ముఠాలో రాజస్థాన్‌కు చెందిన కృష్ణ ధాక (25) (ఎంబిబిఎస్ విద్యార్థి), మనోజ్‌కుమార్(వైద్యుడు) (27), ఢిల్లీకి చెందిన అషుతోష్‌రాజ్ (29), (ఐడిఎఫ్‌సి బ్యాంకు మాజీ ఉద్యోగి), మునీష్ బన్సాల్(25) ముఠాగా ఏర్పడి దుబాయ్‌లోని సైబర్ నేరగాళ్లతో కలిసి బడా కంపెనీల్లో పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని నమ్మించి దేశవ్యాప్తంగా వేలాదిమంది అమాయకులను ముంచారు. ఈ ముఠాలో అషుతోష్ రాజ్ కీలకంగా వ్యవహరిస్తూ మిగతా వారితో కలిసి గోల్‌మాల్‌ను నిర్వహించాడు. మిత్రులతో బ్యాంకుల్లో తప్పుడు పత్రాలతో కరెంటు ఖాతాలు తెరుస్తారు. అనంతరం ఆదిత్యా స్టాక్ షేరింగ్ విఐపి పేరిట వాట్సాప్ గ్రూప్ ద్వారా సోషల్ మీడియాలో ప్రచారం చేయిస్తారు. స్టాక్ ఎక్స్చేంజిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా వుండే వారిని, అమాయకులను ఉచ్చులో లాగుతారు. అంతేకాకుండా కొందరు దళారులను రంగంలో దించి పలానా కంపెనీలో పెట్టుబడులు పెడితే దండిగా లాభాలు వస్తాయని నమ్మిస్తారు. హైదరాబాద్‌కు చెందిన ఓ బాధితుడు ఇలాగే నమ్మి సదరు గోల్‌మాల్ కంపెనీలో కోటీ ఎనిమిది లక్షల 15 వేల 47 రూపాయలను పెట్టుబడిగా పెట్టి మునిగాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేయగా ఈ గోల్‌మాల్ ముఠా బాగోతం వెలుగుచూసింది. ఈ ముఠా తాము తెరిచిన బ్యాంకు ఖాతాలను విదేశాల్లోని అసలు నేరగాళ్లకు అమ్మేశారు. బాధితుల సొమ్ము ఖాతాలోల జమ కాగానే అసలైన నేరగాళ్ల కాజేసి భారత్‌లోని నలుగురు నేరగాళ్లకు కొంత కమీషన్ ఇస్తుంటారు. ఇప్పటి వరకు 24 నకి లీ బ్యాంకు ఖాతాలు వెలుగు చూడగా వీటిద్వారా 24 షెల్ కంపెనీలను తెరిచి ఈ కంపెనీల ద్వారా 22 కోట్ల 24 లక్షల రూపాయలను లావాదేవీలు నిర్వహించిన ట్లు తేలింది. ఈ ముఠాకు సంబంధించి దేశవ్యాప్తంగా 171 కేసులు నమోదవగా ఇందులో తెలంగాణకు సంబంధించి 11 వుండగా నాలుగు హైదరాబాద్‌లో నమోదయ్యాయి. కాగా ఈ తరహా మోసాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి ప్రజలను కోరారు.

**ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ల పేరిట అమాయకులకు టోకరా**

రెండో ముఠాలో రాజస్థాన్‌కు చెందిన స్క్రాప్ వ్యాపారి మంగీలాల్ గొదర (36), అతని సోదరులు బజన్ (33), కమ్లేష్‌కుమార్ (29), ప్రకాష్ చంద్ (32)లు కొంతకాలంగా హైదరాబాద్‌లోని సుచిత్ర వద్ద వుంటూ అమాయకులను ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌లంటూ నిలువునా ముంచసాగారు. ఈ నలుగురు విదేశాల్లోని సైబర్ నేరగాళ్లను చేర్చుకుని వీరు ఇంటర్‌నెట్‌లో యుకాయిన్.8టాప్. పేరిట ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఇలా వీరి మాటలు నమ్మిన హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి మూడు లక్షల 45 వేల 570 రూపాయలు పోగొట్టుకున్నాడు. అనంతరం ఈ బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారించిన పోలీసులకు ఈ గోల్‌మాల్ మాయగాళ్ల మాయాజాలం వెలుగు చూసింది. ఇంకో బాధితుడికి చెందిన 13 లక్షల 65 వే ల 750 రూపాయలను కాజేశారు. ఈ ముఠాపై దేశ వ్యాప్తంగా 92 కేసులుండగా ఇందులో తెలంగాణలో పది తెలంగాణలో వున్నాయి. ఈ ముఠాకు చెందిన నలుగురిని అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 25 చెక్ బుక్కులు, 24 డెబిట్ కార్డులు, 12 సెల్ ఫోన్లు షెల్ కంపెనీలకు చెందిన ఆరు స్టాంపులు, 141 గ్రాముల బంగారు నగలు, ఒక లాప్‌టాప్‌ను జప్తు చేశారు. ఈ సమావేశంలో సిసిఎస్ డిసిపి శ్వేతారెడ్డి, మహిళా భద్రత, సైబర్‌క్రైం డిసిపి కవిత తదితరులు పాల్గొన్నారు.



నేరగాళ్ల వివరాలను వెల్లడిస్తున్న సిపి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో సిసిఎస్ డిసిపి శ్వేతరెడ్డి, మహిళా భద్రతావిభాగం డిసిపి కవిత తదితరులున్నారు.

# నేడు మేడిగడ్డలో జస్టిస్ చంద్రఘోష్ క్షేత్రస్థాయి విచారణ

## ఇంజినీర్లు, నిర్మాణ సంస్థలు హాజరుకావాలని ఆదేశం

## నీటిపారుదల కార్యదర్శి రాహుల్ బొజ్జ ఇతర అధికారులతో సమావేశం

## కాళేశ్వరం బాధ్యులకు నోటీసులు జారీకి సమాచార సేకరణ

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో జరిగిన అవినీతి అక్రమాలను నిగ్గుతేల్చడానికి జస్టిస్ పినాకి చంద్రఘోష్ మంగళవారం మేడిగడ్డ బ్యారేజి సందర్శించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండంలో మేడిగడ్డ బ్యారేజికి నీటిపారుదల కార్యదర్శి రాహుల్ బొజ్జతోపాటు ప్రశాంత్‌పాటిల్, ఇఎన్‌సి అనిల్‌కుమార్ ఇతర అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు కూడా హాజరుకావాలని పిసిఘోష్ ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మంగళవారం ఉదయం 8:30కు హైదరాబాద్ నుంచి వరంగల్‌మీదుగా మేడిగడ్డకువెళ్ళుతారు.ఎండ,వర్షం వంటి వాతార్ణపరిస్థితులు అనుకూలంగా ఉంటే అన్నారం సుందిళ్ళ బ్యారేజిలను బుధవారం సందర్శిస్తారు. రాత్రి రామగుండంలో బసచేస్తారు.మే8 బుధవారం తిరిగి సిద్దిపేట నుంచి హైదరాబాద్‌కు ఆయన చేరుకుంటారు.గురువారం మే9న అధికారులతో సమావేశమై ప్రాజెక్టు అంశంపై సమీక్ష చేస్తారు.

ఈనెల 12వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర విచారణ జరిపేందుకు నిర్మాణ సమయంలో ఉన్న నీటిపారుదలశాఖ మంత్రి, ముఖ్యమంత్రికి కూడా నోటిసులు జారీచేసే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. ఏప్రిల్ చివరి వారంలో తొలిసారి జుడిష్యల్ కమిషన్ చైర్మన్ పిసిఘోష్ హైదరాబాద్‌కు వచ్చి నీటిపారుదల అధికారులతో సమావేశమైనారు. ఆయనకు సాంకేతిక పరమైన వివిధ అంశాలకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు మూడు రకాల నిపుణుల బృందాలనుకూడా ఏర్పాటు చేసకున్నారు. మొదటిసారి విచారణకు వచ్చినప్పుడే ఘోష్ మూడు అంశాలపై సమాధానాలు కావాలని ఆదేశాలు జారీచేసింది. 2015లో ఏర్పాటైన ఆరుగురు సభుయల కమిటికి సంబంధించిన నివేదిక సమర్పించాలని అందులో మొదటి అంశం కాగా, జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ విజిలెన్స్‌నివేదికలు కూడా కావాలని కోరారు.

ఆరుగురు సభ్యుల నివేదిక నీటిపారుదలశాఖ సిద్ధం చేసిఆనట్లు తెలిసింఇఆ. ఎన్‌డిఎస్‌ఏ నివేదిక కోసం రాష్ట్ర అధికారులు ప్రయత్నించినా వారు ఆ సమాచారం ఏదీ కూడా అందించనట్లు తెలిసింది. విజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్ రతన్‌ఆకస్మిక మృతి కారణంగా విజిలెన్స్ నివేదిక సమగ్రంగా అందించడంలో జాప్యం జరుగుతున్నట్లు తెలిసింది. సోమవారం రెండో పర్యాయం మధ్యాహ్నాం 2గంటలకు హైదరాబాద్‌కు చేరుకొని నీటిపారుదల కార్యదర్శి రాహుల్‌బొజ్జతో సమావేశమయ్యారు. బ్యారేజి వైఫల్యాలకు సంబంధించిన ఇంజినీర్లకు నిర్మాణసంస్థలకు ఏవిధంగా నోటీసులు అందజేయాలో సమీక్షించినట్లు తెలిసింది.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
Case No. OA/922/2023
BETWEEN:
ICICI BANK LIMITED
AND
CARE FRIEGHT CARRIERS AND OTHERS

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

To,
1. Care Fright Carriers Rep by its Partner's S. Rajalakshmi Thirumalai Prakash R. Thirumalai Prakash, O/o. S-1/1/B 3rd Floor Prashanth Nagar, Near Radhika Mall, Sainikpuri Medchal Malkajigiri District- 500 094 TS
2. S. Rajalakshmi Thirumalai Prakash, Aged: Major, Occ: Self Employee, R/o. G-2 Krupa Deep Complex, Phase-4, Surya Nagar, Old Alwal, Secundrabad- 500 010 TS
Also at: S.Rajalakshmi Thirumalai Prakash, R/o. C2-118, 1st floor, Janapriya Lake Front, Sadhana Vihar Colony, Kapra, Secundrabad- 500 062 TS
3. R. Thirumalai Prakash, Aged: Major, Occ: Self Employee, R/o. G-2 Krupa Deep Complex, Phase- 4, Surya Nagar, Old Alwal, Secundrabad- 500 010 TS
Also at: R.Thirumalai Prakash MR/o. C2-118, 1st floor, Janapriya Lake Front, Sadhana Vihar Colony, Kapra, Secundrabad- 500 062 TS
...Defendants

• Please take the summons in the above **O.A. No. 922 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs.77,96,220.69/-** _against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu** edition daily newspaper in **"HYDERABAD"** edition and posted the matter to **05.06.2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **05/06/2024** at **10:30 am** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500 001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence
Given under my hand and seal of this tribunal on this **1st Day of May 2024.**
(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal - II

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
O.A. No. 963/2023
Axis Bank Ltd ...Applicant
AND
MOHAMMAD AMJAD ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To, **MOHAMMAD AMJAD S/o Makdoom Ali** Age: 56 Years, Occ: Business H.No. 1-1-542, Flat No. 503 Gandhi Nagar Hyderabad – 500 080, Telanana, **Phone: 9849466659**
...Defendant
Please take the summons in the above OA.No.963/2023 filed by the Applicant for Recovery of money of R**s.23,40,777 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vartha" Telugu Daily newspaper and posted the matter to **07-06-2024**.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **07-06-2024 at 10.30 a.m** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day of **06th of May, 2024.**
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal – II
Hyderabad.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
O.A. No. 962/2023
Axis Bank Ltd ...Applicant
AND
Kandula Anuradha Guptha ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To, **1.Kandula Anuradha Guptha D/o Selagamsetty Lakshmaji** Age: 39 Years, Occ: Business Flat No. 5104, Tower No.5 H.No.8-4-300, Vasavi Brindavanam Apartments Opposite Janapriya Apartments Fathenagar, Hyderabad – 500 018, Telangana. **Phone: 8143326999**
**2. Mr. Kandula Venkata Prasad Guptha S/o Nageswa Rao Kandula** Age: 39 Years, Occ: Business Flat No. 5104, Tower No.5 H.No.8-4-300 Vasavi Brindavanam Apartments Opposite Janapriya Apartments Fathenagar, Hyderabad – 500 018, Telangana. **Phone: 8143326999**
**Also at:** Mr. Kandula Venkata Prasad Guptha S/o Nageswa Rao Kandula Age: 39 Years, Occ: Business Capstone Shipping & Logistics 2nd Floor, 8-2-704/b/c/2 Road No.12, Banjarahills Hyderabad – 500 034 ...Defendants
Please take the summons in the above **OA.No.962/2023** filed by the Applicant for Recovery of money of **Rs.66,40,398 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vartha" Telugu Daily newspaper and posted the matter to 07-06-2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause **on 07-06-2024 at 10.30 a.m** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal **on this day of 06th of May, 2024.**
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal – II
Hyderabad.

# ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రయాణికులకు టిఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్

## రూ.20 కాంబినేషన్ టిక్కెట్‌తో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే అవకాశం

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ మంత్లీ సీజన్ టికెట్ ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. వేసవి సెలవుల నేపథ్యంలో ఇప్పటికే పలు ఆఫర్లను ప్రకటించిన సంస్థ కాంబినేషన్ ఆఫర్‌ను ప్రవేశపెడుతున్నట్లు పేర్కొంది. ఈ పాస్ ఉన్న వాళ్లు సైతం ఇక డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే వెసులుబాటు కల్పించింది. ఈమేరకు సీపీ సజ్జనార్ ట్వీట్ చేశారు. రూ.20 కాంబినేషన్ టికెట్ తీసుకుని డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే అవకాశం కలిగింది. అయితే ఎక్స్‌ప్రెస్ పాస్ ఉన్న వారికి మాత్రమే ఈ సదుపాయం వర్తిస్తుంది. 100 కి.మీ.ల పరిధిలో జారీ చేసే ఈ పాస్ కావాలనుకునే వారు టీఎస్ఆర్టీసీకి చెందిన స్థానిక బస్ పాస్ కౌంటర్లలో సంప్రదించాల్సి ఉంటుంది.

కేవలం కాంబినేషన్ టికెట్‌తో ఎక్స్‌ప్రెస్ మంత్లీ సీజన్ టికెట్ పాస్‌దారులు ఇకపై డీలక్స్ బస్సుల్లో ప్రయాణించవచ్చు. అయితే, ఈ ఆఫర్ కేవలం సమ్మర్ వరకా లేక ఆ తరువాత కూడా కొనసాగుతుందా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే హైదరాబాద్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇటీవలే టీఎస్ ఆర్టీసీ మరో ఆఫర్ ప్రకటించింది. 8 రోజుల ముందుగా అడ్వాన్స్ రిజర్వేషన్ చేయించుకుంటే రిజర్వేషన్ చార్జీలను మినహాయించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# నేటి నుంచి ఇఎపి సెట్-2024 పరీక్షలు

## 11వ తేదీ వరకు కొనసాగింపు

## 9 నుంచి 11 వరకు ఇంజినీరింగ్ అభ్యర్థులకు..

## 3.55 లక్షల మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** నేటి(మంగళవారం) నుంచి ఈఏపీ సెట్-2024 పరీక్షలు జరగనున్నాయి. 11 వరకు .. ఈఏపీ సెట్-2024 పరీక్షలు కొనసాగనున్నాయి. రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షల్లో భాగంగా అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నేడు(మంగళవారం) రేపు(బుధవారం) పరీక్షలు జరగనున్నాయి. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షలు ఈ నెల 9 నుంచి 11 వరకు జరగనున్నాయి. అపరాధ రుసుంతో ఈఏపీ సెట్‌కి దరఖాస్తు చేసుకోవడానికి ఆదివారంతో గడువు ముగిసింది. గత ఏడాది వరకు ఎంసెట్ పేరుతో నిర్వహించిన పరీక్షకు 3,20,683 దరఖాస్తులు రాగా .. ప్రస్తుతం ఈఏపీ పేరుతో నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి గతం కంటే 35 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈఏపీ సెట్-2024కి ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. రెండింటికి కలిపి ఇప్పటి వరకు 345 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్‌ను 166 పరీక్షా కేంద్రాల్లో, అగ్రికల్చర్, ఫార్మసీని 135 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. గత ఏడాది కంటే 50 వేలకి పైగా దరఖాస్తులు పెరగడంతో గతం కంటే 20 కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేశారు. తెలంగాణలోపాటు ఏపీలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీకి తెలంగాణ నుంచి 87,911 మంది దరఖాస్తు చేసుకోగా.. ఏపీ నుంచి 12,349 మంది దరఖాస్తు చేసుకున్నారు.


## ఇ సెట్-2024 పరీక్షకు 96 శాతం హాజరు

### 23,330 మంది హాజరైనట్లు కన్వీనర్ చంద్రశేఖర్ వెల్లడి

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2024 పరీక్షక 96.12 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసెట్-2024 పరీక్ష సోమవారం ఇటు తెలంగాణతోపాటు.. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష కొనసాగింది. పరీక్షకు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 96.12 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ఈసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 99 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణలో 92 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. వాటిలో 22,272 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 21,513 మంది హాజరయ్యారు. రెండు రాష్ట్రాల్లో కలిపి 99 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. మొత్తం 24,272 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 23,330 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

# భారతీయ విద్యార్థుల మధ్య ఘర్షణ

## విద్యార్థిపై కత్తితో దాడి



**మెల్‌బోర్న్, మే 6:** ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో దారుణం చోటు చేసుకుంది. అక్కడ భారత విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఒక విద్యార్థి మృతి చెందాడు. శనివారం రాత్రిజరిగిన ఈఘటన వివరాలు ఆలస్యంగా వెలుగుచూసాయి. ఈఘటనకు సంబంధించినవివరాలిలా ఉన్నాయి. ఉన్నత విద్యకోసం ఏడాదిన్నర క్రితం ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన నవ్‌జీత్‌సంధు(22) ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌కు వెళ్లాడు. అక్కడ స్నేహితుడితోకలిసి ఓ గదిలో ఉంటున్నాడు. నవజీత్‌సంధు బంధువయిన యశ్వీర్ కూడా మెల్‌బోర్న్‌లోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి నవజీత్‌ను ఇంటికి తీసుకెళ్లేందుకు యశ్వీర్ వచ్చాడు. అక్కడకు చేరుకోగానే నవజీత్ ఉంటున్న ఇంట్లో కేకలు వినిపిస్తున్నాయి. యశ్వీర్‌వెళ్లి చూసేసరికి భారత్‌కు చెందిన కొందరు విద్యార్థులు ఏదో విషయమై ఘర్షణ పడుతున్నారు. ఇంతలో నవజీత్ వారికి నచ్చచెప్పడానికి ప్రయత్నించాడు. వారి వద్దకు వెళ్లి తగవులాడుకోవద్దనిచెప్పే క్రమంలో ఓ విద్యార్థి కత్తితో ఆతడిపై దాడిచేసాడు. ఈదాడిలో నవజీత్ సంధు అక్కడికక్కడే చనిపోగా యశ్వీర్‌తోపాటు మరో విద్యార్థికూడా తీవ్రంగా గాయపడ్డారు. భారత్‌లో ఉన్న తల్లితండ్రులు ఈ సమాచారం అందించారు. కొడుకు నవజీత్‌సంధు చదువుకునేందుకు వారుఒకటిన్నర ఎకరం పలం అమ్మి విదేశాలకు పంపించారు.కొడుకు మరణంతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కాగా నవజీత్ మృతదేహాన్ని భారత్‌కు పంపించేందుకు భారత ప్రభుత్వం సాయం చేయాలని యశ్వీర్ అభ్యర్థించారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-05-24) బాన్స్వాడ - బస్ స్టాండ్; P55MSGL6844936, 6867735, 6971692, 6854231, 6881895. భద్రాచలం - ఆర్టీసీ బస్ స్టాండ్; PX73SGL6947117, 6857232, 7009715, 7010860, 6957731, 6948110, 6885677, 6970346, 6943958, 6946694. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; P71MSGL6959573, 6497917, 7000440, 6762500, 6589020, 6891831, 6975583, 6974166, 6314218, 6938784, 7010078. (11-05-24) ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరాస్తా; PB56SGL6944253, 6947444, 7033215. భోంగీర్ - హైదరాబాద్ రోడ్; P93HSGL6848785, 6990489. భూపాలపల్లి - మేన్ రోడ్; PZ34SGL6960418, 6869437, 6950611, 6880030, 6867240, 6907528, 6991886. గద్వాల్ - రాజీవ్ మార్గ్; P4J7SGL6937069, 6910858, 6182591, 6908071, 5567366, 5875261, 7011384, 6073159, 5924758, 6354630. గోదావరిఖని - కళ్యాణ్ నగర్; P6W4SGL7017524, 6959925, 6958694, 6943992, 6947047, 7036649, 6946884. హాలియా - దేవరకొండ మేన్ రోడ్; P96USGL6859469, 5785849, 6842375, 6987100, 6948129. (14-05-24) భోధన్ - నాందేడ్ మైన్ రోడ్; P90HSGL6866443, 6933764, 6273603, 7024339. గజ్వేల్ - పీడ్బ్రేడ్; P99CSGL6688201, 6689384, 6908809, 6922017, 6629012, 6934064, 6986668. హుస్నాబాద్ - అక్కన్నపేట్ చౌరాస్తా; P59MSGL6972332. ఇబ్రాహింపట్నం; P19WSGL6911865, 6962771, 6844036. కామారెడ్డి - నిజామ్‌సాగర్ రోడ్; P86QSGL6862173, 6892936, 6956314, 6962624, 6923306, 6975668, 7001220, 6883269, 6993279, 6893201, 6946491, 7001356, 6958043, 6872856, 6914106, 6857356, 6896523, 6845174, 6990218, 6994062, 6923114, 6922519, 7034756, 6875166, 6944380, 6885613, 7016901, 6950822, 6847117, 6884103, 6922368, 6946236, 6927410, 6909880, 6960721, 7000149. కరీంనగర్ - సీవీఆర్ఎన్ రోడ్; P565SGL6870297, 7022321. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL6891139, 6375290, 6601847, 6912325, 7009737, 6436181, 7010904, 6469456, 6024521. (15-05-24) జనగాం - బాలాజీ నగర్; PZ29SGL6886157, 6794690, 7019137, 6874999. ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6842982, 6943559, 6703365, 6969140, 6815085, 6969276, 6470560, 6861853, 6155840, 6969009, 6925780, 6856591, 6910808, 7030702, 7023462. కోరుట్ల; PV44SGL6990559, 6847233, 6913234. కొత్తగూడెం-మధుర బస్తి; P7B6SGL6845041, 7019689, 6892126. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; P544SGL6705312, 6753819, 6956146. మణుగూరు - అశోక్ నగర్; P21QSGL6989602. మెదక్ - టీఎల్ బ్రాహ్మణ్ స్ట్రీట్; P92HSGL6843626, 6848403, 6973106, 6891240, 6879318, 6909752, 6593460, 6587114, 7019945. నిజామాబాద్ - కపిలా హోటెల్ రోడ్; PB94SGL7032089, 6914266, 6793510, 6925816, 6891412, 6908478, 7033275. (16-05-24) మిర్యాలగూడ; P7B7SGL6894302, 7005497, 7020080, 6856656, 6926699. నాగర్‌కర్నూల్; P21DSGL6855645. నల్గొండ; P558SGL6948845, 6949876. నర్సంపేట - జయ శ్రీ థియేటర్; P23DSGL7000635, 7009570, 6988587. నిర్మల్ - గంగా కాంప్లెక్; PU60SGL6950775, 6895598, 6881316, 6925723, 7019624, 6858202, 6970517. (17-05-24) నిజామాబాద్ - వినాయక్ నగర్; P561SGL6605690, 6859352, 6946333, 6934525, 6841399, 6938125. పట్టన్‌చెరు; PY29SGL7036853, 6956641, 7011399. పెద్దపల్లె - సుభాష్ నగర్; PZ33SGL6928948, 7036058, 7022090, 6948549, 6878906. సదాశివపేట్ - రాచయ్య నగర్; P91HSGL6856158, 6842164, 6843359, 7017462, 6879807. (18-05-24) సహద్‌నగర్ - వెంకటేశ్వర కాలోనీ; P22DSGL7018609, 6959488, 6945313, 6973510, 5973848. సంగారెడ్డి; P4D3SGL6857934. సతుపల్లి - సూపర్ మార్కెట్; P94HSGL6737362, 6141522, 6927780, 6962100, 6937477, 6936482, 6871608, 6971291, 6749541, 6872164, 7020653, 6987104, 6920606, 6859651. శంషాబాద్; PY30SGL7029414, 6989282, 6675547, 7009523, 6935058, 6378507, 6792079, 6379122, 6842374, 6959501, 6544685, 6884099, 6323902, 6276856. సిద్దిపేట్ - మేదక్ రోడ్; PU57SGL6959070. (20-05-24) వనపర్తి - రాజీవ్ చౌక్; PU55SGL6995253, 7029825. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; P592GOL6488659, 6635209, 6635023, 6635901, 7017579, 6593412, 6960316. వరంగల్-స్టేషన్ రోడ్; P04ISGL7016752, 6847180, 6908386, 5790601, 6306519, 7013620, 6617408, 7020035. వరంగల్ - సూబేదారీ; PB55SGL6848781, 6976043, 7022552, 6873864. యెల్లందు-బుగ్గవాగు; P20QSGL6869631, 6990476.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

పగ తీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒకరోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.

-తిరుక్కురళ్

# మరో ప్రత్యామ్నాయం ఏముంది!

**నీళ్లుగారిన ఈ ఎన్నికలవ్యవస్థలో ఓటు విలువను అంచనా వేయటం అనవసరమనిపిస్తున్నది. దొందూదొందే అన్న తీరులో పార్టీలు ఉన్నప్పుడుయింకా కొద్దిమంది స్వతంత్రంగా ఆలోచించేవారు ఈ వ్యవస్థలను బాగుచేయాలని తీవ్రంగా అభిలషిస్తున్నప్పుడు చీకట్లో టార్చిలైట్ మాదిరి యింతకు మునుపు పనిచేసిన మీడియా వ్యవస్థ కాంతిని మార్గంగా మలిచేసాధనాన్ని పోగొట్టుకుంది. మేధావులు, విశ్లేషకులు దారితప్పిన బాటసారులయ్యారు. అధికారయంత్రాంగం గెలిచి పార్టీలనే మోయటానికి లేస్తూ పడుతూ సిద్ధంగా ఉంది. పోలీసులు సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. న్యాయవ్యవస్థ తీర్పుచెప్పే సమయానికి న్యాయానికి కాలం చెల్లిపోతున్నది. ఇన్ని అగచాట్లలోనూ అంబేద్కర్ రాజ్యాంగం ప్రజాస్వామ్యం మనుగడకోసం ఎన్నికల ఆసరాతోనే దేశానికి దారి చూపిస్తున్నది.**



రావులపాటి సీతారామారావు

సముద్రంలోని ఆటుపోట్ల వల్ల వాతావరణం వేడెక్కటమో చల్లబడటమో జరుగుతుందని అంటారు. భారతదేశంలో సార్వత్రిక ఎన్నికలే గాదు, వాతావరణం కూడా గాడ్పులతో, వేడిగాలులతో నిండి ఉన్నది. మరీ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో రాజకీయ వాతావరణం, ప్రకృతిలోని వాతావరణం మరీ వేడెక్కిపోవటంతో భరించలేని పరిస్థితి ఏర్పడింది. హీట్‌వేవ్ క్రమేపీ చల్లబడుతుందని దానికి కారణం రాబోయే వర్షాల ప్రభావం అని మీటరాలిజికల్ శాఖ వారు చెబుతున్నా ఎన్నికల గాడ్పులు మాత్రం చండప్రచండంగానే వున్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముఖ్యంగా తెలుగురాష్ట్రాలలో (తెలంగాణ-ఎంపీల ఎన్నిక) ఆంధ్రప్రదేశ్‌లో రెండు-ఎంపీ- ఎమ్మెల్యేల ఎన్నిక రసవత్తరం అనటం కంటే భయానకంగా ఎందుకు రూపు దిద్దుకుంటున్నది అంటే చెప్పడం కష్టం. తెలుగు రాష్ట్రాలుగా తెలుగు ప్రజలు విడిపోవడంతో ఏదో బయటకు కానరాని మనస్తత్వ ధోరణి ప్రజలలో కంటే రాజకీయలలో ఏర్పడ్డదా అన్న అనుమానం క్రమేపీ దృఢపడుతున్నది! ప్రత్యర్థులు కాదు -నాయకులు శత్రువులుగా మారుతున్నారు! ముఠా మనస్తత్వంతో పాటు ఫాక్షన్ గ్రామాలలో కనిపించే ద్వేష భావాలు ముఖ్యంగా ఎ.పిలో పెచ్చరిల్లుతున్నాయి. చిన్న పిల్లలు గిల్లికజ్జా తగాదాల స్వరూపం దాటి చేయికి చేయి కాలుకు కాలు తీసుకొనే ధోరణిలో రాజకీయ నాయకులు, పార్టీల ప్రముఖులు కావాలని చేస్తున్నారో లేక ఏదో విధంగా అధికారం దక్కించుకోవటమే లక్ష్యంగా భావించి చేస్తున్నారో సామాన్య ప్రజానీకానికి అర్థం కావటంలేదు. ప్రత్యర్థి ఏదంటే దానికి విరుద్ధంగా మాట్లాడటం, చర్యలు చేపట్టటం, వర్గాల మధ్య ముదిరిపోతున్న దాఖలాలు ప్రస్ఫుటంగా కనపడుతున్నాయి. ఆర్థిక సమస్యవల్ల సామాన్యజనం, రాజకీయ నాయకులు పార్టీలు ఏదిచెబితే అది నమ్ముతున్నారేమో అన్నశంక మేధావులకు కలుగుతున్నది. అయితే మన దేశంలోని ఆర్థిక అసమానతలను గురించి థామస్ పిక్కెట్ అనే ఫ్రెంచ్ ఆర్థికవేత్త, మరి కొందరు ఆర్థికవేత్తలతో కలసి కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు ప్రస్తావించారు. 1922-2023 సం॥లో ఆదాయం- సంపదలలో అసమానతలు బాగా పెరిగి, బిలియనీర్ రాజ్యం ఉచ్ఛదశలో వుండటమే కాకుండా బ్రిటిష్ వారి పాలన కంటే భారతదేశంలో అసమానతలు మరీ ఘోరంగా వున్నాయని చెప్పారు. సహజంగా తెల్లవారికి మనమంటే పడదు. మన అభివృద్ధి సహించలేక అలాంటి ప్రకటనలు -ఆర్థికవేత్తల రూపంలో చేస్తున్నారని భావించటంలో తప్పులేదు. కానీ కొన్ని గణాంకాలు యివ్వటంతో నిష్కర్షగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారత జనాభాలోని ఆర్థికంగా బాగాపైన వున్న ఒకశాతం మందిమొత్తం సంపదలోని 40.1% సంపదను మొత్తం ఆదాయంలోని 22.6% ఆదాయాన్ని సొంతం చేసుకున్నారు. అయితే 50% అట్టడుగు వర్గాలు కేవలం 6.4% మాత్రమే మొత్తం సంపదలో, 15% మొత్తం ఆదాయంలో స్వంతం చేసుకోగల్గుతున్నారు. మచ్చుకు ఇది ప్రస్తావించటం వారి పరిశీలనాంశాలు స్థూలంగా విశ్లేషించుకోవటానికి మాత్రమే! మనటాక్స్ సిస్టమ్ వల్ల యిది జరుగుతున్నదని -ధనికులకు 'వెల్త్‌టాక్స్' గట్టిగా వేస్తేనే ఈ అసమానతలను కొంతలో కొంత అరికట్టవచ్చని వారి అభిప్రాయం. పికెటీ యిచ్చిన డాటాను మనం గణనలోకి తీసుకోకపోయినా ఏవిధంగా ఈ దేశంలో సంపద డిస్ట్రిబ్యూట్ అవుతున్నదో ప్రాథమిక విశ్లేషణకు వినియోగించుకోవచ్చు. కావల్సింది ఆర్థిక స్వాతంత్ర్యం పేద ప్రజలు అనుభవించేటట్లు చేయగలిగితే మెరుగైన ఫలితాలకు వారు ఉత్సాహాన్ని నింపుకొని ముందుకు వెళ్తారు. ప్రభుత్వం సహకారంతో పాటు పేదల ఆర్థికసంపదను ధనికులను కనీసం ఒకస్థాయిలో అందుకొనేట్లు చేయగలిగితే నిజమైన ప్రజాస్వామ్యం ఏర్పడినట్లు అవుతుంది. ఎన్నికల



సమయంలో చెప్పాల్సిన ఆర్థికఅసమానతల గురించి చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. ప్రజానీకంలో 1% మాత్రమే ఆర్థిక ఎదుగుదల బాగా సాధించుకున్నారు. కార్పొరేట్ సంస్థలనూ, రియల్ ఎస్టేట్ వ్యాపారాలనూ, మత్తుమందుల పానీయాలను విచ్చల విడిగా ఉత్పత్తి చేస్తూ ఆదాయాన్ని సాధించుకుంటున్నారు. -శ్రామిక సంపదను పెట్టుబడిగా పెట్టి పేదవారు కొంతమేర సంపాదించుకుంటున్నా, వారి ఎదుగుదల తగ్గట్టులేకపోవడం, ఉత్పత్తిలో, భాగస్వాములవుతున్నారు కానీ, లాభాలలో, భాగస్వాములుగా లేకపోవటం వల్ల హెచ్చుతగ్గుల పరిణామం సంభవిస్తున్నది. అధికారం సంపాదించుకోవటానికి అందుకునే రాజకీయ పార్టీలు కొత్త ఎత్తుగడను అమలు చేస్తున్నాయి. ఉచితాలను పేదవారి మీద అధికారం కోసం రాజకీయ పార్టీలు ఎరగావేయడంలో వారి ఓటులనే గాలంలో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి ఓటర్లు చిక్కుకొనిపోతున్నారు. సంక్షేమం పేరిట జరిగే మోసాన్ని పసిగట్టినా, సత్వరం చేతిలో పడే డబ్బునే లెక్కలోకి తీసుకుంటున్నారు కానీ -క్రమేపీ జరిగే అభివృద్ధిని లెక్క చేయటం లేదు. అభివృద్ధి సంపద సృష్టికి తోడ్పడుతుంది. సంక్షేమం సత్వర ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. ప్రజలలోని ఓటర్లు దానినే ప్రస్తుత పరిస్థితులలో కోరుతున్నట్లు కనపడుతున్నది. దశాబ్దాల కింద రాజకీయ నాయకుల ప్రాపకంతో వ్యాపారాలను అభివృద్ధి చేసుకున్న పెద్ద మనుషులు డబ్బుతో రాజకీయాలలో ప్రవేశిస్తే మరింత డబ్బును సంపాదించుకోవచ్చని, క్రమక్రమంగా రాజకీయ నాయకులు పార్టీలలో ప్రముఖులై ప్రజాస్వామ్యాన్ని ధనికస్వామ్యంగా మార్చటంలో కృతకృత్యులయ్యారు. రాజకీయాల్లో రుచి దొరికిన తర్వాత రాజకీయాన్ని వ్యాపారంగా మార్చేసారు. ధనికుల తోపాటు వారికి సహాయులుగా వున్న భుజబలం గలిగిన కుల నాయకులు నెమ్మది నెమ్మదిగా వారితోపాటు రాజకీయ నాయకులుగా మారారు. ఆ విధంగా రూపాంతరం చెందిన రాజకీయ వ్యవస్థలో వావిలాల గోపాలకృష్ణయ్యల కోసం, దామోదరం సంజీవయ్యల కోసం, పుచ్చలపల్లి సుందరయ్యల కోసం, టంగుటూరి ప్రకాశంల కోసం, జమలాపురం కేశవరావుల కోసం వెతకటం అనవసరం అనుకున్న సామాన్యులు, మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోయినట్లు ప్రజాస్వామ్యంగా పిలువబడే ధనప్రజాస్వామ్యంలో భాగం కావటం తప్పులేదు. కొత్తగా స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో గ్రామాలలో తిరుగుతూ జనంలోమమేకమై ఇక్కడ పాఠశాల ఉంటే బాగుండు. అక్కడ వైద్యశాల వుంటే వైద్యం అందుబాటులో వుండేది కదా అని ఆలోచించి గ్రామస్థాయి నాయకులను ప్రజలు ఆదరించి శాసన సభలకు పంపించి, సమాజానికి ఉపయోగపడే సౌకర్యాలను పొందటంతోపాటు ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడిన నాయకులను ఎన్నుకోవటం జరిగింది. ఆ రోజులు కనుమరుగయిన తర్వాతసామాన్యులు కూడా రాజకీయ నాయకుల మాదిరి ఆర్థికంగా తాము కూడా ఎందుకు లబ్ధి పొందకూడదనే సహజమైన ఆలోచన వల్ల ఓటును నోటుగా తమకు అక్కరకు వచ్చే ఆయుధంగా ఎన్నికల సమయంలో మల్చుకోసాగారు. పార్టీలు పేరుకు మాత్రమే సిద్ధాంతాలు చెప్పుకోవడానికే, కావల్సింది సమాజాభివృద్ధి కాదు. స్వయంగా అభివృద్ధి చెందటం అనేది ప్రజాస్వామ్యం అనే ముసుగులో ఏకైక లక్ష్యంగా మారింది. ఆర్థిక అంతరాలు పోవటం పేపరుకే పరిమితం అయింది. అయిదేళ్ల కొకసారి వచ్చే ఎన్నికలు మళ్లీ అధికారం కోసం వచ్చే ఎన్నికలుగా మారిపోయాయి. అభివృద్ధి అనేది సంక్షేమం ముసుగులో అందే ద్రాక్షపండు అయింది. 2024 సార్వత్రిక ఎన్నికలు మరో విధంగా ఉంటాయి. అని భావించటం పగటి కల కనటం లాంటిదే! పెచ్చరిల్లిన పుండు మాదిరి ప్రహసనం తయారయింది. పార్టీలు వుంటున్నాయి. కానీ ఏనాయకుడు ఏ పార్టీలోకి మారుతున్నాడో తెలుసుకోవడం, ఎన్నికలు యివ్వాళో రేపో జరుగుతున్నప్పుడు బహు కష్టంగా మారుతున్నది. నీళ్లుగారిన ఈ ఎన్నికలవ్యవస్థలో ఓటు విలువను అంచనా వేయటం అనవసరమనిపిస్తున్నది. దొందూదొందే అన్న తీరులో పార్టీలు ఉన్నప్పుడుయింకా కొద్దిమంది స్వతంత్రంగా ఆలోచించేవారు ఈ వ్యవస్థలను బాగుచేయాలని తీవ్రంగా అభిలషిస్తున్నప్పుడు చీకట్లో టార్చిలైట్ మాదిరి యింతకు మునుపు పనిచేసిన మీడియా వ్యవస్థ కాంతిని మార్గంగా మలిచేసాధనాన్ని పోగొట్టుకుంది. మేధావులు, విశ్లేషకులు దారితప్పిన బాటసారులయ్యారు. అధికారయంత్రాంగం గెలిచి పార్టీలనే మోయటానికి లేస్తూ పడుతూ సిద్ధంగా ఉంది. పోలీసులు సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. న్యాయవ్యవస్థ తీర్పుచెప్పే సమయానికి న్యాయానికి కాలం చెల్లిపోతున్నది. ఇన్ని అగచాట్లలోనూ అంబేద్కర్ రాజ్యాంగం ప్రజాస్వామ్యం మనుగడకోసం ఎన్నికల ఆసరాతోనే దేశానికి దారి చూపిస్తున్నది. ●

# పర్యావరణ పరిరక్షణే పరిష్కారం

తలపాకుతో నువ్వట్లంటే తలుపుచెక్కతో నేనిట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్ల ప్రకృతి విధ్వంసం అవుతుంటే ఫలితంగా వాతావరణంలో ఊహించని మార్పులు, విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. ఈ అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముఖ్యంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేశాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే హెచ్చరిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధిపేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం కలిగించగలుగుతామో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరోపదేళ్లలో భారత జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని, అందుకు తగినట్టుగా దేశంలో సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద వేగంగా హరించుకుపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో ప్రతిరోజూ మూడువందల ముప్పైఎకరాలకు పైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకంపై నియంత్రణ చర్యలు చేపడుతున్నా ఏమాత్రం ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. రోజురోజుకూ పెరుగుతున్నదనే చెప్పొచ్చు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలుపడుతుంది. ఈ ప్లాస్టిక్ నిషేధంపై పాలకులు తీసుకున్న చర్యలు ఏ మాత్రం ఫలితాలు ఇవ్వడం లేదు. కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇక వాహనాల గూర్చి చెప్పక్కర్లేదు. పెరుగు తున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యం పర్యావరణానికి చేటు తెస్తున్నది. పెట్రోలు, డీజిల్ లాంటి ఇంధనాలలో కల్తీ కూడా దీనిని మరింత పెంచుతున్నది. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరుగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి మే మొదటి వారంలోనే నలభైఏడు డిగ్రీలు ఉష్ణోగ్రత దాటింది. వడ దెబ్బకు పదుల సంఖ్యలో మరణాలు నమోదయ్యాయి. కొన్ని ప్రాంతా లు ఇలా ఎండ వేడిమిని తట్టుకోలేక విలవిల్లాడిపోతుంటే గత మూడు, నాలుగు రోజులుగా వర్షాలు ఆరంభమయ్యా యి. వడగండ్ల వానల వల్ల జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. పండ్లతోటల రైతులు కోలుకోలేకపోతున్నా రు. ఇంకొక పక్క పిడుగులు పడి మరణాల సంఖ్య పెరు గుతున్నది. ఆదివారం ఒక్కరోజే నలుగురు పిడుగుపాటు కు మృతిచెందారు. పర్యావరణాన్ని దెబ్బతీసే కొద్దీఅంతకు రెట్టింపు స్థాయిలో ప్రకృతి మానవ జీవనంపై విరుచుకు పడుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రతలు పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని పర్యావరణ శాస్త్రజ్ఞులు ఏనాటినుంచో హెచ్చరిస్తున్నారు. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగానే ఈ అకాల వర్షాలు ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం లాంటివి పెరిగిపోతున్నాయి. ఇదేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు తదితర ఉపద్రవాలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. యేటా దాదాపు మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యల వల్ల ఇటీవల కాలంలో ప్రాణ, ఆస్తి నష్టాలను కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి విజృంభణకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఆధునికంగా ఎంతో పురోభివృద్ధిలో పయనించినా, మరెంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితి నుంచి మానవుడు బయట పడలేకపోతున్నాడు. వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా చైనాలోని సెంట్రల్ వానన్ ప్రావిన్స్‌లో ఒకే రోజు 2021 జులైలో ఏకంగా 457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని భారత్‌తోసహా అన్ని దేశాలు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిందే. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్తులో ప్రళయాలు, భారీ మూల్యం చెల్లించక తప్పదు.

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



మోక్ష గుండం విశ్వేశ్వరయ్య

మన సమస్యలకు పరిష్కారాలు మనదగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.




షేక్స్పియర్

# పథకాల మోత సరే.. పన్నుపోట్లు తగ్గించరా?

**తిరుమలశెట్టి సాంబశివరావు**

నేడు మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలతోనే ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయ పార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. అయితే ప్రజానీకం సుపరిపాలన అందించిన శ్రీజ్యోతిబసు, మాణిక్ సర్కార్, నవీన్ పట్నాయక్ వంటి నిరాడంబర, ఆదర్శ నేతలనే సుదీర్ఘ కాలం ఆదరించాయి. ఆదరిస్తున్నాయి. మన రాజకీయ నేతలు ఇలా పోటాపోటీగా పాలన గాలికి వదిలి, పంచుడు పథకాలను ప్రకటిస్తూపోతుంటే ఏ రాయి అయితేనేం ఊడకొట్టుకోవడానికి అనే స్థాయికి ప్రజలు నిర్లిప్తత ధోరణికి వస్తున్నారు. ఏ ప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి. అయితే సొంత సొమ్ము కాదులే అనే ధైర్యంతో మన రాజకీయ నాయకులూ, మరోవైపు పథకాల వ్యయం వివిధ పన్నుల రూపంలో ప్రజానీకంపై పెరుగుతూ పోతుంటే దంచి నమ్మకు బొక్కిందే దక్కుదల అనే సామెతలా వచ్చిన వరకే దక్కుదల అని, ధనికులు కూడా పథకాలకు ఎగబడుతున్నారు. ఇలా పథకాల పెంపుతో విద్యుత్, ఇంధన ధరలు, ఇంటి పన్నులు, బస్సు ఛార్జీల వంటివి భారీగా పెంచుతూ పోతుంటే సంచి లాభం చిల్లి పూడ్చింది అన్నట్లు వారు లబ్ధి పొందకపోగా ఆ పథకాలను పొందని, ఆశించిన సామాన్యులు





ఈ అదనపు భారాలు మోయలేకపోతున్నారు. మనదేశం ఐటి, ఆటో, రియల్ ఎస్టేట్ వంటి రంగాలు అనూహ్యంగా అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదిగినా, సమాజం ఇంకా ఆ స్థాయిలో ఎదగలేదు. ప్రభుత్వాల అడ్డగోలు పన్నుల బాదుడుతో ప్రజలు అష్టకష్టాలూ పడుతూ కూడా ప్రశ్నించే నైతిక హక్కును ప్రలోభాల మాయలో కోల్పోతున్నారు. గతంలో చిన్నపాటి విద్యుత్ ఛార్జీలు, పెట్రోలు ఛార్జీల పెంపు వంటి వాటిపై పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు జరిగాయి. ఇప్పుడు నిర్హేతుకంగా నిత్యం పెంచుతున్నా ప్రశ్నించలేకపోతున్నాం. ఆ పన్నుల బాదుడు తగ్గిస్తామని నిన్న మొన్నటివరకూ చెప్పిన మన రాజకీయ నాయకులు ఆ ఊసే ఎత్తడం లేదు. కనుక పెరిగిపోతున్న ఈ పన్నుల భారం ఉపశమనం కొరకు ఇకనైనా ప్రజలు ఈ నేతలను డిమాండ్ చేయాలి. కనీసం మేధావులు, విద్యావంతులైనా ఈ విషయంలో ప్రజలను చైతన్యపరచాలి. ఈ జనాకర్షక పథకాల పెంపుతోనే ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి, అక్రమాలు ప్రజల్లో బాధ్యతారాహిత్యం, దుర్వ్యసనాలు, నేరాలు, పాశ్చాత్య విలా సంస్కృతి పెరిగి సమాజం కల్మషమైపోతుంది. అవినీతి, అక్రమాలకు తావులేని పన్నుల భారం సహేతుకంగా తగ్గిస్తే ప్రజలందరికీ ప్రయోజనమే. కనుక మన నేతలు ఇకనైనా ఈ అంశాన్ని తీవ్రంగా పరిశీలించాలి. ●

# ప్రజావాక్కు



### ఓటు శాతాన్ని పెంచాలి

**ప్రతీ జిల్లాలో** ఓటర్ల సంఖ్య వివరాలను, పోటీ అభ్యర్థుల జాబితాలు నియోజకవర్గాల వారీగా వెలువడుతున్నాయి. ఓటు శాతాన్ని పెంచాలని అధికార్లు కృషి చేస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మొదలైన రోజున ఫారం 12 సమర్పించిన 25532 ఓటర్లలో సొంత ఫెసిలిటేషన్ కేంద్రంలో 30 ఓటర్ల పేర్లు గాళ్లంతవడం ఆశ్చర్యకరం. సంతృప్తికరంగా ఎన్నికల విధులకు 23,900 మందిని నియమించి ఉండగా ఈ విధమైన ఇబ్బంది ఓటర్లను అసహనానికి గురిచేయడం, సంబంధిత అధికారులు స్పందించకపోవడంఇక జరగకుండా జిల్లా ఎలెక్టోరల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించడం అవసరం. వచ్చిన వారు వెనుదిరగడం జరిగితే పోలింగ్ శాతం పరిస్థితి ఏమిటి.

-బి. మేఘనదం, విశాఖపట్నం

### అధిక మోతాదులో మందుల వినియోగం

**తెలంగాణలో** రైతులు క్రిమిసంహారకాలను మితిమీరి వినియోగిస్తున్నారని పలువురు వ్యవసాయక్షేత్రంలో అనుబంధఉన్న శాస్త్రనిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశంలోనే అత్యధికంగా పెస్టిసైడ్స్‌ను వినియోగిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచింది అని తమ నివేదికలో వెల్లడయింది. 2014లో రాష్ట్రంలో సగటు 282 మెట్రిక్ టన్నుల పురుగు మందులను వినియోగిస్తుండగా ఇప్పుడు ఏకంగా ఆరువేల మెట్రిక్ టన్నులకుచేరడం వ్యవసాయ, పర్యావరణ శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడంతో క్రిమిసంహారకాల వినియోగం కూడాభారీగా పెరుగుతోందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రాంతీయ కౌన్సిల్స్ పునరుద్ధరణ

**ఈమధ్యన** అధికరణం 244(1)చుట్టే రాష్ట్రాల భవితవ్యం తిరుగుతున్నది. ఒకవైపు అస్సాం మరోవైపు లద్దాక్ తమను ఆరో షెడ్యూల్‌లో చేర్చాలి అని తమ నిర్ణయాధికారం తమకే ఉండాలని తమ ఆర్థిక, శాసనాధికారాలు తమ చేతుల్లోనే ఉండాలి అని తమ అస్తిత్వాన్ని ఇంకొకరికి కలుగచేసుకునే అధికారం ఇవ్వకూడదని పోరాటం చేస్తున్నాయి. నిజానికి 22వ రాజ్యాంగ సవరణ ద్వారా 1969లో అధికరణం 244(1)ను రాజ్యాంగానికి చేర్చారు.

-భారత అవినాష్, జనగామ

### పెరుగుతున్న అవినీతి

**ప్రభుత్వం**నెలనెల టంచన్‌గాఅందించే వేలాదిరూపాయల జీతాలతో ఎంతో హుందాగా ఉండాల్సిన బాధ్యతగా మెలగాల్సిన కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు నెలవిడిచి సాము చేస్తూ తమ దగ్గరకు ఏదేని పనిని నిమిత్తమై వచ్చిన సామాన్య ప్రజల నుంచి చిన్న, సన్నకారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును ముక్కుపిండి మరీ వసూలు చేస్తూ తమ వికృత, నికృష్ట నైజాన్ని చాటుకుంటుండటం తీవ్ర హేయమైన, ఆక్షేపణీయమైన విషయం. ఆ విధంగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల డబ్బుపిచ్చి ఏ విధంగా తయారు అయింది అంటే అయ్యగారికి లంచం ఇస్తేనే కంచం కదిలేది లాగా. కాస్తో, కూస్తో సామాన్య ప్రజల నుంచి కాసులు గుంజనిదే వారికి ఆ రోజు నిద్రపట్టేలా లేదు అన్నట్లుగా. కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు సామాన్యప్రజలను ఒక జలగల్లాగా పీక్కుతింటూ వీరిని సస్పెండ్ చేస్తున్నప్పటికీ వీరి వక్రబుద్ధిలో ఏమాత్రం మార్పు రావడంలేదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### యువ ఆటగాళ్లకు మొండిచేయి

జూన్ రెండు నుండి జరిగే ప్రపంచ వరల్డ్ టి20 క్రికెట్ కప్‌కు ఎన్నికైన భారత జట్టును చూస్తుంటే కాస్తంత నిరాశ కలగక మానదు. విధ్వంసకరబాట్స్మెన్‌రింకూసింగ్‌కు చోటివ్వకపోవడం, ఐపిఎల్‌లో దారుణంగా విఫలమైన హార్దిక్ పాండ్యాను వైస్ కెప్టెన్‌ను చేయడం, పేస్‌కు అనుకూలించే పిచలపైన నలుగురు స్పిన్నర్లను తీసుకొని ముగ్గురు పేసర్ల బృందానికే పరిమితం కావడం ప్రశ్నార్థకమయింది. గత యేడాది అంతా టి20లలో పాల్గొనకపోయినా సీనియర్లకు సెలెక్షన్ కమిటీ పెద్ద పీట వేసింది. అప్పుడు సెలెక్టర్లు చేసిన తప్పే ఇప్పుడు కూడా చేయడం, ప్రతిభ ఉన్న యువ ఆటగాళ్లకు మొండి చేయి ఇవ్వడమే.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రోడ్ల మరమ్మతు చేపట్టాలి

**చాలా చోట్ల** రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. పలు చోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. దెబ్బతిన్న రోడ్ల వల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. బిటి రోడ్లుగా మార్చుటకు కంకర వేసి వదిలేయడంతో కంకర పైకి రావడంతో దానిపై వాహనాలు నడపడం కష్టంగా మారింది. కొన్ని సందర్భాల్లో వాహనాలపై వెళ్తున్నవారు కింద పడిపోతున్నారు. ఈ రోడ్లను వెంటనే బాగు చేయాలి. ప్రయాణికుల ఇక్కట్లు దూరం చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆంధ్రలో అందలం ఎవరిదో?

**కనుమ ఎల్లారెడ్డి**

ఎన్నికల భేరి మోగింది. ప్రధాన పార్టీలు తలమునకలుగా ఉన్నాయి. పోటీ వై.యస్.ఆర్‌సిపి, తెలుగుదేశం, జనసేన, బిజెపి మధ్య. వీటిలో వైయస్ఆర్‌సిపి ఒంటరిగా 175 స్థానాలకు పోటీ చేస్తుంటే, తెలుగుదేశం జనసేన, బిజెపి పార్టీలు ఒక కూటమిగా పోటీ చేస్తున్నాయి. మెజారిటీ స్థానాలు తెలుగుదేశం పోటీచేస్తోంది. జనసేన, బిజెపి నామమాత్రపు సీట్లలోనే పోటీ చేస్తున్నాయి. అంటే వాటికి కూడా తెలుసు. తెలుగుదేశం అండ లేనిదే గెలుపు కష్టమని. అందుకే కొన్ని స్థానాలకే అవి మొగ్గుచూపాయి. ఆంధ్రాలో ఉనికి చాటుకోవాలని బిజెపి ఉంది. జనసేన ఇప్పుడు పొత్తుపెట్టుకున్నా రాబోయే రోజులలో దాని ప్రభావం ఎంత అన్నది తెలుస్తుంది. ఇప్పుడు కనీసం పదికిపైగా స్థానాలు అది గెలుచుకోవాలి. బిజెపి కూడా అంతే. తెలుగుదేశం ఖరాఖండిగా మెజారిటీ స్థానాలు గెలవడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే వై.యస్.ఆర్‌సిపి 175 మావే అని చెప్పటం చూస్తుంటే ఈసారి ఎన్నికలు హోరాహోరీగా సాగుతాయి అనిపిస్తోంది. పాలకపక్షం గెలుపు మాదే అనే ధీమాతో ఉంది. కూటమి కూడా మాదే అధికారం అనే ధోరణిలో ఉంది. మరి ఓటరన్న ఏవైపునకు మళ్లుతాడో. ఏదిఏమైనా ఈ ఎన్నికలలో డబ్బు మంచినీళ్ల మాదిరిగా ఖర్చు అవటం ఖాయం. ప్రధాన పార్టీల వందిమాగాదులకు అడిగినంత ఇవ్వాల్సిందే. ఇదే తరుణంలో ఓటర్లకు కూడా డబ్బు ఎర చూపుతారు. డబ్బు ఎవరు ఎక్కువ ఇస్తే వారికే మా ఓటు అన్న చందంగా కనిపిస్తోంది. వ్యక్తి గుణగణాలకు ప్రాముఖ్యత లేనేలేదు. డబ్బు ఎవరు ఎక్కువ వెదజల్లితే వారికే పట్టం. ముఖ్యంగా డబ్బును అరికట్టే బాధ్యత ఎన్నికల సంఘానిదే. కొంత మంది పౌరులు డబ్బు వద్దన్నా, వారి ఓటు మాకు పడదు అనే దిశలో పార్టీలు ఉన్నాయి. ఇంకా కొంత మంది మాకు డబ్బు ఇవ్వలేదు, మేము ఎందుకు ఓటు వేయాలి అని బాహాటంగానే అంటున్నారు. ఇంకా కొంత మంది మాకు డబ్బు ఇస్తే ఓటు వేస్తాం అని అనడం చూస్తున్నది. అందుకే పార్టీలు డబ్బు పంచాల్సిందే. ఇది నేరం అయినా రహస్యంగా, గుట్టుగా సాగుతోంది. ఇక్కడ డబ్బు అందని వాళ్లు కచ్చితంగా ఓటు వేయరు ఇది నగ్నసత్యం. ఏ కొద్ది మందో డబ్బు ఇవ్వకపోయిన ఓటు వేస్తారు. ఇలాంటి వాళ్లు చాలా స్వల్పం. ఇది తెలిసేమో జగన్ పార్టీ బటన్ నొక్కుడు విధానం చేపట్టింది అనే అనుమానం రాక మానదు. నేడు అందరి ఖాతాలలో డబ్బు పడుతోంది. దీనికి దీటుగా కూటమి కూడా ఉచిత తాయిలాలు ప్రకటించింది. బస్సులలో స్త్రీలకు ఉచిత ప్రయాణం అటువంటిదే. ఇది బాగా పనిచేయవచ్చు. గంపగుత్తుగా స్త్రీల ఓట్లు పడవచ్చేమోననిపిస్తోంది. వృద్ధులకు ఎంత





పింఛన్ ఇస్తారో తెలియడం లేదు. కాంగ్రెస్ మాత్రం ఐదు వేలు చెప్పింది. వాళ్లు అధికారంలోకి వస్తారో, రారో తెలియదు. కూటమి ఎంత పింఛన్ అని చెప్పలేదు. వై.యస్.ఆర్.పార్టీ కూడా ఆ ఊసు ఎత్తలేదు. ఒకటవ తేదీన ఇస్తామని చెబుతున్నా, ఈ పద్ధతి బాగాలేదు. వారు ఊరిలో ఉన్నా, లేకపోయినా అకౌంట్లో వేసేస్తే మేలు అనే మాట వినిపిస్తోంది. ఎలాగు వృద్ధులకే పింఛన్ కాబట్టి వారు ఉన్నా, ఊర్లో లేకపోయినా అకౌంట్‌లో వేయాలి. ఎలాగు ఇంటికి వస్తారు కాబట్టి వ్యక్తిని చూచి అమౌంట్ అకౌంట్‌లో వేయాలి. పింఛన్ తీసుకునే వ్యక్తి ఒకవేళ మరణించి ఉంటే ఎలాగు తెలుస్తుంది. కాబట్టి అది రద్దు చేయవచ్చు. అందుకనే కూటమి అధికారంలోకి వస్తే వలంటీర్లను తొలగించడం అంటున్నారు. ఇక రేషన్ విధానం సవ్యంగా సాగటం లేదు. రేషన్ బియ్యం తీసుకుంటూ ఉన్నా అది పక్కదారిలోకి వెళుతోంది. చాలా మంది కార్డు ఉంది కాబట్టి తీసుకుంటున్నాం అంటున్నారు. దీనిస్థానంలో డబ్బులు ఇస్తే ప్రయోజనకరం. ఎందుకంటే అందరూ బియ్యం మేలు రకంవే వాడుతున్నారు. కందిపప్పు, కొన్ని రకాల వస్తువులు ఉండడం లేదు. వచ్చిన ప్రతివారికి ప్రభుత్వం చెప్పిన వస్తువులు ఇవ్వాల్సిందే. ఇవ్వకపోతే అక్కడ ఓ ట్రోల్ ఫ్రీ నెంబర్ ఉండాలి. ఎవరికైనా ఏ వస్తువు అందకపోతే ఆ నెంబర్‌కు ఫోన్ చేస్తే అధికారులు వచ్చి తగిన చర్యలుతీసుకోవాలి. అప్పుడు యజమానులకు భయం ఉంటుంది. నిబద్ధతతో వ్యవహరిస్తారు. ప్రజాప్రయోజనాలు సక్రమంగా చేసే ఏప్రభుత్వమైన మనుగడ సాగిస్తుంది. బస్సులలో స్త్రీలకు ఉచిత సౌకర్యం కల్పిస్తే, పురుషులకు టికెట్స్ ధర తగ్గించాలి. సీనియర్ సిటిజన్స్‌కు ఉచితంగా రాష్ట్రమంతా పర్యటించే సౌలభ్యం ఉండాలి. ఇవన్నీ చేయాలి అంటే ప్రభుత్వం మీద భారం పడడం ఖాయం. అందుకనే ప్రతిపార్టీ ఆచితూచి అడుగువేయాలి. అనవసర వాగ్దానాలు ఇచ్చిఅమలులోకి రాకపోతే వ్యతిరేకత వస్తుంది. ఆంధ్రాలో ఎవరు తాయిలాలు భారీగా ప్రకటిస్తారో వారిదే గెలుపు ఉండొచ్చు. ఈవిషయంలో వై.యస్.ఆర్.సిపి చాలా ఆశలు పెట్టుకుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తే ప్రజలు హర్షిస్తారు. ఎన్నికల ముందు అమలుచేయడం మంచిదికాదు. పాలకపక్షం నుండి డి.ఎస్.సి ఆ విధంగా చూసే అపప్రద మూటకట్టుకుంది. ఇలాంటివి చేయకూడదు. కూటమి ఏటాఏటా అని ఊదుతోంది. ఇది ఎంత మాత్రమో తెలియదు. ఇందులో ఎవరి అస్త్రాలు వారికి ఉన్నాయి. ఏవి అమలు అవుతాయో, ఏవి కావో చెప్పడం కష్టం. ఎవరు అధికారంలోకి వచ్చినా విమర్శలు ఉంటాయి. కుర్చీ కాపాడుకోవడంతోనే సమయం వృథా అవుతుంది. ఇక నాయకుల అలకలు, బుజ్జగింపులు మామూలే. అందరికీ పదవులు కావాలి. లేకపోతే తిరుగుబాటు. ఈ విధానం పోవాలి. పాలక పక్షం అయినా, కూటమి అయినా లోలోపల వారి వారి అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసేవారు ఉన్నారు. ఇది వారి విచక్షణకు వదలాలి. మనమంతా ఒకటే అనే నమ్మకం ప్రతిపార్టీకి ఉండాలి. లేకపోతే పార్టీలకు భవిష్యత్ ఉండదు. జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో ఓటరు ఏపార్టీని అందలం ఎక్కిస్తాడో తేలనున్నది. ఓటరు డబ్బుకు ఆశపడక మంచి పార్టీకి, మంచి వ్యక్తికి ఓటువేయాలి. ●

# రిజర్వేషన్లపై 50% పరిమితులు తొలగిస్తాం

## రత్లాం ర్యాలీలో రాహుల్ గాంధీ



**రత్లాం(ఎంపి), మే 6:** సుప్రీంకోర్టు విధించిన 59 శాతం రిజర్వేషన్ పరిమితులను ఎత్తివే స్తామని దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజన కులాలకు సంబందించిన రిజర్వేషన్లలో సడలింపులు తెస్తామని ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇండీకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో రిజర్వేషన్ పరిమితిని తొలగించేందుకు కృషిచేస్తా మని, 50శాతం పరిమితులు తొలగించి అట్ట డుగు వర్గాలకు న్యాయంచేస్తామన్నారు. మధ్య ప్రదేశ్‌లోని రత్లామ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ ఈ ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షణకోసం జరుగుతున్నాయని, బిజెపి ఆర్ఎస్ఎస్ లు రాజ్యాంగానే రద్దుచేసే కుట్రలుచేస్తున్నాయని, సమూలంగా మార్చాలన్న లక్ష్యంతో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ఇండి కూటమి ఈ కుట్రలనుంచి రాజ్యాంగపరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగం మనకు నీళ్లు, అడవి, భూమిలపై హక్కులు కల్పించిందని, నరేంద్రమోడీ వాటిని తొలగించాలని చూస్తున్నారని, వాటిపై ఆయనకు మాత్రమే పూర్తి అధికారాలుండేటట్లుచూస్తున్నారని ఆరోపించారు. అందుకోసమే 400 సీట్లు ఈసారి వస్తాయని అందుకు ప్రజలు సహకరించాలంటూ కోరుతు న్నారని, ఇలాంటి కుట్రల యత్నాలను భగ్నం చేస్తామన్నారు. 400 కాదు కదా వారికి 150 సీట్లుకూడా రావడం కష్టమేనన్నారు. రిజర్వేషన్లు తొలగిస్తామని చెపుతున్నారని, అది ఎంతమాత్రం వీలుకాదన్నారు. 50శాతం పరిమితిని తొలగించి తాము రిజర్వేషన్లను పొడిగిస్తామని చెప్పారు. నిరుపేదలు, వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలకు మరింతగా రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఎన్నికల పుణ్యమా అని రాజ్యాంగం, రిజర్వేషన్లు ఇపుడు అటు స్వపక్షం విపక్షాల్లో ప్రధాన అజెండాగా నడుస్తున్నాయి. ప్రధానిమోడీ తన ప్రసంగాల్లో కాంగ్రెస్ పార్టీ ఒబిసి రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు కేటాయించే కుట్రలుచేస్తోందని, తాను ఉన్నంతకాలం అది ఎంతమాత్రం జరగనీయనని గుజరాత్‌లోని బనసకాంత ర్యాలీలో ప్రకటించారు. మతంపేరిట రిజర్వేషన్లను ఇస్తూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు దుర్వినియోగంచేయబోమని కాంగ్రెస్ యువరాజు హామీ ప్రకటించగలరా అని సవాల్ చేసారు. మతం పేరిట రాజ్యాంగం ఎక్కడా రిజర్వేషన్లు కల్పించలేదన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ తరపున ఇపుడు రాహుల్ రత్లాం ర్యాలీలో మాట్లాడుతూ ఆదివాసీలపై జరిగిన దాడులు అత్యాచారాల గురించి ఎన్డీయే, మోడీ ఎప్పుడూ పట్టించుకోరని, మీ భూమిని వారు లాగేసుకుంటారని, మీడియాకూడా ఎక్కడా ప్రచురించదని, అందుకు కారణం ఈ మీడియా కంపెనీల్లో ఆదివాసీలు ఎక్కడా లేకపోవడమేనని అన్నారు. దేశంలో 90 మంది అధికారులు ప్రభుత్వాన్ని నడుపుతున్నారని, వారే బడ్జెట్లు కేటాయిస్తారని, ఈ 90 మందిలో కేవలం ఒక్కరు మాత్రమే ఆదివాసీలుంటే ముగ్గురు వెనుకబడిన తరగతులు, దళితకులాలకు సంబంధించి ముగ్గురుమాత్రమే ఉన్నారన్నారు. ఈ కులాలకు చెందినవారు మీడియాలోకానీ లేదా కార్పొరేట్‌రంగంలోకానీ ఎక్కడా లేరన్నారు. అందువల్లనే మేం కులగణన చేపట్టాలని, ఆర్థికసర్వే చేపట్టాలని నిర్ణయించామన్నారు. రైతులకు కనీస గిట్టుబాటు ధరను చట్టబద్ధంచేయడం, రుణమాఫీలు చేస్తామని హామీ ఇచ్చారు. మేం ఇచ్చిన హామీలు మీ జీవితాలను మార్చేస్తాయన్నారు. ఈనెల 13వ తేదీ రత్లాం నియోజకవర్గపోలింగ్ జరుగుతుంది. నాలుగోదశలో ఇక్కడ పోలింగ్ జరుగుతుంది. కాంగ్రెస్‌పార్టీమాజీ ఎంపి కేంద్రమాజీ మంత్రి కాంతిలాల్ భూరియాను పోటీకి దించింది. బిజెపి నుంచి అనితా సింగ్‌చౌహాన్ పోటీలో ఉన్నారు. 2019లో ఇక్కడ బిజెపి అభ్యర్థి గెలుపొందారు.

# పాకిస్థాన్ గాజులు తొడుక్కోలేదు..భారత్‌కు వార్నింగ్ ఇచ్చిన ఫరూక్ అబ్దుల్లా



**శ్రీనగర్, మే 6:** పీఓకేను భారత్‌లో విలీనం చేస్తామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై జమ్ముకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా స్పందించారు.పీఓకేను భారత్‌లో కలపాలని చూస్తే పాకిస్థాన్ గాజులు తొడుక్కుంటూ కూర్చోదని భారత్‌కు వార్నింగ్ ఇచ్చారు. రక్షణశాఖ మంత్రి ఆదేశిస్తే అధికారుల ముందుకు సాగుతాయి. కానీ పాకిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయన్న విషయం మర్చిపోవద్దంటూ హెచ్చరించారు. ఆయన కామెంట్స్ ప్రస్తుతం పెనుదుమారాన్ని రేపుతున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో భాగమని పార్లమెంట్ తీర్మాణం చేసినట్లు విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ గుర్తు చేశారు. పీఓకే గురించి ప్రజలు మర్చిపోయేలా చేశారని,అయితే దాన్ని ఇప్పుడు తిరిగి తీసుకోవ డానికి భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు.

**రాజ్‌నాథ్ సింగ్ ఏమన్నారంటే..** దేశంలోఎన్నిక వాతావరణం నెలకొలి ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో భారత్‌పై దుష్ప్రచారం చేసేవారికి తగిన గుణపాఠం చెబుతామని చైనా,పాకిస్థాన్‌లకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఏప్రిల్ 11న హెచ్చరించారు. ప్రధాని మోడీ అధికారంలో ఉండగా భారతదేశం నుంచి ఒక్క అంగుళం భూమిని ఆక్రమించలేరని అన్నారు.ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ భరించాల్సి వస్తుందని దాయాది దేశానికి వార్నింగ్ ఇచ్చారు. పీఓకే ఇండియాదేని స్పష్టం చేశారు.ఉగ్రవాదాన్ని నియంత్రించలేమని పాక్ భావిస్తే భారత్ సహకరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. దేశం సురక్షితంగా ఉందని,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేన్నారు. జమ్ముకశ్మీర్ నుంచి 370ని తొలగించినప్పటి నుండి రాళ్లదాడి వంటి ఘటనలు జరగలేదన్నారు.తమను కశ్మీర్‌లో విలీనం చేయాలని పీఓకే ప్రజలు కోరుతారని అన్నారు.

# కన్యాకుమారి బీచ్‌లో కొట్టుకునిపోయిన ఐదుగురు వైద్యవిద్యార్థులు

**చెన్నై, మే 6:** ఐదుగురు వైద్యవిద్యార్థులు కన్యాకుమారి తీరం వద్ద సముద్రంలో కొట్టుకుని పోయినట్లు అధికారులు ప్రకటించారు. వైద్య విద్య చివరి సంవత్సరం చివరివారాల్లో ఉన్న ఈ ఐదుగురు మూతపడిన ప్రైవేటు బీచ్‌లో స్విమ్మింగ్‌కోసం వచ్చారు. ఐదుగురు విద్యార్థుల్లో ఇద్దరు మహిళా విద్యార్థినులు కూడా ఉన్నారు. ఈ ఐదుగురు బృందం మూసివేసిన లేమూర్ బీచ్‌లో స్విమ్మింగ్ చేసేందుకు వెళ్లారని, అయితే ఆబీచ్‌కు సముద్రపు అలల తాకిడి ఎక్కువ ఉన్నందున మూసివేసారని, ప్రస్తుతం విచారణ కొనసాగిస్తున్నట్లు కన్యాకుమారి జిల్లా ఎస్పీ సుందరవదనం తెలిపారు. ఆదివారం కన్యాకుమారిలో జరిగిన ఒక పెళ్లి వేడుకకు వీరంతా కలిసి వచ్చారని, తిరుచిరాపల్లి ఎస్ఆర్ఎం వైద్యకళాశాలలో వీరంతా చదువుతున్నారని, పెళ్లి అనంతరంచిన్న గ్రూపులుగా విడిపోయి పర్యాటక పట్టణంలో కలియతిరిగారని, ఈ ఐదుగురు గ్రూప్‌మాత్రం ప్రైవేటు బీచ్‌కు వచ్చారన్నారు. తంజావూర్‌కు చెందిన చారుకవి, నైవేలికి చెందిన గాయత్రి, కన్యాకుమారినుంచి సర్వదర్శిస్ట్, దిండిగల్‌నుంచి ప్రవీణ్‌శామ్, ఆంధ్రప్రదేశ్‌నుంచి వెంకటేశ్‌లుగా మృతులను గుర్తించారు. మరో ముగ్గురు మహిళా ఇంటర్న్‌లు కరూర్‌కు చెందిననేషి, థేణికి చెందిన ప్రీతి ప్రియాంక, మదురైనుంచి శరణ్యలను రక్షించి ఆసుపత్రిలో చేర్పించారు. వీరికి ఆసరిపాళ్లం వైద్యకళాశాల ఆసుపత్రిలో చికిత్సలు అందుతున్నాయని ఎస్పి తెలిపారు. ఆదివారం మరో ముగ్గురు చెన్నై తీరంలోని మరో బీచ్‌లో స్నానానికి దిగడంతో వీరుకూడా కొట్టుకుని పోయారు.

# సత్సంబంధాల కొనసాగింపులో మోడీ దిగ్రేట్..

## బిజెపినేత బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి



**న్యూఢిల్లీ, మే 6:** ప్రధాని హోదాలో ఎంత బిజీ కార్యక్రమాలతో గడుపుతున్నప్పటికీ సంబంధాలను కొనసాగించడంలో మోడీకి మించిన వారు లేరని పద్మశ్రీ అవార్డుగ్రహీత, బిజెపినేత మిథున చక్రవర్తి పేర్కొన్నారు. ఎలాంటిప్రశ్నలకైనా వెంటనే స్పందిస్తారని పేర్కొన్నారు. అంతేకాదు తాను ఇచ్చిన లఘుసందేశానికి ఆయన సుదీర్ఘ జవాబు ఇచ్చారని, 23 నిమిషాలనిడివి కలిగిన జవాబు ఇచ్చారన్నారు. బెంగాల్‌లో తాను మొట్టమొదటిసారి మోడీని కలుసుకున్నపుడు ఆ అనుభూతి మాటల్లో వర్ణించలేనిదన్నారు. కేవలం తనకోసమే ప్రధాని 10 నిమిషాలపాటు మాట్లాడారని అంత బిజీ సమయంలోకూడా తనతో మాట్లాడటం తనకు ఎంతో గర్వకారణంగా నిలిచిందన్నారు. సభ తర్వాత వెంటనే తనను పిలిచి మిథున్‌దా నేను మీతో మాట్లాడాలనుకుంటున్నానని చెప్పారని మిథున్ గుర్తుచేసుకున్నారు. ఆ పదినిమిషాలపాటు జరిగిన ముఖాముఖి ఎంతో హుందాగా నడిచిందన్నారు. ఆయన పిఎం హోదాలో ఉన్నందుకు కాదని, ఆయన సహజసిద్ధమైన వైఖరి, స్పందించే విధానం తననుముగ్ధుణ్ణి చేసిందన్నారు. తాను జీవితకాలం ఆ పదినిమిషాల సంఘటనను మరిచిపోలేనన్నారు. సహజంగా ప్రధాని వంటి ప్రముఖులకు ఏదేని సందేశం పంపించినా రెండు మూడురోజులకుగాని జవాబులు రావని, అలాంటిది తనకు కేవలం పదినుంచి 15 నిమిషాల్లోనే సమాధానాలు వచ్చాయన్నారు. ప్రధాని మోడీ జర్మనీలో ఉన్నప్పటికీ కూడా ఆయన మనం రేపు మాట్లాడుకుందాం అంటూ జవాబిచ్చారన్నారు. వ్యక్తిగత సంబంధాలను కొనసాగించడంలో ప్రధాని మోడీకి ఎవ్వరూ సాటిరారని అన్నారు. సహజసిద్ధంగా నేతలనుంచి వినిపించే చూద్దాం చేద్దాం అన్న వైఖరి ప్రధానిలోమచ్చుకు కూడా కనిపించదని, ప్రధానిమోడీ నిరంతరం రండి కలిసి చర్చిద్దాం అనే చెపుతుంటారని మిథున్ చక్రవర్తి పేర్కొ న్నాడు.

# ఇజ్రాయెల్ సైన్యం భారీ ఆపరేషన్ రఫా నుంచి లక్ష మంది తరలింపు

**గాజా, మే 6:** ఈస్టర్న్ రఫా నుంచి పాలస్తీనా పౌరుల్ని ఇజ్రాయెల్ సైన్యం తరలిస్తున్నది. ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్లాలని ఇజ్రాయెల్ ఆదేశాలు చేసింది. గాజాసిటీలో భారీ ఆపరేషన్‌కు ప్లాన్ చేసిన నేపథ్యంలో ఈ ఆదేశాలను ఇచ్చారు. సుమారు లక్ష మంది పాలస్తీనియన్లను రఫా నుంచి తరలించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఖాన్ యూనిస్, అల్ మావాసి నగరాల దిశగా ఆ జనం వెళ్తున్నారు. ప్రజల్ని వెళ్లగొట్టేందుకు ఇజ్రాయెల్ వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. టెక్ట్స్ మెసేజ్‌లు, ఫ్లయర్స్, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సందేశాలను చేరవేస్తున్నారు. తూర్పు రఫాలో ఉన్న హమాస్ దళాల్ని తరిమేందుకు ఈ ఆపరేషన్ చేపట్టనున్నట్లు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి తెలిపారు. రఫా నగరాన్ని స్వాధీనం



చేసుకుంటేనే హమాస్‌తో పోరులో విజయం సాధించినట్లు అవుతుందని ఇజ్రాయెల్ భావిస్తున్నది. అయితే పది లక్షల మంది పాలస్తీనియన్లు ఆ ప్రాంతంలో ఉండడం వల్ల.. అక్కడ దాడి జరిగితే ప్రాణనష్టం అధికంగా ఉంటుందని పశ్చిమ దేశాలు హెచ్చరిస్తున్నాయి.

# అణ్వాయుధాల కసరత్తు మొదలుపెట్టండి సైన్యానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశం

**మాస్కో, మే 6:** ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగిస్తోన్న రష్యా.. తమ లక్ష్యం నెరవేరే వరకూ దాడులు చేస్తామని చెబుతోంది. ఈ క్రమంలో అణ్వాయుధాల ప్రయోగానికీ వెనకాడబోమని హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో మరింత దూకుడు పెంచిన అధ్యక్షుడు పుతిన్.. ఉక్రెయిన్ సమీపంలో అణ్వాయుధాల విన్యాసాలు మొదలుపెట్టాలని తన సైన్యాన్ని ఆదేశించారు. 'విన్యాసాల్లో భాగంగా.. సన్నద్ధత కోసం పలుచర్యలు తీసుకుంటాం. వ్యూహాత్మక అణ్వాయుధాలను వినియోగిస్తాం' అని రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. మరికొన్ని రోజుల్లోనే వీటి కసరత్తు మొదలవుతుందని తెలిపింది. రష్యాపై పాశ్చాత్య అధికారులు రెచ్చగొట్టే ప్రకటనలు, బెదిరింపుల నేపథ్యంలో తమ ప్రాంతీయ సమగ్రతను కాపాడేందుకే ఈ చర్యలు



తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఈ అణ్వాయుధ విన్యాసాల్లో గగనతల, నావికాదళాలు పాల్గొంటాయని ప్రకటించింది. వ్యూహాత్మక అణ్వాయుధాల విన్యాసాలు సాధారణమే అయినప్పటికీ యుద్ధం వేళ వీటి కసరత్తుపై రష్యా బహిరంగ ప్రకటన చేయడం ఇదే తొలి సారి. ఉక్రెయిన్ మిత్ర దేశాలు చేస్తున్న రెచ్చగొట్టే ప్రకటనలకు దీటు పుతిన్ నుంచి ఈ వార్నింగ్ వచ్చినట్లు తెలుస్తోంది. రెండేళ్లకుపైగా కొనసాగు తోన్న యుద్ధం.. రష్యా-నాటో మధ్య ఘర్షణకు దారితీయవచ్చని పాశ్చాత్య దేశాలు గతంలో ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# ఆస్ట్రేలియాలో కత్తిదాడి: భారత విద్యార్థి మృతి!

**చండీగఢ్,మే 6:** ఆస్ట్రేలియాలో ఓ భారతీయ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. అతడిది హరియాణాలోని కర్నాల్ ప్రాంతం.కత్తిపోట్లకు గురై ఆస్ట్రేలియాలో భారత్ విద్యార్థి నవజీత్ సంధూ మృతి చెందాడు. భారత విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షనలో అతడుప్రాణాలు కోల్పోయాడని మృతుడి బంధువు యష్ వెల్లడించారు. మెల్‌బోర్న్‌లో శనివారం రాత్రి జరిగిన ఘటనలో మరో విద్యార్థి గాయాలపాలయ్యారు.అద్దె విషయంలో భారత్‌కు చెందిన కొందరు విద్యార్థులు ఘర్షణ పడుతుండగా.. వారిని ఆపేందుకు వెళ్లి నవ్‌జీత్ ప్రాణాలు కోల్పోయాడని యష్‌వీర్ తెలిపారు. 'తాను ఉంటున్న ఇంటినుంచి వస్తువులు తెచ్చుకునేందుకు వెంట రావాలని సంధును అతడి స్నేహితుడు అడిగాడు. దాంతో ఇద్దరూ కలిసి వెళ్లారు. తన స్నేహితుడు ఇంటిలోపలికి వెళ్లిన తర్వాత పెద్ద కేకలు వినిపించాయి. వారి మధ్య గొడవ జరుగుతుందని అర్థమై.. సంధూ కూడా లోపలికి వెళ్లాడు. ఘర్షణ వద్దని వారిని వారించే ప్రయత్నం చేశారు. అప్పుడే అతడి ఛాతిలోకి కత్తి దూసుకెళ్లింది' అని వెల్లడించారు. అతడిని తీసుకెళ్లిన మిత్రుడి గాయాలపాలయ్యాయని చెప్పారు. దీని గురించి తమకు సమాచారం అందిందని తెలిపారు. ఈ జులైలో నవ్‌జీత్ తను కుటుంబంతో కలిసి మృతదేహాన్ని సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. నవజీత్ ..హరియాణాలోని కర్నాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి. ఏడాదిన్నర క్రితం స్టడీ వీసాపై ఆస్ట్రేలియా వెళ్లారు. నిందితుడిది కూడా అదే ప్రాంతమని తెలుస్తోంది.


# అహ్మదాబాద్ స్కూళ్లకు బాంబు బెదరింపు

**గాంధీనగర్, మే 6:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో సోమవారం పలు స్కూళ్లకు వచ్చిన బాంబు బెదిరింపులు కలకాలం రేపాయి.దీంతో ఆయా పాఠశాలల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. దీంతోపోలీసులు వెంటనే అప్రమత్తమై ఆ పాఠశాలలకు డాగ్ స్క్వాడ్స్ బృందాలు బెదిరింపులు వచ్చిన అన్ని పాఠశాలల్లో తనిఖీలు చేపట్టాయి. అయితే ఎటువంటి బాంబులు లభ్యం కాలేదని తెలిపారు. కానీ ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాకపోవడంతో పాఠశాలల యాజమాన్యం తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.



ఈ బాంబు బెదిరింపులపై క్రైమ్‌బ్రాంచ్ డీసీపీ లావినా సిన్హా స్పందించారు. పాఠశాలలకు వచ్చిన ఈ బాంబుబెదిరింపులు ..దేశం వెలుపల నుంచివచ్చినట్లు గుర్తించామని తెలిపారు. సోమవారం అహ్మదాబాద్‌లోని ఆరు పాఠశాలకకు ఈ మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వారు పోలీసులకు సమాచారం అందించారు దీనిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తు న్నారు. ఆక్రమంలో ఢిల్లీలోని పాఠశాలలకు సెల వులు ప్రకటించిన పోలీసులు, భద్రతా సిబ్బంది ఆయా పాఠశాలలను జల్లెడ పట్టారు. ఎక్కడా ఎటువంటి బాంబు ఆచూకీ లభ్యంకాలేదు.ఈ ఘటనపై పోలీసు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే అంతకు ముందుకాన్పూర్, జైపూర్ గోవాఎయిర్ పోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. పోలీసులు కేసునమోదు చేసిన విషం విదితమే.

# ఒడిశాలోనూ బిజెపి ప్రభుత్వమే: ప్రధాని మోడీ



**భువనేశ్వర్,మే 6:** ఒడిశాలోని బీజేడీ ప్రభుత్వం మే 4వ తేదీతో ముగుస్తుందని.. అనంతరం రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువు తీరుతుందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ వ్యాఖ్యలపై ఒడిశా ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ తనదైన శైలిలో స్పందించారు. ప్రధాని మోడీ పగటి కలలు కంటున్నారని పేర్కొన్నారు.అందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. సీఎం నవీన్‌పట్నాయక్‌తో అత్యంత సన్నిహితుడు వీకే పాండ్యన్.. ఈ వీడియోను విడుదల చేశారు. అందులో సీఎం నవీన్ పాట్నాయక్ పగటికలలు కంటున్నారని వ్యాఖ్యానించారు. మరోవైపు జూన్ 9వ తేదీ ఉదయం 11.30గం. నుంచి1.30 గంటల మధ్య నవీన్ పట్నాయక్. ఒడిశా ముఖ్యమంత్రిగా వరుసగా ఆరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారని పాండ్యన్ స్పష్టం చేయడం గమనార్హం. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. వీటితోపాటు ఒడిశా అసెంబ్లీకి సైతం ఎన్నికలు జరుగుతున్నాయి. ఆక్రమంలో సోమవారం ఒడిశాలోని బెర్హాంపుర్‌లో ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేడీ ప్రభుత్వానికి జూన్ 4వ తేదీలో కాలం తీరిపోతుందన్నారు. అనంతరం ఒడిశాలో నూతన బీజేపీ ప్రభుత్వం కొలువు తీరనుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు జూన్ 6వ తేదీన ఒడిశా ముఖ్యమంత్రి ఎవరనేది నిర్ణయిస్తామని మోడీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే జూన్ 10వ తేదీనభువనేశ్వర్‌లో ముఖ్యమంత్రిగా నిర్ణయించిన వ్యక్తి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రధాని మోడీ పేర్కొన్నారు.ఒడిశాలో సారవంతమైన భూమి, ఖనిజ వనరులు, సముద్ర తీర ప్రాంతం, బరంపురం వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నాయన్నారు.

అలాంటి ఒడిశా రాష్ట్రం పేదరికంగా మగ్గిపోవడానికి కారణం ఎవరంటూ ప్రజలను ఈ సందర్భంగా ప్రశ్నించారు.ఒడిశాను 50ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ పాలిస్తే మరో 25ఏళ్ల పాటు బీజేడీ పాలించిందని మోడీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# 'పోల్' పదనిసలు



సోమవారం ఖర్గోన్‌లోని దేవిశ్రీలాల్‌బాయ్ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## కాంగ్రెస్ కీలక నిర్ణయం: బరిలోకి మాజీ ముఖ్యమంత్రులు



**న్యూఢిల్లీ, మే 6:** కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రతిష్ఠాత్మక లోక్‌సభ నియోజకవర్గాలైన రాయ్‌బరేలీ, అమేథీ నుంచి రాహుల్‌గాంధీ, కిశోరీలాల్‌శర్మ ఎన్నికల బరిలోకి దిగారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రులను నియమించింది. రాయ్‌బరేలీ, అమేథీ పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎఐసిసి సీనియర్ పరిశీలకులుగా భూపేశ్ బాఘెల్, అశోక్‌గెహ్లాట్‌లను నియమించే ప్రతిపాదనకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదం తెలిపినట్లు ఆ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రియాంకగాంధీ ఇప్పటికే ప్రచా రానికి నాయకత్వం వహించారు. సోమవారం నుంచి ఎన్నికలు ముగిసే వరకు రాయ్‌బరేలీ, అమేథీలో క్యాంపెయిన్ చేయనున్నట్లు సమాచారం. ఈ ప్రచారంలో భాగంగా ప్రియాంక ఇంటింటికీ ప్రచార కార్యక్రమాలను నిర్వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, గాంధీ కుటుంబంతో దశాబ్దాలుగా కుటుంబ సంబంధాలు ఉన్న వారితో ఇప్పటికే ఔట్ రీచ్ ప్రారంభమైందని ఆ వర్గాలు తెలిపాయి. రెండు నియోజకవర్గాల్లో డిజిటల్, సోషల్ మీడియా ప్రచారాన్ని కూడా ప్రియాంక గాంధీ పర్య వేక్షిస్తారని సమాచారం. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గే, చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్‌పైలట్ వంటి అగ్రనేతల ప్రచార ప్రణాళికలను, షెడ్యూల్‌ను కూడా ప్రియాంక గాంధీ చూసుకుంటారు. ఈమె ఎన్నికల ప్రచారంలో భాగంగా 200 నుంచి 300 గ్రామాలను కవర్ చేస్తూ రెండు నియో జ కవర్గాలకు సమయాన్ని కేటాయిస్తుందని సమాచారం. ఫిరోజ్‌గాంధీ రాయ్‌బరేలీలో వేసిన బలమైన పునాదుల కారణంగా,మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1967,1971, 1980లలో గెలుపొందారు. తరువాత గాంధీ కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈ స్థానాన్ని గెలుచుకు న్నారు. అమేథీలో ప్రస్తుత బిజెపి ఎంపి స్మృతి ఇరానీ చేతిలోఉంది.దీన్ని మళ్లీ హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది.

## గుజరాత్‌లో ఓటు వేయనున్న ప్రధాని!



**అహ్మదాబాద్,మే 6:** ప్రధాని నరేంద్ర మోడీ.. తన ఓటు హక్కును మంగళవారం వినియోగించుకోనున్నారు. అహ్మదాబాద్‌లోని నిషాన్ ఉన్నత పాఠశాలలో ఆయన తన ఓటు వేయనున్నారు. దేశవ్యాప్తంగా మూడో దశ పోలింగ్‌రేపు జరగనుంది. అందులో భాగంగా గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు రేపే పోలింగ్ జరుగుతుంది.మరోవైపు అహ్మదాబాద్ నగరంలోని ఆరు పాఠశాలకు ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి.దీంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించి.డాగ్ స్క్వాడతో అణువణువు డాగ్ స్క్వాడ్‌తో అణువణువు గాలింపు చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో ఇవి నకిలీవని తెలిసింది. అయినా రేపు ప్రధాని నరంద్ర మోడీ అహ్మదాబాద్ నగరానికి వస్తుండడంతో భద్రతను కట్టు దిట్టం చేశారు. ఇంకోవైపు గాంధీనగర్‌నుంచి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బరిలో దిగారు. ఆయన సైతం రేపు..తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ మూడోదశ మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా ల్లోని మొత్తం 95లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 95లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,351 మంది అభ్యర్థులు బరిలో దిగారు. నరేంద్ర మోడీ వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడో సారి ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఆక్రమంలో మే 13నవారణాసిలో ప్రధాని తన నామినేషన్ వేయనున్నారు. అనంతరం వారణాసిలోని కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత వారణాసిలో రోడ్‌షోలో ప్రధాని పాల్గొనున్నారు.

## రాజకీయాల కోసం ఎంతకైనా దిగజారే బిజెపి

### ఎస్పీ చీఫ్ అఖిలేష్‌యాదవ్



**కన్నౌజ్(యుపి), మే 6:** రాష్ట్రంలోని కన్నౌజ్ నుంచి బరిలోకి దిగిన ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సోమవారం కాషాయ పార్టీ లక్ష్యంగా ధ్వజమెత్తారు. ప్రతికూల రాజకీయాలు చేసేవారికి లోక్‌సభ ఎన్నికల్లో భంగపాటు తప్పదని హెచ్చరించారు. కన్నౌజ్‌ప్రజలు అభివృద్ధి, పురోగతి, సౌభాగ్యానికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టంచేసారు. రాజకీయాలకోసం బిజెపి ఎంతకైనా దిగజారుతుందని, గెలుపుకోసం ఆ పార్టీబూటకపు హామీలిచ్చిందనిఅఖిలేష్‌య ఆదవ్ అన్నారు. ఇక కోవిడ్ వ్యాక్సిన్ తయారీ కంపెనీనుంచి బిజెపి కోట్లాది రూపాయలు దండుకుని ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని అంతకు ముందు అఖిలేష్‌యాదవ్ ఆరోపించారు. యుపిలోని ఇటావాలో అఖిలేష్ మీడియాతో మాట్లాడుతూ మందులు, ఇతర ఉత్పత్తులను ఎందుకు విక్రయాలకు వారు అనుమతించారని అఖిలేష్ యాదవ్ నిలదీసారు. కొవిడ్ సమయంలో వ్యాపారుల దందాకు వెసులుబాటు కల్పించిన కాషాయ పార్టీపట్ల ప్రజల్లో పలుప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీని మట్టికరిపించి కేంద్రంలో విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమావ్యక్తం చేసారు.

## ఇండోర్‌లో ఇండియా కూటమి 'వోట్‌ఫర్ నోటా' ప్రచారం!




**ఇండోర్, మే 6:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ స్థానంలో కాంగ్రెస్‌పార్టీకి విచిత్రమైన పరిస్థితి ఎదురయింది. పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్‌కంతిబామ్ తన నామినేషన్ విత్‌డ్రా చేసుకుని బిజెపిపార్టీలోకి చేరి పోవడంతో కాంగ్రెస్ పార్టీ ఇపుడు ఇండోర్‌లో నోటాకు ఓటువేయాలని ప్రచారం చేస్తోంది. వోట్‌ఫర్ నోటా ప్రచారంచేస్తోంది. గీతాభవన్ స్క్వేర్‌వద్ద ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దనుంచి ఈ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇండోర్ నగర అధ్యక్షుడు సూర్జిత్‌సింగ్ ఛద్దా ఈప్రచారం ప్రారంభించారు. ఇండియా కూటమిలోభాగంగానే ఈప్రచారం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కూటమి నేతలు కూడా వోట్‌ఫర్‌నోటా ప్రచారాన్ని మరింత ముమ్మరంచేసారు. బిజెపి నాయకులు ఇండియా కూటమి నాయకుడిని బెదిరించి ఆతని నామినేషన్‌ను విత్‌డ్రాచేయించారని, బెదిరింపులు, లంచాలు వంటివి మామూలయిపోయాయయని, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇవన్నీ ప్రమాదకరమని ఛద్దా అన్నారు. అందువల్లనే ఇపుడు ఇండియా కూటమి నాయకులు మొత్తంగా ఇండోర్‌లో అభ్యర్థులెవ్వరికీ ఓటు వేయవద్దని నోటాకే ఓటువేయాలనిప్రచారంచేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు నోటాకు ఓటువేసి అధికార బిజెపికి బుద్ధిచెప్పాలని పెద్దపెట్టున నినాదాలుచేసారు. ఇండి కూటమిలోని కాంగ్రెస్, ఆప్, కమ్యూనిస్టుపార్టీ, సమాజ్‌వాదిపార్టీ, ఆర్జేడీ, కిసాన్ మజ్దూర్‌సంఘ్ నాయకులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

# చిన్ననాటి గురువుకు మాజీసీఎం పరామర్శ

## రమణయ్య ఆశీస్సులు పొందిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



చిన్ననాటి గురువు రమణయ్యను కలిసిన మాజీ సిఎం కెసిఆర్ తదితరులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** బస్సు యాత్రలో భాగంగా జగిత్యాలలో బస చేసిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, సోమవారం స్థానికంగా ఉంటున్న తన చిన్న నాటి గురువు, ప్రముఖకవి జైశెట్టి రమణయ్య వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకు న్నారు. వయోభారంతో కూడిన అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మాజీ సిఎంనకెసిఆర్ పరామర్శించారు. ఈ సందర్బంగా తాను ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో సిద్దిపేట జూనియర్ కాలేజిలో హిస్టరీ లెక్చరల్‌గా తనకు చరిత్ర పాఠాలు నేర్పిన నాటి జ్ఞాపకాలను కెసిఆర్ నెమరు వేసుకున్నారు. ఇంతింతై వటుడింతయై అన్నట్లుగా ఎదిగిన ప్రియశిష్యుణ్ణి చూసిన గురువు రమణయ్య సంబురపడ్డారు. సిద్దిపేట జిల్లా కావాలని 30 యేళ్ల కిందనే కెసిఆర్ నాటి కేంద్రమంత్రికి వినతిని అందించిన విషయాన్ని గురువు గుర్తు చేశారు. ప్రజలను చైతన్యంచేసి ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత నీదేనని కెసిఆర్‌ను కొనియాడారు. కష్ట, నష్టాలను సుఖాలు, బాధలను, జయాపజయాలను సమస్థితిలో స్వీకరించడం కెసిఆర్‌కు చిన్ననాటి నుండి అలవాటేనని అదే ఆయన విజయాలకు మూలమని, అదే స్థితప్రజ్ఞతను కొనసాగిస్తూ భవిష్యత్తులో విజయాలు సాధించాలని తన శిష్యుడికి రమణయ్య ఉద్బోదించారు. కెసిఆర్‌తో పావుగంటపాటు ఇష్టాగోష్టి కొనసాగించారు. అనంతరం గురువు వద్ద మరోసారి ఆశీర్వాదం వీడ్కోలు తీసు కొని బస్సు యాత్రను కొనసాగించేందుకు కెసిఆర్ ముందుకు కదిలారు.

# టి కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గవిభేదాలు

## గాంధీభవన్‌లోనే గొడవకు దిగిన నేతలు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వర్గవిభేదాలు భగ్గుమన్నాయి. సోమవారం గాంధీభవన్‌లో జరిగిన హైదరబాద్ కోఆర్డినేషన్ సమావేశంలో నేతల మధ్య ఘర్షణ తలెత్తింది. హైదరా బాద్ పార్లమెంట్ అభ్యర్థి సమీరుల్లాఖాన్ ముందే ఇరువర్గాలు ఘర్షణకు దిగాయి. కార్యకర్తలు ఒకరినొకరు తోసుకున్నారు. పక్కనే ఉన్న నేతలు వెంటనే అప్రమత్తమై కార్యకర్తలను అదుపు చేయడంతో గొడవ సద్దుమణిగింది. దీంతో గాంధీభవన్‌లో స్వల్పఉద్రికత్త నెలకొంది. స్వయంగా కోఆర్డినేషన్ మీటింగ్‌లోనే కేడర్ గొడవకు దిగడంతో ఎంపి అభ్యర్థి తీవ్రఅసహనం వ్యక్తం చేశరు. సమీరు ల్లాఖాన్ మీటింగ్ మధ్యనుంచి వెళ్లిపోయారు. లోక్‌సభ ఎన్నికలు వారంరోజుల్లో ఉండగా కేడర్ ఇలా పోట్లాడుకోవడం గాంధీభవన్‌లో సంఘటన జరగడంతో రాష్ట్ర పార్టీపై దీని ప్రభావం వుంటుందని అంతా చర్చించుకుంటున్నారు.

# ధాన్యం అమ్మేందుకు అన్నదాతల పాట్లు

## కోత పేరుతో కొనుగోళ్లలో దోపిడీ

## అడ్డగోలు నిబంధనలతో కొర్రీలు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యాసంగి ధాన్యన్ని అమ్ముకునేందుకు అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. రైతుల అమాయకత్వాని ఆసరాగా చేసుకుని యదేచ్చగా వారిని నిలువుదోపిడీ చేస్తున్నారు. ఒక పక్క వర్షాలు కురుస్తుండటం, దీనికి తగినట్లుగా ధాన్యం కేంద్రాల్లో కొనుగోళ్లలో జాప్యం కారణంగా అధిక శాతం మంది రైతులు ప్రైవేటు వ్యాపారులకే అగ్గువకు అమ్ముకుంటున్నారు. ధాన్యాన్ని తేమ శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో తరుగు కింద క్వింటాలుకు 6 నుండి 8 కిలోలకు పైగా తరుగు కింద కోతపెడుతున్నారు. వాస్తవానికి ధాన్యం 41 కిలోలు ఉంటే 40 కిలోలకు రైతుల ఖాతాలో డబ్బు పడాలి. కిలో ధాన్యం తరుగు కింద పోతుంది. అయితే వివిధ ప్రాంతాల్లో క్వింటా ధాన్యంలో ఏకంగా 8 కిలోల వరకూ తరుగు తీస్తున్నారు. కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలే బేరాల అడ్డగా మారుతున్నాయి. మరి కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్దకు లారీలు వెళ్లిన తర్వాత తరుగు తప్పదని చెప్పడంతో చేసేది ఏమీ లేక రైతులు దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. దీనికి తగినట్లుగా అకాల వర్షాలను సాకుగా చూపి కొందరు మిల్లర్లు భారీగా కోత పెడుతూ రైతులను దోచుకుంటున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. తూర్పారబట్టిన ధాన్యాన్ని బాగా ఎండబెట్టి తెస్తేనే తీసుకుంటామని కొర్రీలు పెడుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కూడా కొనుగోలు చేసిన ధాన్యం లోడులను క్వింటాలుకు 6 నుండి 8 కేజీల వరకూ తరుగు తీస్తేనే దింపుకుంటామని చెబుతున్నట్లు రైతులు వాపోతున్నారు. రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లాలోని ఒక సహకార సంఘం నుండి సమీపంలోని మిల్లుకు ధాన్యాన్ని కేటాయింపులు జరిపారు. తేమ శాతం, కుచించిన ధాన్యం ఎక్కువగా ఉందంటూ వత్తిడి తేవడంతో పాటు, లారీలోని ధాన్నాన్ని దింపకుండా రిజెక్ట్ చేశారు. చివరకు 7 కేజీల వరకూ తరుగు తీసుకునేందుకు అంగీకరించంతో అప్పుడు రైస్ మిల్లరు ధాన్యాన్ని అన్ లోడ్ చేసుకున్నట్లు విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. గత రెండు సీజన్లకు సంబంధించిన ధాన్యం నిల్వలు ఇంకా మిల్లుల్లో ఉండడం, సీఎంఆర్‌ను తీసుకునేందుకు భారత ఆహార సంస్థ కూడా గోదాములు ఖాళీ లేవంటూ జాప్యం చేస్తుండటం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. గత నెలలో రెండు సార్లు అకాల వర్షాలు, వడగండ్ల వానాలు, ఈదురు గాలులతో పంటలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం వారం రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అకాల వర్షాలు ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తున్నాయి. ఈ స్థితిలో పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ విధంగా భారీగా తరుగు తీయడంతో పాటు, తక్కువ ధరకే ధాన్యం అమ్ముకుని నష్టాల పాలుకావాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కంటోన్మెంట్ అభివృద్ధి

## బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దవుతాయి : సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్‌లో నివాసం ఉంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ ఎన్నికల్లో కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి శ్రీగణేష్, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిలను గెలిపించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారంరాత్రి కంటోన్మెంట్ పికెట్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ రక్షణ స్థలాల్లో సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇండ్ల పట్టాలు, భవన నిర్మాణాల ఇండ్ల పట్టాలు, భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకపోవడంతో పాటు వారికి ఓటు హక్కులు కూడా కల్పించడం లేదన్నారు. ఆర్మీ రోడ్లను మూసి వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎలివేటెడ్ కారిడర్ల నిర్మాణానికి అనుమతులు తెచ్చామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేద కష్టాలు తీరుతాయన్నారు. కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్ని జిహెచ్ఎంసీలో విలీనం చేస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజల ఆశీర్వాదంతోనే ఎంపీగా, ముఖ్యమంత్రిని అయ్యానన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు. అన్ని సమస్యలు తెలిసిన శ్రీగణేష్‌ను పట్నం సునీతా రెడ్డిలను ఈ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు రద్దుఅయిపోతాయ న్నారు. ప్రజలకు బిజెపి ఇచ్చింది గాడిద గుడ్డని ఎద్దేవ చేశారు. ఈ ఎన్నికల్లో సునీతారెడ్డిని లక్ష మెజార్టీతో, శ్రీగణేష్‌ను 25 వేల మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎన్నికల ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావ్, కాంగ్రెస్ అభ్యర్థులు పట్నం సునీతా రెడ్డి, ఎన్.శ్రీగణేష్, ఇన్‌ఛార్జి రఘునాథ్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లే లక్ష్మణ్ గౌడ్, జంపనప్రతాప్, సంకి రవిందర్, దేవుడు, అయూబ్ ఖాన్, కొత్త సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సోమవారంరాత్రి కంటోన్మెంట్ పికెట్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

# వచ్చే వానకాలంలో 1.50 కోట్ల ఎకరాల్లో సాగు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే వానాకాలం సీజనులో అన్ని పంటలూ కలిపి మొత్తంగా 1.50 కోట్ల ఎకరాల్లో సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో ప్రధానంగా 65 లక్షల ఎకరాల్లో వరి, మరో 60.53 లక్షల ఎకరాల్లో పత్తికి అవకాశాలు ఉన్నాయని లెక్కకట్టింది. అలాగే 10 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, సోయాబీన్, కందులు 5 లక్షల ఎకరాలు, మినుములు, చిరుధాన్యాల తదితర పంటలు కలిపి మరో 2 లక్షల ఎకరాల్లో, వేరుశెనగ, పెసలు, జొన్న లక్ష ఎకరాల చొప్పున సాగు చేస్తారని పేర్కొంది. ఇక 16.50 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 121.16 లక్షల ప్యాకెట్ల పత్తి, 48 వేల క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలను సిద్ధం చేస్తోంది. ఇక 4.50 లక్షల టన్నుల యూరియాను బఫ్ స్టాక్‌గా ఉంచాలని నిర్ణయించింది.

# పంటల తెగుళ్ల పరిష్కారానికి యాప్

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో పంటలకు సోకుతున్న తెగుళ్లు, క్రిమికీటకాల సమస్యలకు సంబంధించి వ్యవసాయ పరిశోధనా సంస్థ ఇక్రిశాట్ ప్రత్యేకమైన యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఇక్రిశాట్ రైతులకు ఎప్పటికప్పుడు పరిష్కారాలను చూపుతోంది. అందులో భాగంగా భూసారంతో పాటు, పంటలకు సోకే తెగుళ్లు, క్రిమికీటకాలను గుర్తించి, రైతులకు వాటి విషయంలో సత్వర పరిష్కార మార్గాలను అందించేందుకు ప్లాంటిక్స్‌తో కలిసి ఒక మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో పనిచేసే ఈ యాప్ రైతులకు గొప్ప వరం కానుంది. దీన్ని ఉపయోగించి పంటను ఫొటో తీయగానే దానికి సోకిన చీడను విశ్లేషించి, నియంత్రణకు శాస్త్రీయ సూచనలను అందిస్తుంది. తెగుళ్లకు సంబంధించిన ఫొటోలను విశ్లేషించి వ్యవసాయ సమస్యలకు పరిష్కారాలను అందిస్తోంది. పంటలకు సంబంధించిన 700 రకాల వ్యాధులను విశ్లేషించగలిగే ఈ యాప్ ప్రస్తుతానికి 20 భాషల్లో సేవలు అందిస్తోంది.

# ఎలక్షన్ రోజున ఓటర్లకు ర్యాపిడో ఫ్రీరైడ్

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ఎలక్షన్ రోజున ఓటర్లను ఫ్రీగా పోలింగ్ బూత్‌వద్ద దించేందుకు ర్యాపిడో సిద్దమైంది. హైదరాబాద్‌తో పాటు కరీంనగర్, వరంగల్, ఖమ్మం పట్టణాల్లో ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపింది. బైక్, టాక్సీ, ఆటోలు ఆరోజు ఫ్రీగా అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈమేరకు ఓటర్లను ఉత్తేజపరిచేందుకు ఎన్నికల సంఘంతో ర్యాపిడో ఈఒప్పందం కుదుర్చుకుంది. మే 13న ర్యాపిడో యాప్ కష్టమర్లు ..వోట్ నౌ అనే కోడ్‌ను వాడుకుని ఉచితంగా రైడ్‌ను పొందవచ్చు. ఆరోజున దేశవ్యాప్తంగా వంద నగరాల్లో సుమారు 10లక్షల మంది కెప్టెన్లు ఓటర్లకు అందుబాటులో ఉంటారని ర్యాపిడో కమ్యూమినిటీ యాప్ తెలిపింది.

# ఐదు రోజులు కష్టపడండి

## ఐదేళ్లు ప్రజలకు పాలేర్లుగా పనిచేస్తాం

## దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపికి బుద్ధి చెప్పండి

## బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం అభివృద్ధికి పైసా ఇవ్వలేదు

## రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే అందరి లక్ష్యం కావాలి: మంత్రులు తుమ్మల, సీతక్క



సోమవారం కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్‌రోడ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కామేపల్లి, మే 6, ప్రభాతవార్త:** ఐదు రోజులు కష్టపడండి.. 5 యేళ్లపాటు పాలేర్లుగా ప్రజలకు సేవచేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, మహబూ బాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి చరణ్‌రెడ్డి స్పష్టం చేశారు. కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్‌రోడ్‌లో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మంత్రులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. దేవుడు, మతం పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపిని ఎన్నికలలో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం అభివృద్ధితోపాటు గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న 6గ్యారంటీలను జీర్ణించుకోలేక మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ పగటివేషాలు వేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాహుల్‌గాంధీని ప్రదానిగా చేయటమే అందరి లక్ష్యం కావాలని అన్నారు. వామపక్షాలు, టీడీపీ మద్దతునిస్తున్న మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వడగండ్ల వానతో పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ. 10వేలు నష్టపరిహారం చెల్లిస్తామని అన్నారు. ఈ సభలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, షేక్ పత్తే మహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్‌జ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కామేపల్లి ఎంపిపి బానోత్ సునీత కాంగ్రెస్‌లో చేరిక

ఈ సందర్బంగా కామేపల్లి ఎంపీపీ బానోత్ సునీత రాందాస్‌నాయక్ కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ అజ్మీర చిన్నితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువాలు కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు.

# స్టాక్ మార్కెట్ వ్యాపారం పేరిట అమాయకులకు బురిడి

## సిసిఎస్‌కు చిక్కిన ఇద్దరు నిందితులు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** స్టాక్ మార్కెట్‌లో వచ్చేందుకు ఆసక్తి కలిగిన వ్యక్తులను టార్గెట్ చేసుకుని ముగ్గురు నేరగాళ్లు వారిని తెలివిగా బురిడి కొట్టించి కోట్లాది రూపాయలను దండుకున్న వైనం ఇది. ఈ గోల్‌మాల్ కేసులో ఇద్దరు నేరగాళ్లు పట్టుబడగా మరో విదేశీ నేరగాడు పరారీలో వున్నాడు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జోధ్‌పూర్‌కు చెందిన బురా రాం అలియాస్ రాజు భాయ్, రామచం ద్ర అలియాస్ గణేష్ రాం మరో విదేశీ సైబర్ నేరగాడితో కలిసి అమాయకులను ఒక పథకం ప్రకా రం బోల్తా కొడుతున్నారు. ముఖ్యంగా స్టాక్ మార్కెట్‌లో వచ్చేందుకు ఆసక్తి కలిగిన వ్యక్తులను టార్గెట్ చేసుకుని వారిని నిండా ముంచుతున్నారు. స్టాక్ బ్రోకర్ మోతిలాల్ ఓస్వాల్ పేరిట వీరి ద్దరు మరో విదేశీ నేరగాడితో కలిసి పలానా కంపెనీ షేర్లు కొనండి దండిగా లాభాలు వస్తాయి అం టూ ఊదరగొడుతూ అమాయకుల జేబులకు చిల్లులు పెట్టారు. ఇందులో రామచంద్ర తనకు తెలిసిన వ్యక్తుల నుంచి బ్యాంకు ఖాతాలను తెరిచి వాటిని బురా రాంకు ఐదు శాతం కమీషన్‌కు ఇచ్చేవాడు. వీటిని బురా రాం 20 శాతం కమీషన్‌కు విదేశీ నేరగాడికి అందించే వాడు. ఇలా ముగ్గురు నేరగాళ్లు దేశ వ్యాప్తంగా 47 బ్యాంకు ఖాతాల ద్వారా 507 మందిని ముంచి కోట్లాది రూపాయలు కాజేశారు. ఇందులో 67 కేసులు తెలంగాణలో వున్నాయి. ఈ నేరగాళ్లపై ఇదివరకే ఫిర్యాదులు రాగా దీనిపై స్పందించిన పోలీసులు వీరి ఖాతాలలో వున్న రూ. 1.44 కోట్లను జప్తుతోపాటు రూ. 55 లక్షలను బాధితులకు అందించారు. ఇద్దరు నిందితులను తాజాగా అరెస్టుచేసి వారి నుంచి సెల్‌ఫోన్, 10 చెక్ బుక్కులు, మూడు బ్యాంకు పాస్‌బుక్కులు, ఆరు డెబిట్‌కార్డులు, పాస్‌పోర్టు, ఐదు నకిలీ ఆధార్‌కార్డులు, లాప్‌టాప్ జప్తు చేశారు.

# పంటల రుణ పరిమితి 10 శాతం పెంపు

## వరికి రూ.43 వేల నుండి రూ. 45 వేలకు..

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** వ్యవసాయ పంటల రుణ పరిమితిని 10 శాతం చొప్పున రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ సిరఫారసు చేసింది. ఎకరానికి వరి పంటకు 43 వేల రూపాయల నుండి 45 వేల రూపాయలకు పెంచారు. అదే విధంగా విత్తన వరికి 48 వేల రూపాయల నుండి 50 వేల రూపాయలకు, జొన్న పంటకు 18 వేల రూపాయల నుండి 20 వేల రూపాయలకు, సజ్జకు 15 వేల రూపాయల నుండి 17 వేల రూపాయలకు, మొక్కజొన్నకు 32 వేల రూపాయల నుండి 34 వేల రూపాయలకు, కందికి 22 వేల రూపాయల నుండి 24 వేల రూపాయలు, మినుముకు 19 వేల రూపాయల నుండి 21 వేల రూపాయలు, పెసరకు 20 వేల రూఁయల నుండి 22 వేల రూపాయలు, వేరుశెనగకు 28 వేల రూపాయల నుండి 30 వేల రూపాయలకు, నువ్వులకు 19 వేల రూపాయల ఉండి 21 వేల రూపాయలు, పత్తికి 44 వేల రూపాయల నుండి 46 వేల రూపాయలు, చెరకు 82 వేల రూపాయల నుండి 84 వేల రూపాయలకు పెంచుతూ సిఫారసు చేసింది. అయితే ఏటా పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా మాత్రం ఈ పెంపుదల నేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో వచ్చే వానాకాలం, యాసంగి సీజన్లలో పంటలు పండించేందుకు అవసరమైన పెట్టుబడి కోసం సహకార, వాణిజ్య బ్యాంకుల్లో రుణ పరిమితి మేరకు అప్పులు మంజూరు చేయనున్నాయి.

# అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్లకు రెండు నెలల వేతనాలు చెల్లించాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు 2024 మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ్మినేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం లేఖ రాశారు. రాష్ట్రంలో గత 48 ఏళ్లుగా 65వేల మంది అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ ఐసీడీఎస్ ద్వారా సేవలందిస్తున్నారని సీఎంకి రాసిన లేఖలో గుర్తు చేశారు. వారంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలేనని.. గగత బీఆర్ఎస్ ప్రభుత్వం తన హామీ మేరకు ప్రతి నెలా 14వ తేదిన వేతనాలు చెల్లించిందని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలను నేటికీ చెల్లించలేదని తమ్మినేని సీఎంకి రాసిన లేఖలో గుర్తు చేశారు. రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో.. వారు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేనతం, పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు లేవని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల ఒక కుటుంబం బతకాలంటే కనీసం రూ. 26వేలు అవసరమని.. కానీ అంగన్‌వాడీ టీచర్లకు రూ. 13,650, హెల్పర్స్‌కి రూ. 7800 చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. దీనిపై గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారిని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని.. ప్రస్తుత ప్రభుత్వం ఈ అతితక్కువ వేతనాలను కూడా సకాలంలో చెల్లించకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు రెండు నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని.. అలాగే ప్రతినెలా 14వ తేదిన వేతనాలు చెల్లించేలా చూడాలని.. వేతనాల పెంపుపై తగునిర్ణయం తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో కోరారు.

# కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై దాడి అమానుషం

## టిజి జిడిఎ ప్రతినిధి డా.శేఖర్

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బందిపై జరిగిన దాడిని తెలంగాణ ప్రభుత్వ జూనియర్ల డాక్టర్ల అసోసియేషన్(టీ జీ జీడీఏ) ఖండించింది. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రం లోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈమేరకు టీ జీ జీడీఏ ప్రతినిధి డా.శేఖర్ సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఇలాంటి దాడుల కారణంగా వైద్యులు తమ ఆత్మస్థైర్యాన్ని కోల్పోవాల్సి వస్తుందనీ, రోగుల ప్రాణాలు కాపాడటానికి శ్రమించే వైద్యులపై దాడులు సరికావన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో అరకొర సౌకర్యాలు ఉన్నప్పటికీ వైద్యరంగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామనీ, ఎంతో శ్రమకోర్చి రోగులకు వైద్యం అందించే వైద్యులే దాడికి గురవడం అనాగరిక చర్యగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనను రాష్ట్రంలో ఉన్న వివిధ స్థాయిల్లోని మేధావులు, ప్రజాస్వామికవాదులు వైద్యులు, వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించడమే కాకుండా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా అండదండలు అందించాలని కోరారు. వైద్య సిబ్బందిపై జరిగే దాడులను తీవ్ర నేరాలుగా పరిగణించి దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వం ప్రజాస్వామికవాదులు వైద్యులు, వైద్య సిబ్బందికి మనోధైర్యం కలిగించేలా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా డా.శేఖర్ విజ్ఞప్తి చేశారు.

# గల్ఫ్ కార్మికద్రోహి అరవింద్

## చార్జీషీట్ విడుదల చేసిన రాజ్యసభసభ్యురాలు, కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** మాయమాటలు చెప్పి గల్ఫ్ కార్మికుల ఓట్లు కొల్ల గొట్టి నిజామాబాద్ ఎంపిగా గెలిచిన అరవింద్ గల్ఫ్ కార్మికులను మోసం చేశా డని రాజ్యసభ సభ్యురాలు కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో గల్ఫ్ కార్మిక ద్రోహి గప్పాల అరవింద్ పేరిట సంచన చార్జిషీట్‌ను కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ విడుదల చేసిన కార్యక్రమానికి రేణుకాచౌదరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చార్జీషీట్‌లో పేర్కొన్న నాలుగు అంశాలకు సమాధానం ఇచ్చి నిజామాబాద్‌లో ఓట్లు అడుక్కోవాలని ఆమె హితవు చెప్పారు. ధర్మపురి అరవింద్‌కు గల్ఫ్ కార్మికుల ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని ఆమె సూత్రీకరించారు.

2020 సెప్టెంబర్ కేంద్రప్రభుత్వం గల్ఫ్ కార్మికుల పొట్టగొడుతూ కనీసవేతనం 30శాతం నుంచి 50శాతం తగ్గిస్తూ ఉత్తర్వులు జారీచేసినప్పుడు కేంద్రప్రభుత్వానికి కనీసం వినతిపత్రం కూడా ఇవ్వడం చేతకానీ అసమర్థుడు అరవింద్ అని చార్జీషీట్‌లో పేర్కొన్నారు. ప్రవాసి భారతీయ బీమా యోజలో సహజమరణాన్ని చేర్చకుండా గల్ఫ్ కార్మికుల బతు కులతో బిజెపి ఆడుకొంటే అరవింద్ కేంద్రంతో ఈ అంశం చర్చించకుండా తప్పించుకుంటూ తిరిగాడని ఆరోపించారు.

### బిజెపికి తెలంగాణ తడాఖా చూపిస్తాం

బిజెపి నేతలకు తెలంగాణ తడాఖా ఏమిటో చూపిస్తాం బిజెపి వాళ్లకి దమ్ముంటే ప్రజ్వల్‌రేవణ్ణను పట్టుకోండి అని రాజ్యసభ సభ్యురాలు రేణుకచౌదరి తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఏ అధికారంతో ఢిల్లీ పోలీసులు తెలంగాణలో దిగారని ప్రశ్నించారు. ఏ హక్కుతో గాంధీభవన్‌కు వచ్చి మాపై కేసులు పెడతారని ఆమె నిలదీశారు. నీరవ్‌మోడీ, చాక్సీ, విజయ్ మాల్యా పారిపోయినట్లు రేవణ్ణ పారిపోయడాని ఆమె ఆరోపించారు. ప్రజ్వల్‌ను బలపరిస్తే నన్ను బలపరిచినట్లే అని మోడీ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని రేణుక ఎద్దేవా చేశారు. బ్రిజ్‌భూషణ్ కూడా మహిళా రెజ్లింగ్ క్రీడాకారులతో అసభ్యంగా ప్రవర్తించినా ఆయకు మళ్లీ బిజెపి టికెట్ ఇచ్చిందని ఆయన తెలి పారు. బిజెపి నాయకులు ఇంతగా నియమావళి ఉల్లంఘించినా ఎన్నికల కమిషన్ సైలెంట్‌గా ఉంటున్నదని ఆమె విమర్శించారు. దేశంలో ఉన్న ముస్లిం లకు మోడీ ప్రధానమంత్రి కాదా అని ప్రశ్నించారు.



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

# అమిత్‌షా మార్ఫింగ్ విడియో కేసు నిందితులను అరెస్టు చేశాం

## అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నాం: కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియో సర్క్యులేట్‌కు సంబంధించి కేసులు నమోదు చేసి ఐదుగురు నిందితులను అ రెస్టు చేయడం జరిగిందని, దీనిపై అన్ని కోణాల్లో విచారిస్తున్నామని సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అరెస్టయిన ఐదుగురు నిందితులు షరతులతో కూ డిన బెయిల్‌పై విడుదలయ్యారని, నిందితుల నుం చి సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు ఇతర వస్తువులను జప్తు చేశామరి ఆయన తెలిపారు. బషీర్‌బాగ్‌లో కొత్వాల్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ అమిత్ షా వీడియె మార్ఫింగ్‌పై బిజెపి నేత ప్రేమేందర్ ఇచ్చిన ఫిర్యాదుపై కే సు నమోదు చేసి విచారణ చేశామని తెలిపారు. మార్ఫింగ్ వీడియోను మొదట ఎక్స్‌లో షేర్ చేసినట్లు ఫిర్యాదు అందిందని ఆయన తెలిపారు. దీనిపై నమోదైన కేసు లపై విచారణ నిస్పక్షపాతంగా జరుగుతుందని తెలిపారు. ఇందులో మరిన్ని వివరాల కోసం ట్విట్టర్‌కు లెటర్ రాసి వివరాలు తెలుసుకున్నామని, మార్ఫింగ్ వీడియో హైదరాబాద్ నుంచే స్టార్ట్ అయినట్లు వివరాలు వచ్చాయని ఆయన వెల్లడించారు. దీనిపై మరిన్ని వివరాలు అందాల్సి వుందని, ఇదే అంశంపై ఢిల్లీ పోలీసులు తమను కలిశారని, ఇక్కడ నమోదైన కేసుల వివరాలను వారు తీసుకున్నారని, ఢిల్లీ పోలీసులు అడిగిన వివరాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం కేసు విచారణలో వుందని కమిషనర్ తెలిపారు.

**హైదరాబాద్ పరిధిలో ఎన్నికలకు భారీ బందోబస్తు**

ఇదిలావుండగా ఈ నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల కోసం జంట నగరాల వరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికలకు పోలీసు శాఖ తరపున భారీ బందోబస్తు చేబట్టామని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ వరకు 13 వేల 500 మంది పోలీసులతో పాటు 22 కంపెనీల సిఆర్‌పిఎఫ్ సిబ్బంది 13 కంపెనీల సిపిఎఫ్ సిబ్బంది బందోబ స్తులో వుంటారని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఇప్పటి వరకు 18 కోట్ల రూపాయల నగదు పట్టుకున్నామని, 12 కోట్ల రూపాయల విలువైన బంగారాన్ని ఇతర వస్తువులను జప్తు చేశామని ఆయన తెలిపారు.

# రాకేష్‌రెడ్డికి బి-ఫాం అందజేసిన కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 6:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు బి-ఫాం అందజేశారు. సోమవారం సోమవారం నిజామాబాద్‌లో రోడ్‌షోలో ముగించుకుని స్థానిక నేత బిగ్గాల గణేష్ నివాసంలో బస చేశారు. అక్కడే రాకేశ్‌రెడ్డికి పార్టీ బి-ఫాం అందజేశారు.

# ఉరుములు, మెరుపులతో పలు జిల్లాల్లో వర్షాలు

## 10వ తేదీ వరకు వర్షాలు, ఆరెంజ్ అలెర్ట్ జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 6:** తెలంగాణలో సోమవారంనాడు పలు జిల్లాల్లో ఉరుములు,మెరుపులు,ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడ్డాయి. నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, యాదాద్రి భువనగిరి,రంగారెడ్డి, హైదరాబాద్,మేడ్చల్ మల్కాజగిరి, సంగారెడ్డి, వికారాబాద్,వనపర్తి,నారాయణపేట్,జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు పడ్డాయి. మంగళవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం,నల్లగొండ,సూర్యపేట,మహబూబాబాద్,వరంగల్,హన్మకొండ,జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. 8న జనగామ, సిద్దిపేట, భువనగిరి,రంగారెడ్డి, హైదరాబాద్,మేడ్చల్ మల్కాజ్‌గిరి,మహబూబాబాద్,నాగర్‌కర్నూల్, నారాయణ పేట,గద్వాల జిల్లాల్లో ఉరుములు,మెరుపులు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. అలాగే ఈనెల 9,10 తేదీల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఆ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# రజాకార్ల పాలనే

>>ప్రపంచంలోనే రెండవ స్థానానికి చేరుకుందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి జన ఔషధ కేంద్రాల దా ్వరా అతి తక్కువ ధరకే నాణ్యమైన మందులను అందిస్తున్నట్లు తెలిపారు. మేడ్ ఇన్ చైనా నుంచి మేడ్ ఇన్ ఇండియా వస్తువులను తయారు చేసుకునే స్థాయికి భారత్ పయనించడం చారిత్రాత్మక విజయమని అభివర్ణించారు. హిర పేరుతో దేశంలో 56వేల కిలోమీటర్ల రహదారులు, 52వేల కిలోమీటర్ల రైల్వే లైన్ల విద్యుదీకరణ, 26వేల కిలోమీటర్ల ఇంటర్నెల్ లైన్ల విస్తరణ, 2లక్షల గ్రామాల్లో సిఎస్సీ సెంటర్ల ఏర్పాటు, గత ప్రభుత్వాల హయాంలో 74 ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులు ఉంటే బిజెపి అధికారంలోకి రాగానే ప్రధాని మోడీ 148 ఎయిర్ పోర్టులను స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందని జెపి నడ్డా అన్నారు. అదేవిధంగా విమానాశ్రయాల నిర్మాణం వంటి వాటిని విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు.

**25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి**

ప్రధాని అన్నయోజన పథకంలో భాగంగా అయిదేళ్లుగా 80కోట్ల ప్రజలకు ఉచితంగా 5 కిలోల బియ్యం, ఒక కిలో పప్పులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 25 కోట్ల మంది నిరుపేదలను పేదరికం నుంచి విముక్తి చేయడం జరిగిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం చెప్పిందే కాదు చెప్పనివి కూడా చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. ఆయుష్మాన్ భారత్ కింద రూ.5లక్షల వరకు ఆరోగ్య భీమా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమని ఆయన అన్నారు. 60 ఏళ్లు దాటిన వృద్ధులకు కూడా ఆయన ఆయుష్మాన్ భారత్ పథకం వర్తింపజేస్తామని ప్రకటించారు. 4 కోట్ల రెండు పడకల గదుల నిర్మాణం చేశామని, రాబోయే ఐదేళ్లలో మరో మూడు కోట్ల ఇళ్లను నిర్మిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ ఈ పథకాన్ని ప్రజలకు అందించడంలో విఫలం అయ్యారని ఆగ్రహించారు.

**అవి రజాకార్ పార్టీలే...**

కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు రజాకార్ల ఎజెండాను అమలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తబ్లీగి జమాతే చెప్పినట్లు చేయడం మూడు పార్టీలకు శిరోదార్యం అయ్యిందని, వీరంతా రజాకార్ల మద్ధతు దారులేనని దుయ్యబట్టారు. శ్రీరాముడిని ద్వేషించడం, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం, దేశ ద్రోహులకు టికెట్లు ఇవ్వడం వీరి దేశభక్తిని తెలియజేస్తున్నాయని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పార్టీలకు ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రం నుండి జోరుగా మామిడి ఎగుమతి

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి వివిధ రాష్ట్రాలకు జరుగుతున్న మామిడి కాయలు ఎగుమతులు జోరందుకున్నాయి. ముఖ్యంగా బంగినపల్లి, దసరి తదితర మామిడి పండ్లకు ఇతర రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంది. అయితే ఈ సారి వర్షాభావ పరిస్థితులకు తోడు తామెర పురుగు వ్యాపించడం వల్ల మామిడి కాత అనుకున్నంతగా రాలేదని రైతులు చెబుతున్నారు. పూత బాగానే వచ్చినప్పటికీ తామెర పురుగు కాయ రాకుండా పూతను తినేసిందని అంటున్నారు. దీనికి మందులు పిచికారీ చేసినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో దిగుబడి తగ్గినా అందుకు తగినట్లుగా రేటు రావడం లేదని వాపోతున్నారు. గత ఏడాది టన్నుకు 70 వేల రూపాయల వరకూ ఉన్న ధర ఈ సారి 25 వేల రూపాయల నుండి 40 వేల రూపాయలకు పైగా పెరగడం లేదు. నాసి రకందా ఉన్న మామిడి పండ్లు ధర 20 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకూ ధర ఇస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇవే కాయలకు టన్నుకు 70 వేల రూపాయల వరకూ రేటు ఇచ్చి కొనుగోలు చేశారు. దసిరికి మాత్రం ప్రస్తుతం టన్నుకు 45 వేల రూపాయల వరకూ ఇతర రాష్ట్రాల వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.



# అవినీతి ఊబిలో ఆంధ్ర

## ఐదేళ్లుగా అందించిన వేలకోట్ల నిధులను దారిమళ్లించిన వైసిపి సర్కార్

### పోలవరానికి రూ.15వేల కోట్లు ఇచ్చినా ప్రాజెక్టును ఆపేసిన ప్రభుత్వం

### 13న ఎపిలో కొత్త అధ్యాయం మొదలు

### 'నా ఆంధ్ర కుటుంబసభ్యులకు నమస్కారా'లంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని

### జూన్ 4 తర్వాత ఎపిలో ఇక సమస్యలుండవు: పవన్



రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరి గ్రామంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ, సభకు హాజరైన అశేష జనసందోహం

గ్రామంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో మోడీ పాల్గొని ప్రసంగించారు. ముందుగా ప్రధాని మోడీ నా ఆంధ్రా కుటుంబ సభ్యులకు నమస్కారాలంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తూర్పుగోదావరి జిల్లాలోని ఎన్డీఎ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థు లతో ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రధాని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సుమారు లక్షలాది మంది ప్రజలతో నిండిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా, వైద్య ఇతర మౌలిక రంగాల్లో వేల కోట్ల రూపాయలు అందించామని అయితే వైసిపి ప్రభుత్వం కేంద్ర నిధులను దారి మళ్లించిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని సహజ వనరులను దోచుకున్నారని మూడు రాజధానుల పేరిట ఒక్క రాజధానిని కూడా నిర్మించలేకపోయారని, సం పూర్ణ మద్యనిషేదం పేరుతో వేలకోట్ల రూపాయలు దోచుకున్నారని నాణ్యతలేని మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడారని విమర్శించారు. తప్పిందన్నారు. ఇంకా చెప్పాలంటే ఈ వైసిపి ప్రభుత్వం తిరోగమనం బాట పట్టిందని మోడీ విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన ఘనత ఈ వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. ఏపిలో మద్య నిషేదం అని చెప్పి ఈ వైసిపి అధికారంలోకి వచ ్చిందని గుర్తు చేశారు. అలా అధికారంలోకి వచ్చి .. అనంతరం మద్యం సిండికేట్‌గా తయారైందని విమర్శించారు. ఈ వైసిపి ప్రభుత్వంలో అవినీతి జెట్ స్పీడ్‌లో పరిగెత్తిం దన్నారు. మూడు రాజధానుల పేరుతో వైసిపి లూటీ చేసిందని మోడీ ఆరోపించారు. ఈ వైసిపి ప్రభుత్వానికి ఆర్థిక నిర్వహణ తెలియదన్నారు. అయితే వైసిపికి అవినీతి నిర్వహణ తప్ప.. రాష్ట్ర ఆర్థిక నియంత్రణ మాత్రం అంతగా తెలియదని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర ఖజానాను ఈ వైసిపి ప్రభుత్వం ఖాళీ చేసిందని మండిపడా ్డరు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు ఇవ్వాలని కేంద్రం భావించదన్నారు. కాని కేంద్ర నిధులను ఈ వైసిపి సర్కారు అందుకోలేక పోయిందన్నారు. పోలవరానికి కేంద్రం రూ. 15వేల కోట్లు ఇచ్చిందని ఈ సందర్భంగా మోడీ గుర్తు చేశారు. అయితే ఈ వైసిపి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా ఆపేసిందన్నారు. మోడీ గ్యారంటీ.. బాబు నాయకత ్వం , పవన్ విశ్వాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిక అవసరమని ఈ సందర్భంగా ప్రధాని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతిభావంతులైన యువతకు నెలవని మోడీ అభివర్ణించారు. ఇక జార్ఖంట్‌లోని కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద కట్టలకొద ్ది నగదు దొరికిందని మోడీ తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లలోనే ఎందుకు గుట్టలుగా నగదు దొరుకుతోందని ఈ సందర్భంగా ప్రధాని మోడీ ప్రశ్నించారు. అయితే ఈ గుట ్టలకొద్ ్ది దొరుకుతున్న నగదుపై ఆ పార్టీ రాకుమారుడు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు దొచుకున్న నగదును పేదలకు ఎలా పంచాలో ఆలోచిస్తున్నామన్నారు. అయోధ్య రాముడి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిందని మోడీ గురు ్త చేశారు. అయితే సమస్యలను అవకాశాలుగా మార్చుకోవచ్చు.. అదీ ఓటు ద్వారా మాత్రమే సాధ్యమని ప్రధాని మోడీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మోడీని శాలువా కప్పి పవన్ కళ్యాణ్ సన్మానించారు. ప్రధానికి పాదాభివందనం చేశారు. అలా చేయవద్దని పవన్‌కు మోడీ సూచించారు. అంతకుముందు మోడీని టిడిపి నేత నారా లోకేష్ సన్మానించారు. ఆయనకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు. అనంతరం మోడీ మాట్లాడారు. ఏపి ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ వైసిపి ప్రభుత్వం పక్కన పెట్ ్టిందన్నారు. జూన్ 4 తర్వాత ఎన్డిఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అన్ని సమస్యలను దూరం చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్ ్టిఆర్ రామచంద్రుడి పాత్రను సినిమాల్లో పదే పదే ధరించి ఆ రూపాన్ని ప్రజల్లో తీసుకెళ్లగలిగారన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్ర ్‌బాబు నాయుడు, పురందేశ్వరి తదితరులు

# సిఎం రేవంత్‌రెడ్డిపై మోత్కుపల్లి తీవ్రఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 6:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి చాతకాని వెధవ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన రెడ్డి దొర... పొట్టి దొర అని పరుష పదజాలంతో విమర్శించారు. నువ్వు మమ్మల్ని బెదిరిస్తావా? మోత్కుపల్లి నర్సింహులు ఇండ పెండెంట్‌గా పోటీ చేసి గెలిచిందు...మోత్కుపల్లి ఆరుసార్లు గెలిచిందు... అది అర్థం చేసుకోవాలి అని వ్యాఖ్యానించారు. నువ్వు నాక్ అపాయింట్ మెంట్ ఇవ్వవా? దుర్మార్గుడా... నువ్వు మొగోనివా? కులాల ప్రతిపాదికన సీట్ల విషయం ఒకసారి మాట్లాడుతూ అంటే నాకు అపాయింట్ మెంట్ ఇవ్వడు ఆ మొనగాడు. నువ్వు ఎన్ని రోజులు ఉంటవ్ సిఎంగా... నా మాదిగ బిడ్డలు నీకు క్రు కాల్చి వాత పెడతారు' అని అన్నారు. గుర్తుంచుకో ఎవడ్రా నువ్వు మా జాతిని తొక్కేసే కుట్ర చేస్తున్నావ్.. ఎబీసీడీ వర్గీకరణ గురించి పార్లమెంట్‌లో మాట్లాడకుండా కుట్ర చేస్తున్నవ్ అని వ్యాఖ్యానించారు. 80లక్షలున్న నా మాదిగలకు ఒక్క టికెట్ ఇవ్వకుండా... పట్టుమని 10 మంది ఉన్న వేరే కులాలకు టికెట్ ఇస్తావా రేవంత్‌రెడ్డి.. ఏ రకంగా ఇది సమన్యాయం. ఏ రకంగా సమర్థించుకుంటవ్. పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తడు. కానీ చేసేది మాత్రం శూన్యం అని వ్యాఖ్యానించారు.

# వాంఖడేలో దుమ్మురేపిన ముంబయి ఇండియన్స్

## ఏడు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్‌పై గెలుపు

**వాంఖడే(ముంబయి),మే 6:** ప్లేఆఫ్స్ రేసులో లేని ముంబయి ఇండియన్స్ సొంతమైదానంలో గర్జించింది. తమపై రికార్డుస్కోరు కొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై విజయం సాధించి తన ప్రతీకారం తీర్చుకుంది. సోమవారం ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో టి20 సంచలనం సూర్య కుమార్‌యాదవ్ 102 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. తెలుగు కుర్రాడు తిలక్‌వర్మ 37 పరుగులుచేసి ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. మరోసారి చెప్పుకోదగిన ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం తెచ్చారు. హైదరాబాద్‌పై ముంబయి ఏడు వికెట్ల తేడాతో గెలిచింది. దాంతో ఈమ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్స్‌కి చేరాలనుకున్న కమిన్స్ బృందానికినిరాశే ఎదురయింది. ముంబయి ఇండియన్స్ ఆల్‌రౌండ్‌షోతో హైదరాబాద్‌ను వణికించింది. బౌలర్ల కృషితోఎ 173 పరుగులకే కట్టడిచేసిన ముంబయి తర్వాత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్102 విధ్వంసంతో నాలుగో విజయం సాధించింది. ప్లే ఆఫ్స్ బెర్త్‌పోయినవేళ గౌరవం కోసం ఆడుతున్న పాండ్యాసేనకు సూర్య తిలక్‌వర్మ విక్టరీని బహుమతిగా ఇచ్చారు. వీళ్లిద్దరూ నాలుగో వికెట్‌కు అధికపరుగులు జోడించడంతో ముంబయి సులువుగా విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టినసన్‌రైజర్స్ హైదరాబాద్ కొట్టింది చిన్నస్కోరే అయినా పేసర్లు ఆదిలోనే చెలరేగి నమ్మకం తెచ్చారు. మార్కోజాన్సె న్ తన మొదటి ఓవర్‌లోనే ఇషాన్‌కిషన్‌ను తొమ్మిదిపరుగులకే ఔట్‌చేసి తొలివికెట్ అందించాడు. కమిన్స్ తనవంతు అన్నట్టు రోహిత్‌శర్మను నాలుగుపరుగులకే క్రీజునుంచి తప్పించాడు. ఆ తర్వాత భువనేశ్వర్ సూపర్‌బాల్‌తో తడబడుతున్న నమాన్‌ధార్ ఇన్నింగ్స్‌కు తెదరించాడు. దాంతో దాంతో 31 పరుగులకే ముంబయి మూడు వికెట్లు నష్టపోయింది. కానీ సూర్యకుమార్‌యాదవ్ 102 నాటౌట్, తిలక్‌వర్మ 37 పరుగులతో నాటౌట్‌గా నిలిచి ముంబయికి ఆపద్భాంధవులుగా మారారు. సెంచరీ భాగస్వామ్యంతోముంబైని గెలుపువాకిట నిలిపారు.ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్ ఎన్ని ప్రయత్నాలుచేసినా ఫలించలేదు. నటరాజన్‌బౌలింగ్‌లోసిక్స ర్‌తో సూర్యసెంచరీపూర్తిచేసాడు. దాంతోముంబయి ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముంబయి గడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు తేలిపోయారు. బౌలింగ్‌కు అనుకూలించినవాంఖడే పిచ్‌పై దంచలేక డగౌట్‌కు క్యూకట్టారు. టాపార్డర్‌లో ఓపెనర్ అభిషేక్‌శర్మ 11 పరుగులతో విఫలం కాగా మరో ఓపెనర్‌ట్రావిస్ హెడ్ 48 పరుగులుచేసి పర్వాలేదనిపించాడు. పవర్‌ప్లే తర్వాత హార్దిక్‌పాండ్యా 3/31, పియూష్



చావ్లా 3/33లు చివరిలో కెప్టెన్ కమిన్స్ 35 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నితీష్‌కుమార్ 20, మార్కోజాన్సె న్ 17పరుగులుచేసి కొంత స్కోరునుపెంచారు. తుషారవేసిన 20వ ఓవర్‌లో కమిన్స్ సిక్స ర్, ఫోర్ బాదాడు. దాంతో హైదరాబాద్ ఎనిమిది వికెట్లనష్టానికి 173 పరుగులుచేసింది.

# ఢిల్లీలో 15 టన్నుల నకిలీ మసాలా దినుసులు పట్టివేత

## ఇద్దరు నిందితుల అరెస్టు

**న్యూఢిల్లీ, మే 6:** నగరంలో నకిలీ మసాలా ఉత్పత్తులు తయారుచేస్తున్న స్థావరాలపై దాడులుచేసిన పోలీసులు 15 టన్నుల నకిలీ మసాలాను స్వాధీనంచేసుకున్నారు. ఢిల్లీ సైబర్ సెల్‌పోలీసులకు ఈశాన్యఢిల్లీలో కొందరు తయారీ దారులు నకిలీ, బోగస్ మసలాలాను తయారుచేస్తున్నారన్న సమాచారం అందడంతో ఒక్కసారిగా ఆ స్థావరాలపై దాడులునిర్వహించారు. ఇప్పటికే భారతీయ మసాలాలపై విదేశాల్లో ఆంక్షలుప్రకటించిన నేపథ్యంలో ఈ బోగస్ మసాలాల తయారీ కేంద్రాల గుట్టురట్టు చేయడం చర్చనీయాంశం అయింది. ఢిల్లీలోని కర్వాల్‌నగర్‌లో ఉన్న తయారీ యూనిట్లపై ఆకస్మికదాడులునిర్వహించారు. ఇద్దరు తయారీదారులు, ఒకపంపిణీదారును కూడా అరెస్టుచేసారు. రెండు ఉత్పత్తిసంస్థలు,మెషిన్లు, ఒక టెంపోను కూడా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 15 టన్నుల కల్తీ మసాలాలను స్వాధీనం చేసుకున్నారు. అందుకు వినియోగించిన ముడిసరుకులు కూడా పోలీసులు సీజ్‌చేసారు. ఈ మసాలాలను ఢిల్లీ, ఎన్‌సిఆం ప్రాంతంలో సరఫరాచేసి భారీ లాభాలు ఆర్జిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కరవాల్ నగర్‌లో మొదటి టీమ్ దాడిచేసి ఉత్పత్తిదారు దిలీప్‌సింగ్‌ను అరెస్టుచేసారు. కల్తీ పసుపుపొడి, నిషేధించిన



వంటనూనెలు, ఇతర రసాయనాలు వంటి వాటిని పట్టుకున్నారు. మరో నిందితుడు కుర్షీద్‌మాలిక్‌ను కూడా అరెస్టుచేసారు. నాసిరకం మసాలాలు పసుపుపొడి, గరమ్‌మసాలా పొడి, ఆంచూర్‌పొడి, ఇతర ముడివనరులు బియ్యంపిండి, కొబ్బరి పొడి, జామాయిల్ ఆకులు, చెక్కపొడి, ఎండుమిర్చి పొడి, రంగులు వంటివి మొత్తం అన్నింటినీ సీజ్‌చేసి నిందితులను అరెస్టుచేసారు. ఖాళీ ఖాతారోడ్డులో మరోయూనిట్‌పైనా దాడిచేసి సర్ఫరాజ్‌ను అరెస్టుచేసారు. నిందితులు తమ నకిలీ ఉత్పత్తులను సదర్‌బజార్, ఖారీ బావ్‌లీ, పుల్‌మిథాలి ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు.

# సొంత పార్టీ ఎమ్మెల్యేకు బిజెపి షోకాజ్ నోటీస్!

లక్నో, మే 6: సొంతపార్టీ ఎమ్మెల్యేకు బిజెపి నోటీసులు ఇవ్వడంయుపి రాజకీయాల్లో సంచలనం కలిగించింది. ఎమ్మెల్యే కుమారుడు, పార్టీ బహిష్కృత నేత స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తుండటమే నోటీసులు పంపించడానికి అసలు కారణం. యుపి ఫతేపూర్‌సిక్రీ ఎమ్మెల్యే బాబూలాల్‌చౌదరి కుమారుడు రామేశ్వర్‌చౌదరి అదే నియోజకవర్గంనుంచి స్వతంత్ర ఎంపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసారు. ఆనియోజకవర్గం బిజెపి ప్రస్తుత సిట్టింగ్ ఎంపి రాజ్‌కుమార్‌చాహర్‌ను మళ్లీ బరిలోకి దింపింది. ఆ స్థానంనుంచి ఎంపిటికెట్ ఆశించినరామేశ్వర్ బిజెపిపై అసంతృప్తితో బహిరంగంగానే పార్టీపై విమర్శలుచేసారు. మే2నరామేశ్వర్‌చౌదరిని బిజెపి బహిష్కరించింది. ఈక్రమంలో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయాలని నిర్ణయించుకున్నారు. పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించినందుకుగాను రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేంద్రసింగ్‌చౌదరి రామేశ్వర్ తండ్రికి షోకాజ్ నోటీసులు జారీచేసారు. 24 గంటల్లో వివరణ ఇవ్వాలనికోరారు. బాబూలాల్‌చౌదరి తన కుమారుడిని బిజెపి అభ్యర్థిపై ఇండిపెండెంట్‌గాపోటీచేసి ప్రచారంచేసేందుకుఅనుమతించడంపై నోటీసు జారీచేసినట్లు భూపేంద్ర తెలిపారు. పార్టీ క్రమశిక్షణ చర్యల్లోభాగంగా షోకాజ్ జారీచేస్తామన్నారు.

# మోడీ నాయకత్వంలోనే భారత్ సమగ్రాభివృద్ధి

## సోనియా, రాహుల్, కెసిఆర్ జైలుకెళ్లడం ఖాయం

### బూరను భారీ మెజార్టీతో గెలిపించాలి: బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**చౌటుప్పల్, మే 6, ప్రభాతవార్త:** భారత దేశం నరేంద్ర మోడీ నాయ కత్వంలోని బిజెపి ప్రభుత్వ హాయాంలోనే అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. బిజెపి బల పర్చిన భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. పదేళ్ల మోడీ పాలనలో దేశం సాధించిన విజయాలు, అభివృద్ధిని చూసి ప్రపంచ దేశాలే ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. 80 కోట్ల మందికి నిత్యవసర సరుకులు దేశమంతా ఉచితంగా అందించిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత 2014 నుంచి తొలి సారిగా ఎంపీగా గెలిచిన బూర నర్సయ్యగౌడ్ ఈ ప్రాంత ప్రజల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకుంటూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తి అన్నారు. ఈ సారి ఆదరించి బూర నర్సయ్యగౌడ్‌కు భారీ విజయాన్ని అందించడంతోనే మోడీ మూడో సారి ప్రధాని కావడం ఖాయమని, సద్వారా ఈ ప్రాంత అభివృద్ధి మరింత వేగంగా ముందుకు వెళ్లేందుకు దోహదపడుతుం దన్నారు. సోనియా, రాహుల్, కేసిఆర్‌లు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. సుమారు జన సభలో 33 నిమిషాల పాటు నడ్డా ప్రసంగం సాగింది. బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ ఐదేళ్ల పాటు ఎంపీగా పనిచేసిన అనుభవం తనకు ఉందని, ఈ ప్రాంత ప్రజలు, సమస్యలపై మండలాలు, గ్రామాల వారిగా సంపూర్ణ అవగాహన ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, పగడాల శ్రీనివాస్, కొప్పు బాష, చాడ సురేస్‌రెడ్డి, తాడూరి శ్రీనివాస్, పాపారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పార్లమెంటరీ కన్వీనర్ బందారపు లింగస్వామి తదితరులున్నారు.



ప్రసంగిస్తున్న జెపి నడ్డా, ఎంపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

**బిజెపిలో భారీ చేరికలు..**

చౌటుప్పల్ మండలం తంగడపల్లిలో సోమవారం నిర్వహించిన బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి.నడ్డా బహిరంగ సభలో పలు పార్టీలకు చెందిన నాయకులు బిజెపిలో చేరారు.బీబీనగర్ మండలా నికి చెందిన టిఆర్ఎస్ నేత సర్వోత్తంరెడ్డి, చందుపట్ల వెంకటేష్, చౌటుప్పల్‌కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ ఆలె నాగరాజులు తమ అనుచరులతో కలిసి ఆయా పార్టీలకు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. బిజెపి విజయం కోసం కృషి చేయాలని కోరారు.

# నీట్ ప్రశ్నపత్రం తారుమారు

>>ఆసిఫాబాద్ మోడల్ స్కూల్‌లో పరీక్షలకు హాజరైన విద్యార్థులకు మరో ప్రశ్నాపత్రం అందించడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రంలో 328 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 299 మంది పరీక్షకు హాజరయ్యారు. ఆ కేంద్రంలో నిర్వహించిన విద్యార్థులకు వారికి రావల్సిన పేపర్‌కి బదులుగా ఎన్‌టిఎ తయారు చేసిన వేరే కోడ్ ఉన్న ప్రశ్నాపత్రాన్ని నిర్వహకులు అందించారు. సోమవారం కీ పేపర్ పరిశీ లించిన విద్యార్థులు తమకు ఇచ్చిన ప్రశ్నాపత్రానికి ఎన్‌టిఎ విడుదల చేసిన కీ పేపర్‌లో లేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. విషయాన్ని కలెక్టర్‌కి ఫిర్యాదు చేయగా.. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డీవో లోకేశ్వరరావు విచారణ జరపగా.. ఎస్‌బిఐ బ్యాంకు నుంచి తీసుకురావల్సిన పేపర్‌కి బదులుగా కెనరా బ్యాంక్ నుంచి తెచ్చిన పేపర్‌ను విద్యార్థులకు అందించినట్టు తెలిపారు. అయితే ఎన్‌టిఎ ఈమెయిల్ ఆధారంగానే పరీక్షపత్రం తీసుకువచ్చినట్టు వారు ఆర్‌డీవోకి వివరించారు. అనంతరం ఆర్‌డీవో అధికారి మాట్లాడుతూ విద్యార్థులు రాసిన ప్రశ్నాపత్రాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని ఎన్‌టిఎ అధికారులు వివరించినట్టు తెలిపారు. కాగా ప్రశ్నపత్రం తారుమారుపై అధికారిక వెబ్‌సైట్‌లలో ఉంచాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. అయితే జనరల్ ఎన్‌టిఎ ప్రశ్నాపత్రం కాకుండా వేరేది ఇవ్వడంతో తాము నష్టపోయామని విద్యార్థులు చెబుతున్నారు.

**నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ కాలేదు: స్పష్టం చేసిన ఎన్‌టిఎ**

నీట్ పరీక్షా పత్రాలు లీక్ అయ్యాయంటూ వస్తున్న వార్తలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఖండించింది. దేశవ్యాప్తంగా ఆదివారం 4750 కేంద్రాల్లో నీట్ ప్రశాంతంగా జరిగిందని ఎన్‌టీఏ ప్రకటించింది. నీట్ సెక్యూరిటీ ప్రోటోకాల్స్ ప్రకారమే నిర్వహించినట్టు తెలిపింది. పేపర్ లీకేజీ జరిగినట్టున వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని.. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ప్రశ్నాపత్రాలకు నీట్ పరీక్ష పత్రాలకు ఎలాంటి సంబంధం లేదని వివరణ ఇచ్చింది.

# హౌస్ కీపర్ ఇంట్లో.. రూ.కోట్లల్లో నోట్లు!



**రాంచీ, మే 6:** సార్వత్రిక ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో.. ఝార్ఖండ్‌లోని ఓ ఇంట్లో నోట్ల గుట్టలు బయటపడ్డాయి. అదంతా లెక్కల్లోకి రాని సొమ్ము అని, ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న సొమ్ము రూ.20 కోట్లుపైనే ఉంటుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద రాజధాని నగరం రాంచీలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఈడి సోదాలు నిర్వహించింది. ఆ కేసులో ఝార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేసిన మాజీ చీఫ్ ఇంజినీర్ వీరేంద్ర రామ్ 2023లో అరెస్టయ్యారు. దర్యాప్తులో భాగంగా ఆయనకు చెందిన 10కి పైగా ప్రాంతాల్లో ప్రస్తుత సోదాలు జరిగాయి. ఈ క్రమంలోనే గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అలంఘీర్ ఆలం వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్ లాల్‌కు సహాయకుడికి చెందినదిగా భావిస్తోన్న ఇంట్లో నోట్ల గుట్టలు దర్శనమిచ్చాయి. ఒక గదిలో కరెన్సీ కట్టలు పేర్చి ఉన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై భాజపా స్పందించింది. ఝార్ఖండ్‌లో అవినీతి ముగిసిపోలేదు. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికల్లో భాగంగా సదరు వ్యక్తులు దీనిని ఉపయోగించాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి అని కోరింది. పలు ప్రభుత్వ పథకాల అమలులో అవకతవకలకు పాల్పడ్డారని, రూ.100 కోట్ల మేర కూడబెట్టారని వీరేంద్రపై ఆరోపణలు ఉన్నాయి. అలాగే రాష్ట్రానికి చెందిన పలువురు రాజకీయ నేతలతో ఆయన జరిపిన లావాదేవీల వివరాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను ఇదివరకే అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని ఆధారంగానే సోదాలు జరిగినట్లు తెలుస్తోంది.



సోమవారం బిజెవైఎం యువ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్‌థామి

# మోడీని మూడవసారి ప్రధానిని చేయాలి

## ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ థామి

### దేశం కోసం మోడీ కావాలి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### మోడీకి సరిపోయే వ్యక్తి విపక్షాలలో లేరు: డాక్టర్ కే.లక్ష్మణ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 6, ప్రభాతవార్త:** మోడీని మూడవసారి ప్రధానిని చేయాలని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ థామి పిలుపునిచ్చారు. సోమవారం ముషీరాబాద్‌లోని కాశిశ్ ఫంక్షన్‌హాల్‌ఓ సికింద్రాబాద్ బిజెవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్‌లతో కలసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుష్కర్‌సింగ్ థామి మాట్లాడుతూ దేశంలో అందరికీ ఒకే చట్టం వర్తించాలని, అందుకే యూసిసిని మేం తీసుకువచ్చామని తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతిని ఏర్పాటుచేసిన మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిందని గుర్తు చేశారు. యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, నేను ఒక్కడినే ఓటు వేయకపోతే ఏమవుతుందనే అలసత్వం వీడి, ప్రతి ఒక్కరూ ఓటు వేసి మోదీని, కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అంబేద్కర్ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇస్తే రాజకీయాలకోసం కాంగ్రెస్ మతపరమైన రిజర్వేషన్లు తీసుకొస్తామంటోందని ఆరోపించారు. రిజర్వేషన్లపై బీజేపీపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, నేను బతికున్నంత వరకు రిజర్వేషన్లు కొనసాగుతాయని మోదీనే చెబుతూ ఉంటే ఇంకేం గ్యారంటీ కావాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇద్దరూ తోడు దొంగలని, కాళేశ్వరం మీద విచారణ లేదు, మహిళలకు ఇస్తామన్న 2,500 లేవు, యువతకు నిరుద్యోగ భృతి లేదని, వీటన్నిటిపై యువత ఆలోచించాలని సూచించారు. పార్టీలో ఏ బాధ్యత ఇచ్చినా సమర్థవంతంగా నిర్వర్తించే కిషన్‌రెడ్డిని గెలిపించి, మోదీకి మద్దతుగా నిలవాలని కోరారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబం నుండి వచ్చిన మోడీకి పేదల కష్టాలు తెలుసని, అందుకే పేదల సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న వ్యక్తి మోడీ అన్నారు. యువత చేతిల్లో దేశ భవిష్యత్తు ఉందని, ఓటు వేసేముందు యువత దేశం గురించి ఆలోచన చేయాలని సూచించారు. పది సంవత్సరాల క్రితం దేశంలో ఎలాంటి బాంబు బ్లాస్టర్స్ జరిగాయి, ఇప్పుడు దేశం ఎంత ప్రశాంతంగా ఉందో చూడాలన్నారు. రష్యా, ఉక్రేన్ యుద్ధం జరుగుతున్నా, మన దేశ విద్యార్థులు ఉక్రేన్‌లో చిక్కుకుని ఉంటే వారి కోసం ఇరు దేశాలతో మాట్లాడి, యుద్ధాన్ని సైతం ఆపగలిగిని సత్తా ఉన్న మన ప్రధాని మోదీ అని, అటువంటి మోడీని మూడవ సారి ప్రధాని చేయాల్సిన అవసరం మనకే ఉందని అన్నారు.

గతంలో పాకిస్థాన్ ఎప్పుడు అనుకుంటే అప్పుడు హైదరాబాద్‌లో బాంబులు పేలేవని, అటువంటి ఉగ్రవాద పాకిస్తాన్ నడ్డి విరిచి, ప్రపంచంలో ఏకాకిని చేశామని, ఇప్పుడు పాకిస్తాన్ బిచ్చం ఎత్తుకునే స్థితిలో ఉందని అన్నారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ యువత తమ భవిష్యత్తు కోసం మనదేశానికి సరైన నాయకత్వం ఎన్నుకోవాలని, మోదీ వంటి సమర్థవంతమైన నాయకుడు విపక్షాలలో బూతద్దం పెట్టి వెతికినా కనిపించరని అన్నారు. ఎన్నికలు అంటే ఉచితాలు కాదని, దేశ భవిష్యత్తని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమమే మోడీ ప్రభుత్వ ఎజెండా అని, మోడీ ప్రధానిగా పది లక్షల ఉద్యోగాలను కల్పించారని, మేకింగ్ ఇండియా పేరుతో స్టాటప్స్‌ని తయారుచేశారని తెలిపారు. దేశమంతా మోదీవైపే చూస్తున్నారని, మన యువతే మోదీ భవిష్యత్ అని అన్నారు. పెద్ద సంఖ్యలో ఓటు వేయటం ద్వారా మోడీకి అండగా నిలవాలని కోరారు.

# ఆర్‌ఎస్‌ఎస్ ముద్దు బిడ్డ బిజెపి

## మీట్ ది ప్రెస్‌లో సిపిఎం సెక్రటేరియట్ మెంబర్ ఎస్.వీరయ్య





మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న ఎస్.వీరయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 6 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అంగీకరించబోమని గతంలో ఆర్‌ఎస్‌ఎస్ బహిరంగంగా ప్రకటించిదని, ఆర్‌ఎస్‌ఎస్ ముద్దు బిడ్డ బిజెపి అని సిపిఎం సెక్రటేరియట్ మెంబర్ ఎస్.వీరయ్య ఆరోపించారు. బిజెపి రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని, రిజర్వేషన్‌లు లేకుండా చేయాలని చూస్తున్నదని, మత రాజ్యంవైపు పయనిస్తున్నదని, మత రాజకీయాలను వాడు కుంటున్నదని మనుస్మృతిని తిరిగి తీసుకువచ్చి రాచరిక పాలన కోసం ప్రయత్నిస్తున్నదని ధ్వజమెత్తారు.

టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాని న్న కాపాడటం కోసం అన్ని రాజకీయ పార్టీలు బిజెపిని వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి ఏర్పాటైందని, దీనిపై దేశ ప్రజలకు నమ్మకం ఉందని స్పష్టం చేశారు. రెండోవసారి మోడీప్రధాన మంత్రి అయిన తరువాత ఆయనకు ప్రజల్లో ఆదరణ తగ్గిందని, మోడీ అన్ని రంగాలలో గత పదేళ్ల పాలనలో అన్ని రంగాలలో విఫలం చెందారని ప్రజలు దిగిపోమంటున్నారని అందుకే మోడీ రెచ్చిపోయి దేవుడ్ని ముందుపెట్టి ఓట్లు అడుతున్నారని ఆరోపించారు. బిఆర్‌ఎస్ పార్టీకి ఒక్క సిటైన వస్తుందో రాదో నమ్మకం లేదని, బిజెపికి రెండు గాని మూడు వస్తాయని, కాంగ్రెస్ పార్టీ 16 స్థానాల్లో గట్టి పోటినిస్తున్నదని చెప్పారు. భువనగిరి నుంచి సిపిఎం అభ్యర్థి పోటిచేస్తున్నారని, అక్కడ 7 అసెంబ్లీ నియోజక వర్గాల్లో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్ ధర తగ్గినా మన దేశంలో ప్రభుత్వం విపరీతంగా పెంచిందని, అలాగే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, రైతులకు మద్దతు ధర లేదని, 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా మార్చారని, ప్రతి ఏడాది రెండు కోట్లమంది ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని, బ్యాంకులు ముంచినవారికి రుణమాఫీ చేస్తున్నారని, అదానీ, అంబానిలకు అన్ని విధాల ఉపయోగపడుతున్నారని ఎస్.వీరయ్య ఆరోపించారు. బిజెపి బరితెగించి పాలన కొనసాగిస్తున్నదని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ మీట్ ది ప్రెస్‌లో టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌ఆలీ కూడా పాల్గొన్నారు.

# సమాజ సేవకు కంకణబద్ధులైన వ్యక్తి సత్పాల్ మహారాజ్ :

## -కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (మూసాపేట్), మే 6, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక, రాజకీయ కోణాల్లో సమాజ సేవకు సత్పాల్ మహారాజ్ కంకణబద్ధులైన వ్యక్తి అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం కూకట్‌పల్లిలోని ఉత్తరాఖండ్ కేబినెట్ మంత్రి సత్పాల్ మహారాజ్ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తారఖండ్ ప్రభుత్వంలో కీలకమైన శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తూనే, సమాజ జాగృతం కోసం పనిచేస్తున్న మహనీయుడు సత్పాల్ మహారాజ్ అని అన్నారు. మానవ ఉత్థాన్ సేవా సమితి ద్వారా పేదలు, మహిళలు, యువత కోసం చాలా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారని ఇందుకుగానూ తెలంగాణ ప్రజల తరపున వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. మిషన్ ఎడ్యుకేషన్ పేరుతో పేదలు, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు. గతంలో ఈ సంస్థ కార్యక్రమాల్లో తాను పలుమార్లు భాగ స్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. దేశంలో నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయిన తరువాత మౌలిక వసతులకు సంబంధించిన చాలా మార్పులొచ్చాయని, ప్రతి రంగంలోనూ దేశం ప్రగతి సాధిస్తోందన్నారు. 5 శతాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రామమందిర నిర్మాణాన్ని మోడీ సాకారం చేశారాన్నరు.

# కంటోన్మెంట్‌లో బిఆర్‌ఎస్‌దే విజయం

## తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్‌కు కేడర్ లేదు : మల్లారెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 6 ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మేడ్చల్ జిల్లాలో పార్టీలు మారిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లను తానే కాంగ్రెస్ పార్టీలోకి పంపించానని,.వాళ్లంత తన మనుషులేనని.. నా కోవర్టులేనని చెప్పారు. వాళ్లందరు కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ గెలుపు కోసం పనిచేస్తారని కుండబద్దలు కొట్టారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు అకర్షితులై లోక్ సభ, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని మాజీ మంత్రి, మేడ్చెల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణా రావ్, బండారి లక్ష్మారెడ్డి, వివేక్, కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి నివేదితలతో కలిసి కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి, పికెట్, లాల్‌బజార్ పరిసర ప్రాంతాలో ్ల విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో కాంగ్రెస్,బీజేపీలు మా ్యచ్ ఫికి ్సంగ్‌లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నగరంలో మంచినీటి ఎద్దడి, కరెంట్ కోత తీవ్రంగా ఉందన్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఓడు అడిగే హక్కులేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాన్నిపాలించే విధానమే తెలియదన్నారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధిపర్చిన మాజీ సిఎం కెసిర్‌ను, సిఎం రేవంత్ రెడ్డి, ప్రధాని మోడీలు విమర్శించడం సరైంది కాదన్నారు. తెలంగాణలో, కంటోన్మెంట్‌లో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు క్యాడర్ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తిట్లపురాణం బంధు చేసి ప్రజలకు సేవ చేయాలన్నారు.దివంగత ఎమ్మెల్యే సాయన్న ఆత్మకు శాంతి కలుగాలంటే నివేదితను, మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలను బారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

# ఆందోళన తగ్గించే కమలాలు ..

**ఆరెంజి రంగులో** చూడముచ్చటగా ఉంటాయి కదా కమలాపండ్లు. ఇవి ఆరోగ్యపరంగా అద్భుతమనే చెప్పాలి. వీటలో ప్రొటీన్లు, విటమిన్లు, పీచు, ఫోలిక్ యాసిడ్, పొటాషియం, సిట్రిక్ యాసిడ్, క్యాల్షియం ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. ఫ్యాట్ అనేది లేదు. కమలాల్లో విస్తారంగా ఉన్న సి-విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నొప్పి, గాయాలను తగ్గిస్తుంది. వైరస్‌లు దరి చేరకుండా చేస్తుంది. జీర్ణ ప్రక్రియ సవ్యంగా పనిచేస్తుంది. మలబద్ధకం సమస్య తలెత్తదు. కంటి చూపు మెరుగు పడుతుంది. వాంతులు, వికారం, తలనొప్పి తగ్గుతాయి.



రక్తంలో చక్కెర స్థాయి పెరగదు. ఊబకాయం రాదు. ఎనీమియా బారి నుంచి బయటపడొచ్చు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఈ పండ్లు స్ట్రెస్ హార్మోనుల విడుదల కొంతవరకూ అరికడతాయి కనుక ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడొచ్చు అనేక క్యాన్సర్లను నిరోధిస్తాయని ఇటీవలి పరిశోధనల్లో తేలింది. మదుమేహంతో బాధ పడేవారు కూడా కమలాలు తొనొచ్చు. □

# వేసవిలో పిల్లలు జాగ్రత్త...

**సమ్మర్ అంటేనే పిల్లలకు హాలిడే సీజన్. ఎక్కువగా ఆరుబయట ఆడుకోవ డానికే ఇష్టపడుతుంటారు. ఫలితంగా డీ హైడ్రేషన్‌కి గురవుతారు. అలాగని వారిని ఆటలకు దూరం చేయలేం. మరి వారిని ఎండ నుంచి సురక్షితంగా ఉంచడానికికొన్ని చిట్కాలు.**

★ పిల్లలు డీహైడ్రేషన్‌కి గురవ్వడానికి ప్రధాన కారణం వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతలే. దీని వల్ల వాళ్లు కొన్ని వ్యాధుల బారిన పడే ప్రమాదమూ ఉంది. కాబట్టి చల్లగా ఉన్న సమయంలో మాత్రమే అంటే ఉదయం 7 నుంచి 11.30 వరకూ సాయంత్రం 6 తరువాతే బయట ఆడుకోనివ్వాలి.

★ పిల్లలు ఆటలో పడి నీళ్లు సరిగ్గా తాగరు. అందుకే ప్రతి గంటకి నీళ్లు తాగమని గుర్తు చేస్తుంది. కొందరు మామూలుగానే నీటిని తాగ డానికి ఇష్టపడరు. అందుకని వారి కోసం మజ్జిగ, పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు మొదలైన వాటిని అందిస్తుండాలి. వీటిలో ఉండే పోషకాలు శరీరానికి శక్తి నిస్తాయి. మరోపక్క వారి ఆరోగ్యాన్ని కాపాడు తాయి.



★ పిల్లలు ఆడుకోవడానికి బయటకు వెళ్లేటప్పుడు లేతరంగు వస్త్రాలే ధరించేలా చూడండి. అవైతే ఎండవేడిని తక్కువగా గ్రహిస్తాయి. □

# చెలి



**అయినవాళ్లని కోల్పోయిన బాధ వర్ణనాతీతం. ఇక జీవితాంతం తోడుండాల్సిన భాగస్వామి దూరమైతే లోకంలోనే ఒంటరి భావన వచ్చేస్తుంది. వారు లేకుండా బాధ్యతలను మోయడం మరింత భారంగా తోస్తుంది. కానీ వీళ్లలా కాదు.. బాధను పంటిబిగువున అదిమిపెట్టి, తమపై ఆధారపడిన వారి భవిష్యత్తు గురించి ఆలోచించారు. భర్త కలలనే తమవాటిగా భావించి సంస్థలను ముందుకు నడిపారు. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో చోటునీ సంపాదించుకున్నారు. వాళ్లెవరంటే..**

## ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో చోటు ..

**తొలిసారిగా జాబితాలోకి ...** అవుట్ స్టాండింట్ ఆసియన్ బిజినెస్ ఉమన్, ఆంత్రప్రెన్యూర్ ఆఫ్ ద ఇయర్, స్ట్రాటజిక్ లీడర్, కెప్టెన్ ఆఫ్ ఇండస్ట్రీ.. మూడు దశాబ్దాల వ్యాపార ప్రయాణంలో ఇలాంటివెన్నో పురస్కారాలు అందుకున్నారు రేణుక జగ్తియానీ. యూనివర్సిటీ ఆఫ్ ముంబయి నుంచి బిఎ పూర్తిచేసిన ఈమె భర్తతో కలిసి దుబాయికి మకాం మార్చారు. కుటుంబం కోసం ఇరవై ఏళ్లు ఇంటికే పరిమితమయ్యారు. భర్త దుబాయిలో 'ల్యాండ్ మార్క్' పేరుతో పిల్లల దుస్తుల సంస్థను ప్రారంభించి, పెద్ద రిటైల్ సంస్థగా తీర్చిదిద్దారు. కానీ దీన్ని భారత్ సహా ఇతర దేశాలకు విస్తరించడంలో మాత్రం రేణుకదే ప్రధాన పాత్రగా చెబుతారు. కాబట్టే, లాండ్‌మార్క్ 21 దేశాల్లో 2200 స్టోర్లను ప్రారంభించగలిగింది. దుస్తులు, పాదరక్షలు, ఫర్నిషింగ్, బేబీ ఉత్పత్తులతోపాటు ఆతిథ్య రంగాల్లోకి అడుగుపెట్టడంలోనూ ఈమె పాత్ర ఎక్కువే. గతంలో కొన్నేళ్ల ఛైర్‌పర్సన్, సిఇఓ బాధ్యతలు తీసుకుని సంస్థని ముందుకు నడిపారు. గత ఏడాది భర్త మిక్కీ జగ్తియానీ మరణం తర్వాత తిరిగి పగ్గాలు అందుకున్నారు. తన ముగ్గురు పిల్లలు డైరెక్టర్లుగా ఈమె ఛైర్‌పర్సన్‌గా సంస్థను పరుగులు పెట్టిస్తున్నారు. భర్త వాటా కూడా చేరడంతో ఆమె సంపద అమాంతం పెరిగి, 4,8 బిలియన్లకు చేరింది. అలా ఈ ఏడాది తొలిసారిగా ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలోకి ఎక్కారామె. 70 ఏళ్ల రేణుక హాల్ ఆఫ్ ఫేమ్‌లోనూ చోటు దక్కించుకున్నారు. 50 వేల మంది ఉద్యోగులు గల ఈ సంస్థను సమర్థంగా నడిపిస్తూనే మరింత విస్తరించే పనిలో ఆమెకు ఉత్తమ కార్పొరేట్ స్ట్రాటజిస్ట్‌గా పేరు.

**అక్కణ్నుంచి ఏకైక మహిళ ....** 2021లో భర్త ఎంజీ జార్జ్ ముత్తూట్ మరణం.. సారా జార్జ్‌కి దెబ్బ లాంటిదే! గతంలోనే ఆవిడ ఒక కొడుకుని కోల్పోయారు. దాన్నుంచి బయటపడటానికి చాలా ఏళ్లే పట్టిందావిడకు. భర్త మరణంతో ఆయన వాటా సారాకి వచ్చింది. అలా బిలియనీర్ అయ్యారామె. అలాగని ఆమె పాత్రే లేదనుకుంటే పొరపాటే. ముత్తూట్ గ్రూప్‌లో మొదట్నుంచీ డైరెక్టర్ ఆమె. కానీ దృష్టంతా విద్యారంగంపై పెట్టారు. స్వస్థలం కేరళ కానీ దిల్లీలో స్థిరపడ్డారు. అక్కడ సెయింట్ జార్జ్ స్కూల్, కొడుకు జ్ఞాపకార్థంగా ప్రారంభించిన పాల్ జార్జ్ గ్లోబల్ స్కూళ్లను సమర్థంగా నడపడమే కాదు. దేశంలోని ప్రముఖ స్కూళ్లలో ఒకటిగా నిలిపారు. యూనివర్సిటీ ఆఫ్ కేరళ నుంచి సైన్స్‌లో మాస్టర్స్ చేసిన సారాకి ఈ రంగంలో నాలుగు దశాబ్దాలకుపైగా అనుభవముంది. భర్త అకస్మాత్తుగా మరణించడంతో మిగతా ఇద్దరు కొడుకులతో కలిసి కంపెనీ బాధ్యతలు చేపట్టారు. 4700 బ్రాంచీలు, రోజుకు రెండు లక్షలమంది కస్టమర్లతో లావాదేవీలు.. తమను నమ్ముకున్న ఎంతోమంది ఉద్యోగుల భవిష్యత్తు కోసం బాధను దిగమింగుకుని ధైర్యంగా నిలబడ్డారు. పక్కా నిర్ణయాలు తీసుకోవడంలో ఎంత దృఢంగా ఉంటారో.. సలహాలూ సూచనలూ స్వీకరించడంలోనూ అంతే ముందుంటారు అంటారామెతో కలిసి పనిచేసినవారు. అదే తత్వంతో మూడేళ్లలో 'ముత్తూట్' లాభాలు 21 శాతం పెరిగేలా చేశారు. 1.6 బిలియన్ల సంపదతో ప్రపంచ కుబేరుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. అన్నట్టూ కేరళ నుంచి ఏకైక మహిళా బిలియనీర్ 63 ఏళ్ల సారా జార్జ్ ముత్తూట్. □



# ఐస్ క్యూబ్స్ తేలిగ్గా !



ఎండ పెరుగుతోంది. అంటే ఇంట్లోని ఫ్రిజ్‌లకి పని పెరుగుతుంది. జ్యూసుల కోసం, చల్లని నీళ్లకోసం ఇంతవరకూ పక్కన పెట్టేసిన ఐస్‌ట్రేల దుమ్ము దులుపుతాం. అయితే వీటితో ఓ చిక్కుంది. వాటిలో నీళ్లుపోసి అవి బలగకుండా జాగ్రత్తగా పెట్టుకోవాలి. తిరిగి ఆ ఐస్‌క్యూబ్స్‌ని తీసేటప్పుడు కూడా ఇబ్బందే. ఒక్కో క్యూబ్‌నీ సేకరించాలి. ఈ ఐస్‌జీనీతో మీకా బాధపలేదు. చూడ్డానికి గుండ్రని డబ్బాలా ఉండే ఈ జీనీలో నీళ్లు నింపడం తేలిక. క్యూబ్స్ కావాల్సి వచ్చినప్పుడు కొద్దిగా షేక్ చేస్తే చాలు. అందులోని క్యూబ్స్ పేరుకుంటాయి. అవసరమైన వాటిని తీసుకోవచ్చు. లేదంటే జ్యూస్ బాటిళ్లను అందులో ఉంచినా చల్లబడతాయి. □

# నిండు నూరేళ్లు

జీవించి.. చావు, మరణం లాంటి పదాలు వింటేనే మనకు దడపుడుతుంది. మృత్యువు నుంచి అమృతత్వానికి నడవాలంటుంది బృహదారణ్యక ఉపనిషత్తు. యముడి గురించి రుగ్వేదంలో 'ఓ యమధర్మరాజా! నీ త్యాగంతో మాకు జ్ఞానోదయం కలిగించావు. సూర్యుడి పుత్రుడివైన నువ్వు మృత్యువును సైతం ఎదిరించి, ఉన్నత స్థానం అలంకరించావు. నువ్వే మార్గదర్శివి అనడం చూస్తాం. శరీరాన్ని త్యాగం చేసి మృత్యుంజయుడయ్యాడు యుముడు. పితృదేవతలు యమలోకంలోనే ఉంటారు. ఒక సందర్భంలో అమృతత్వం సాధించేలా దీవించమని చాణ్యుడి సంతతికి చెందిన ఇరింబతి మహర్షి కోరాడు. మానవ మాత్రులైన మనకు అది సాధనయం కాదు కనుక.. ధర్మన్ని అనుసరించి జీవనమ్ముక్తి సాధించాలి. అదే పరమార్థ సాధన. ధర్మాత్ములను ధర్మమే రక్షిస్తుంది. ధర్మరాజుకు తోడుగా స్వర్గానికి వెళ్లింది ధర్మమే. సాధన అంటే ప్రయత్నం. అభ్యాస యోగం. నేను పరబ్రహ్మ స్వరూపాన్ని.. ఓంకారం నా నిజరూపం అని మనసులో భావిస్తూ ధ్యానిస్తే.. లోపలున్న దైవత్వం మేల్కొంటుందని పెద్దలు చెబుతారు. అదే మృత్యువును జయించే మార్గం అంటుంది వేద సూక్తం. భూలోకం అన్ని లోకాల కన్నా మిన్న అని పేర్కొంది అధర్వ వేదం. భూమాత గొప్పతనాన్ని వివరించింది భూమి సూక్తం. అందువల్ల సత్యం, ధర్మం, తపం, దీక్ష, యజ్ఞం ఈ దివ్యకర్మలు ఆచరిస్తూ నిండు నూరేళ్లు జీవించి.. జీవితాన్ని సార్థకం చేసుకోవడమే మన కర్తవ్యం. □




# జుట్టుకు జామాకు !

ఈమధ్య కాలంలో చాలామందిలో కామన్‌గా కనిపిస్తోన్న సమస్య జుట్టు రాలడం. విపరీతమైన ఒత్తిడి, పోషకాహార లోపం, కాలుష్యం ప్రభావం.. ఇందుకు కారణమవుతున్నాయి. అయితే జామాకుతో ఈ సమస్య చెక్ పెట్టచ్చంటున్నారు నిపుణులు. జామాకుల్లో ఉన్న ఔషధ గుణాలు జుట్టు రాలడాన్ని అరికట్టి ఒత్తుగా పెరిగేలా చేస్తాయంటున్నారు. జామాకుల్లో విటమిన్ 'సి' ఉంటుంది. ఇది శరీరంలో కొలాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఫలితంగా జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరుగుతుంది. ఈ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు సైతం ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌ని శరీరం నుంచి బయటకు పంపించి వెంట్రుకలు డ్యామేజ్ కాకుండా కాపాడతాయి. అలాగే జామాకుల్లో ఉండే లైకోపీన్ హానికారక అతి నీలలోహిత కిరనాల నుంచి జుట్టుని సంరక్షిస్తుంది.



**సిల్కీ హెయిర్ కోసం..** గిన్నెలో లీటరు నీటిని పోసి వేడి చేయాలి. దీనిలో శుభ్రం చేసిన జాకులు వేసి 20 నిమిషాల పాటు మరిగించాలి. దీనినన చల్లారనిచ్చి మరో గిన్నెలోకి వడకట్టుకోవాలి. ఈ మిశ్రమం హెయిర్ కండిషనర్‌గా పనిచేస్తుంది. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత జుట్టు బాగా ఆరనివ్వాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని కుదురుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేయాలి. అలాగే కుదుళ్లకు పట్టేలా పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఇలా రెండు గంటలు ఉంచుకొని తర్వాత గోరువెచ్చని నీటితో జుట్టును కడిగేస్తే సరి. కురులు మృదువుగా సిల్కీగా మారతాయి.

**.చుండ్రుకు చెక్ ....** ఒత్తిడి, కాలుష్యం కారణంగా చాలామంది ఎదుర్కొంటోన్న సమస్య చుండ్రు. దీనివల్ల దురదతో పాటు వెంట్రుకలు బాగా రాలిపోతుంటాయి. జామాకులతో తయారుచేసుకున్న హెయిర్ ప్యాక్ ఈ విషయంలో మంచి ఫలితాన్నిస్తుంది. జామాకులను బాగా ఎండబెట్టి పొడి చేసుకోవాలి. దీనిలో కొద్దిగా నీటిని కలిపి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి పావుగంట అరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే చుండ్రు సమస్య తగ్గుతుంది. □






# సికింద్రాబాద్ పార్లమెంట్ బాద్‌షా ఎవరు?

-రెండవసారి గెలుపుకోసం కిషన్‌రెడ్డి విశ్వప్రయత్నాలు
-ఆరు గ్యారెంటీలపైనే దానం ఆశలు
-కాంగ్రెస్ ప్రభుత్వంపై, కేంద్రంలో బిజెపి పట్ల ప్రజల్లో వ్యతిరేకతపై పద్మారావుగౌడ్ ఫోకస్

(చిక్కడపల్లి,ప్రభాతవార్త)
రాష్ట్రంలో పార్లమెంట్‌కు జరిగే ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. మరోసారి పాగా వేసి రెండవసారి గెలిచి తన సత్తా చాటుకోవాలని కేంద్ర మంత్రి, ప్రస్తుత ఎంపి జి.కిషన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అనూహ్యరీతిలో ప్రస్తుతం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను బరిలోకి దింపగా, సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న పద్మారావుగౌడ్ బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి తన అభ్యర్థిత్వాన్ని పరీక్షించుకునే ప్రయత్నంలో ఉన్నారు. 2019లో సికింద్రాబాద్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో 9 లక్షల 15 వేల 263 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో బిజెపి అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి 3 లక్షల 84 వేల 780 ఓట్లు రాగా, బిఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుమారుడు తలసాని సాయికిరణ్ యాదవ్‌కు 3 లక్షల 22 వేల 666 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థిగా రెండుసార్లు పోటీ చేసి గెలిచిన ఎం.అంజన్‌కుమార్‌యాదవ్‌కు లక్ష 73 వేల 229 ఓట్లు వచ్చాయి. కిషన్‌రెడ్డికి 62 వేల 114 ఓట్ల మెజారిటీ లభించింది. కాగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ముషీరాబాద్, అంబర్‌పేట, ఖైరతాబాద్, జుబ్లీహిల్స్, సనత్‌నగర్, నాంపల్లి, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. డిసెంబరులో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థులు ముఠాగోపాల్ ముషీరాబాద్‌లో, కాలేరు వెంకటేశ్ అంబర్‌పేట్‌లో, దానం నాగేందర్ ఖైరతాబాద్‌లో, మాగంటి గోపినాథ్ జుబ్లీహిల్స్, సనత్‌నగర్‌లో తలసాని శ్రీనివాస్‌యాదవ్, సికింద్రాబాద్‌లో పద్మారావు గౌడ్ గెలుపొందగా నాంపల్లిలో ఎంఐఎం అభ్యర్థి మహ్మద్ మాజీద్ హుస్సేన్ విజయం సాధించి తన సత్తా చాటుకున్నారు. కాగా ప్రస్తుతం బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందిన దానం నాగేందర్ అనూహ్యంగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీలోచేరి సికింద్రాబాద్ పార్లమెంట్ ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి 1957నుంచి ఇప్పటి వరకు జరిగిన ఫలితాలను ఒకసారి పరిశీలిస్తే 11 సార్లు అంటే 1957,1962, 1967, 1979, 1980, 1984, 1987, 1989, 1996, 2004, 2009 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. తెలంగాణ ప్రజా సమితి నుంచి పోటీచేసిన ఎం.ఎం.హాషీం 1971, 1977 రెండు సార్లు గెలుపొందారు. 1991, 1998, 1999, 2014లో బిజెపి అభ్యర్థి బండారు దత్తాత్రేయ గెలుపొందారు.
2019లో జరిగిన ఎన్నికల్లో బండారు దత్తాత్రేయకు గవర్నర్ గిరి దక్కడంతో ఆయన స్థానంలో జి.కిషన్‌రెడ్డికి టికెట్ వరించడం అనంతరం జరిగిన పరిణామాల్లో నరేంద్ర మోదీ కేబినెట్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా, అనంతరం జరిగిన మంత్రివర్గ విస్తరణలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య, రాష్ట్రాల వ్యవహారాల మంత్రిగా (కేబినెట్ హోదా) బాధ్యతలను చేపట్టారు. మొత్తంగాచూస్తే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటర్లు 11సార్లు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించగా, రెండు సార్లు తెలంగాణ ప్రజాసమితి అభ్యర్థులను గెలిపించారు. బిజెపి అభ్యర్థులను ఐదు సార్లు గెలిపించారు. కాగా భారతీయ జనతా పార్టీ 2014 నుంచి కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న సికింద్రాబాద్ పార్లమెంట్‌లో పాగా వేస్తూ వస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే ఆధారపడి ముందు నుంచి ప్రచారంలో ముందున్న ప్రస్తుతం బిజెపి అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి అందరికంటే ముందుగానే ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతూ ఓటర్లను కలుస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలను ఏ విధంగా ప్రభుత్వం విస్మరించింది. ప్రజలకు ఏ విధంగా వివిధ అంశాలపై అన్యాయానికి గురిచేసింది. వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. మరో వైపు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న దానం నాగేందర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంతాతానై సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో రోడ్‌షోలను నిర్వహించారు. తను పోటీచేసిన ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి అత్యధిక మెజారిటీ తెచ్చుకోవడంతో మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బిఆర్‌ఎస్, బిజెపిలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం, కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ, మాజీ సిఎం కెసిఆర్ ఇద్దరు ఒక్కటేనని, బిఆర్‌ఎస్‌కు ఓటు వేసినా అది పరోక్షంగా బిజెపికే లాభం చేకూరుతుందని, ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఓబీసీ రిజర్వేషన్‌లు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే తొలగిస్తుందనే అంశాన్ని ప్రధానంగా ప్రజలకు వివరించేందుకు తీవ్రంగా ప్రయత్నాలుచేస్తున్నారు. ఇక బిఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ మొదటగా తను పోటీ చేయనని చెప్పడం, తిరిగి కెసిఆర్ ఆదేశాలతో రంగంలోకి దిగి ఇరు పార్టీలకు తీసిపోని విధంగా ప్రచారంలో ముందుకు సాగుతు న్నారు. మాస్ లీడర్‌గా పేరున్న పద్మారావుగౌడ్ కు తను పోటీ చేస్తున్న సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంతో పాటు ముషీరాబాద్, అంబర్‌పేట, ఖైరతాబాద్, జుబ్లీహిల్స్, సనత్‌నగర్, నాంపల్లిలో మంచి పట్టు ఉంది. కాగా ఈ సారి ముస్లిం ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపితే ఆ పార్టీ అభ్యర్థి గెలిచే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.



# సర్వేలపైనే అభ్యర్థులు, పార్టీల దృష్టి

(ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్)
ఈ సారి ఎన్నికల్లో పార్టీలు, అభ్యర్థులు సర్వేలపైనే ఆధారపడుతున్నారు. స్వంతంగా నియమించుకున్న సిబ్బంది సహకారంతో సర్వేలు చేసి నివేదికలు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే కొన్ని పార్టీలు వ్యూహకర్తలను నియమించుకుని పార్టీ విజయానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యూహకర్తలు ఇచ్చిన నివేదికల్పై ఆధారపడి అభ్యర్థుల ఎంపిక కూడా చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రకటనకు రెండు నెలల ముందే ఈ నివేదిక ఆధారంగా అభ్యర్థుల మార్పులు చేసుకుంటూ వచ్చారు. ఏడెనిమిది దశల్లో అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. టికెట్‌రాని వారిని పార్టీ పిలిపించుకుని పరిస్థితి వివరించారు. స్థానికంగా వ్యతిరేక ఉందని సర్వేలో తేలింది కాబట్టి ఈసారి టికెట్ ఇవ్వలేకపోతున్నామని స్పష్టం చేశారు. టికెట్ రాకపోయినా పార్టీలోనే, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వంలోనో పదవిని కట్టబెడతామని హామీలు కూడా ఇచ్చారు. దాదాపుగా ఇదే పరిస్థితి అన్ని పార్టీలో ఉంది. తెలంగాణలో కూడా సర్వేలు కీలకంగా మారాయి. మ్యానిఫెస్టో తయారీ నుంచి అభ్యర్థుల ఎంపిక వరకు సర్వేల మీదనే ఆధారపడ్డారు. ఏ పార్టీకి ఆ పార్టీ స్వయంగా సర్వేలు జరుపుకున్నారు. తమకు ఎక్కడ వ్యతిరేకత ఉందో ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులను మార్చడం వంటి చర్యలు తీసుకున్నారు. దీనితో ఈసారి పెద్ద సంఖ్యలో పార్టీ ఫిరాయింపులు జరిగాయి. తమకు టికెట్ రావడం లేదని ముందే సంకేతాలు అందడంతో ప్రత్యర్థి పార్టీలను అశ్రయించి టికెట్లు పొందారు. అనేక దశల్లో పార్టీలు సర్వేలు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియకు సుమారు ఆరేడు నెలల ముందు నుంచే సర్వేలు నిర్వహించి నివేదికలు తెప్పించుకున్నారు. ఈ సర్వేలు కూడా ప్రతి నెలకు ఒకసారి నిర్వహించారు. ఎన్నికలు దగ్గర పడటంతో వారం రోజులకు ఒకసారి నివేదికలు తెప్పించుకుంటున్నారు. పార్టీ అగ్రనేతల ప్రచారాలు కూడా ఈ సర్వేలకు లోబడే కొనసాగుతున్నాయి. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి గట్టి పోటీ ఇస్తున్నట్లు సర్వేలో తేలడంతో అగ్రనేతలు ఆయా నియోజకవర్గాలు. ప్రాంతాలపై దృష్టి సారించారు. ఇక అభ్యర్థులు కూడా ఎవరికి వారు సర్వేలు నిర్వహించుకున్నారు. తమకు ఏ ప్రాంతంలో ఓట్లు తక్కువగా వస్తున్నాయో ఈ సర్వేల ద్వారా తెలుసుకున్నారు. అదేవిధంగా కులాలు, మతాలు, వర్గాల వారీగా కూడా నివేదికలు తయారు చేశారు. ఏదైనా కులం తమకు వ్యతిరేకంగా ఉందని తేలడంతో ఆయా సంఘాల నేతలతో సంప్రదింపులు జరిపి తమకు అనుకూలంగా ప్రకటనలు చేయాలని, ప్రెస్ మీట్లు, ప్రెస్ నోట్లు ద్వారా ఆయా కులాల మద్దతు తమ పార్టీకే ఉన్నట్లు ప్రచారం చేసేలా చర్యలు తీసుకున్నారు. వివిధ పత్రికలు కూడా అంతర్గతంగా సర్వేలు నిర్వహించారు. ప్రధానంగా పార్టీల అధినేతల ఆద్వర్యంలో ప్రచురితమైన పత్రికలు ఎక్కువగా సర్వేలు నిర్వహించారు. రిపోర్టింగ్ నెట్వర్క్ సిబ్బంది ఉపయోగించి సర్వేలు నిర్వహించారు. ఏ పార్టీ



అభ్యర్థి గెలుస్తాడని గుర్తించడంతో పాటు ఫలానా అభ్యర్థి పరాజయానికి కారణాలు కూడా తెలుసుకునే ప్రయత్నాలు జరిగాయి. సర్వేలు తమకు అనుకూలంగా వచ్చిన పార్టీలు. అభ్యర్థులు ఉత్సాహంతో ఉన్నారు. డబ్బు కూడా పెద్దగా బయటకు తీయడం లేదు. ప్రత్యర్థితో పోటాపోటీ అధికంగా ఉన్నప్పుడు ప్రచారాన్ని ఉధృతం చేయడంతో పాటు డబ్బు ఖర్చుకు కూడా వెనుకాడటం లేదు. ఇక విజయావకాశాలు తక్కువగా ఉన్నట్లు సర్వేలో తేలితే ఆయా అభ్యర్థులు డబ్బును ఖర్చు చేయడం లేదు. మొత్తం మీద ఈ సారి పార్టీల నేతలు, అభ్యర్థులు స్వంత సర్వేలపైనే ఎక్కువగా ఆధారపడ్డారు.

# కుప్పంలో విజయం ఎవరిని వరించునో!

( కుప్పం -ప్రభాతవార్త )
రాష్ట్రంలోనే చిట్ట చివరి నియోజకవర్గమైన కుప్పం నియోజకవర్గం రాజకీయ పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నియోజకవర్గం గత ముప్పై ఐదేళ్లుగా తెలుగుదేశంపార్టీకి కంచుకోటలానిలుస్తూ వస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇప్పటివరకు ఈనియోజకవర్గంనుంచి 1989నుంచి వరుసగా ఏడు సార్లు గెలిచి ఎనిమిదోసారి మరోమారుబరిలోదిగారు. మరోవైపు ఎమ్మెల్సీ, చిత్తూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు కృష్ణరాఘవజయేంద్ర భరత్ కుప్పంలో తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. కుప్పంలో బోణీకొట్టాలని ఎన్నికల సమరానికి సిద్ధమయ్యారు.



**కమ్యూనిస్టులు..తెదేపాకు కంచుకోట కుప్పం**
మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో కుప్పం నియోజకవర్గం కొనసాగిన సమయంలో నార్త్ ఆర్కాట్ జిల్లాలో ఉన్న ప్రస్తుతం కుప్పంగా పిలవబడే కంగుంది కుప్పం తొలినాళ్లలో కమ్యూనిస్టులకు,ఆపై తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారింది. కుప్పంనుంచి 1952లో తొలిసారి శాసనసభ సభ్యులుగా కాంగ్రెస్‌నుంచి డి.రామ బ్రహ్మం ఎన్నికయ్యారు.అనంతరం జరిగిన ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరపున ఎపి వజ్రవేలు శెట్టి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో రామబ్రహ్మం 2677 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1962లో జరిగిన ఎన్నికల్లో సిపిఐఅభ్యర్థి వజ్రవేలుశెట్టిఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1967లో కుప్పంనియోజకవర్గ ప్రజలుఏకంగా స్వతంత్ర అభ్యర్థిని గెలిపించి అందర్నీ ఆశ్చర్య చకితులను చేశారు. ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన డి.వెంకటేశం అప్పట్లో స్వతంత్ర్యఅభ్యర్థిగా తనఎన్నికల చిహ్నంగా సైకిల్‌గుర్తును ఎన్నుకుని విజయబావుటా ఎగురవేశారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థిగా రామ బ్రహ్మం, స్వతంత్ర అభ్యర్థిగా ఆర్‌వి మునస్వామి, సిపిఐ అభ్యర్థిగా వజ్రవేలు శెట్టి బరిలోదిగారు. 1972లో జరిగినఎన్నికల్లో మరో మారు డి.వెంకటేశం కాంగ్రెస్‌అభ్యర్థి రామస్వామిపై 8995 ఓట్లతో విజయం సాధించారు. 1978లో దేశమంతా జనతాపార్టీ ప్రభంజనం వీచినా కుప్పంలో ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా బిఆర్ దొరస్వామినాయుడు పోటీ చేసి దాదాపు 10వేలఓట్ల మెజార్టీతో గెలిచారు. 1982లో సినీరంగంలో జగద్విఖ్యాత తారగా ఎదిగిన దివంగత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ ప్రాభవం కుప్పం నియోజకవర్గానికి పాకింది. 1983 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నందిగం రంగస్వామి నాయుడు పోటీ చేయగా కాంగ్రెస్ తరపున బిఆర్ దొరస్వామి నాయుడు బరిలో దిగారు. ఈఎన్నికల్లో రంగస్వామి నాయుడు 13993ఓట్లతో గెలిచారు. అనంతరం 1985లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో సైతం రంగస్వామి నాయుడుకే విజయం వరించింది.
1989 ఎన్నికల్లో ప్రస్తుత జాతీయ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తొలి సారి కుప్పం నియోజకవర్గం నుంచి బరిలోనిలిచారు. ఆఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ అభ్యర్థి బిఆర్‌దొరస్వామి నాయుడుపై 6918ఓట్లతో విజయం సాధించారు. 1994లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆర్. గోపీనాథ్‌పై చంద్రబాబు 56588 ఓట్ల మెజార్టీ, 1999లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.సుబ్రమణ్యం రెడ్డిపై 65569 ఓట్లు, 2004లో జరిగిన ఎన్నికల్లో మరలా కాంగ్రెస్ అభ్యర్థి సుబ్రమణ్యంరెడ్డిపై 59520 ఓట్లు, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సుబ్రమణ్యంరెడ్డిపై 46065 ఓట్లమెజార్టీతో విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో వైకాపాఅభ్యర్థి డా॥చంద్రమౌళిపై 46వేలఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2019ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి డా॥ చంద్రమౌళిపై 30309ఓట్లతో చంద్రబాబు గెలిచారు.
**ప్రధాన పోటీ తెదేపా.. వైఎస్సార్సీల మధ్యే :** కుప్పం నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలు గుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ ప్రధానంగా నెలకొంది. తెదేపాకు ఎన్డీయే కూటమి భాగస్వాములు అయిన బిజెపి, జనసేన, మహాజన సోషలిస్ట్ పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ, విడుదలై చిరుతగళ్ కచ్చి (విసికె),బహుజన సమాజ్‌పార్టీ, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియాతో పాటు స్వతంత్రులు మొత్తం 13మంది బరిలో ఉన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్సీ అభ్యర్థి భరత్‌ల మధ్య తొలిసారి పోటీ నెలకొంది.
**తాజా స్థితిగతులు :** కుప్పం నియోజకవర్గంలో తాజా రాజకీయాలు రసకందాయంగా మారాయి. కుప్పంలో ఈసారి లక్ష ఓట్ల మెజార్టీతో విజయం సాధించాలని ఇప్పటికే తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పార్టీశ్రేణులను సన్నద్ధంచేశారు.ఎమ్మెల్సీ డా॥కంచర్ల శ్రీకాంత్ కుప్పంలో చంద్రబాబు మెజార్టీ బాధ్యతలను తన భుజాలపై ఎత్తుకున్నారు. మరో పక్క ఐదేళ్ల పాలనలో వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని, కుప్పంలో తాను విజయం సాధిస్తానని ఎమ్మెల్సీ భరత్ పేర్కొంటున్నారు. 2021లో జరిగిన పంచాయతీ, పరిషత్, కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో కుప్పం గడ్డపై వైఎస్సార్సీ జెండా నాటుతామని భరత్ పేర్కొంటున్నారు. అయితే కుప్పం తెలుగుదేశం పార్టీకి ఎప్పటికైనా కంచుకోటేనని, స్థానిక నేతలపై గతంలో ఉన్న అసంతృప్తి కార్యకర్తల్లో తొలగిపోయిందని,ఈ ఎన్నికల ఫలితాలతో మరలా కుప్పంలో తెదేపాకు పూర్వవైభవం ఖాయమని చంద్రబాబునాయుడు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ఆ పార్టీశ్రేణులు ప్రజల్లో తీసుకెళ్తుండగా, వైఎస్సార్సీ నేతలు కుప్పంలో ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల్లో కలిగించిన లబ్ధిని వివరించి మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని పేర్కొంటూ ప్రజల్లో వెళ్తున్నారు. కాగా కుప్పం నియోజకవర్గంలో అత్యధిక శాతం మంది బిసి ఓటర్లు ఉండడం విశేషం. ఈ నేపథ్యంలో ఇరు పార్టీలు బిసి ఓట్లను రాబట్టేందుకు కృషి చేస్తున్నాయి. కుప్పంలో బలమైన సామాజిక వర్గాలైన వన్నియ కుల క్షత్రియ, ఎస్సీలు, కురబ, మైనార్టీలు, గాండ్ల, బలిజ ఓటర్లను ఆకర్షించే యత్నాల్లో ఉన్నారు.



# వైపాలెం ముక్కోణం పోటీలో విజేత ఎవరు?

(ప్రభాతవార్త / యర్రగొండపాలెం)
ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజక వర్గం నుండి తెలుగు దేశం,వైకాపా,కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల బరిలో నిలిచాయి. తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గూడూరిఎరిక్షన్‌బాబు, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బూదాల అజితరావులు యర్రగొండపాలెం నియోజకవర్గంనుండి ఈ ఎన్నికల్లో తల పడుతున్నారు. అయితే గెలుపుపై మాత్రం అభ్యర్థులుఎవరి ధీమాలో వారు ఉన్నారు.





పరువు నిలుపుకునేందుకు ఒకరు..? పట్టు సాధించేందుకు మరొకరు..? ఒక్క సారైనా గెలుస్తానని వీరిలో ఇంకొకరు..? ఒకరిని మించి ఒకరు ప్రచారాలు చేస్తుండడంతో యర్రగొండపాలెం నియోజకవర్గంలోఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి.
వైకాపా నేతలు మాత్రం యర్రగొండపాలెం నియోజకవర్గం వైసిపిఅడ్డా అనిమరో పులివెందు కాపా అడ్డకాదు టిడిపిగడ్డగా మార్చానని ప్రజలు టిడిపివైపే ఉన్నారని భారీ మెజార్టీతో గెలిచి టిడిపి జెండా ఎగుర వేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ధీమావ్యక్తం చేస్తున్నారు. అదే క్రమంలో నేను యర్రగొండపాలెం నుండి రెండుసార్లు పోటీచేసి ఓడిపోయానని ఈసారి నన్నేగెలిపిస్తారని కాంగ్రెస్‌ఎమ్మెల్యేఅభ్యర్థి బూదాలఅజితరావు దీమాతో ఉన్నారు. జగనన్న ఐదేళ్ల పాలనలో అమలుపరిచిన సంక్షేమ పథకాలను చూసి జనము ఓట్లేస్తారన్న నమ్మకముతో వైకాపా ఉంటే, కాదు ఈ ఐదేళ్ల పాలనలో పేదలకు బ్యాంకు రుణాలులేవు, భూములు ఇచ్చింది లేదు, గ్రామాలలో సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించింది లేదు.కేవలం గ్లోబల్‌ప్రచారం తప్ప అభివృద్ధిలేక వైకాపా పాలనలో ప్రజలు నరకం చూసారని, కనుక ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత టిడిపిని గెలిపిస్తుందని టిడిపి, బిజెపి,జనసేన నేతలు దూసుకెళ్తున్నారు. దీంతో యర్రగొండపాలెం రాజకీయం రసకందాయములో పడింది. యర్రగొండపాలెం నియోజకవర్గంలోప్రధానమైనది వెలుగొండ ప్రాజెక్టు.2018లో ప్రతిపక్షనేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మెహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే వెలుగొండప్రాజెక్టు పూర్తిచేసి సాగు త్రాగునీరు అందిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాడు. అప్పటి నుండి ఈ ఐదేళ్ల పరిపాలనసాగించిన జగన్ ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును ఏటికేడు వాయిదాలు వేసుకుంటూ ఐదేళ్లు పూర్తి చేసుకుని ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేముందు పూర్తికాకుండానే వెలుగొండ ప్రాజెక్టు పూర్తయినట్లు పైలాన్ ప్రారంభించి వెళ్లడం జగన్ ప్రభుత్వం పట్ల ఈ ప్రాంత రైతాంగము ప్రజలు కళ్ల ముందు జరిగిన మోసానికి నివ్వెర పోయి జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని యర్రగొండపాలెం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రజల్లో బాగా చైతన్యం తెచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి తాను రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయానని, ఈ సారి ప్రజలు తనపట్ల సానుభూతి సూపి తప్పకుండా గెలిపిస్తారని ఆశా భావము వ్యక్తం చేస్తున్నారు. యర్రగొండపాలెం ఎన్నికల్లో ఎవరు గెలిచిన తొలి గెలుపు అవుతుంది. తొలిసారి ఎమ్మెల్యే అవుతారు. గూడూరి ఎరిక్షన్‌బాబు రాజకీయ అనుభవంతో తనదైన ప్రత్యేక శైలిలో అందర్నీ కలుపుకొని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంతోపాటు గెలుపు సాంకేతికాలు ఉన్నాయని ప్రజల్లో చర్చ జరుగుతుంది. తాటిపర్తి చంద్రశేఖర్ యర్రగొండపాలెంకి మూడు నెలల పరిచయమే కావడంతో పార్టీ క్యాడర్‌పై నమ్మకంతో ఉన్నాడు. వచ్చిన వెంటనే యర్రగొండ పాలెంలో చిన్న చిన్న రోడ్లు,త్రాగునీటి బోర్లు వేయటం వంటి పనులు చేయడంతో వైకాపా ప్రభుత్వంలోని నిర్లక్ష్యం తాటిపర్తి చంద్రశేఖర్ ఎత్తిచూపినట్లయింది.



# నరసాపురం బరిలో హోరాహోరీ

(ప్రభాతవార్త నరసాపురం)
నరసాపురం లోక్‌సభ బరిలో ప్రధాన పోటీ బిజెపి(కూటమి), వైసిపిల మధ్య నెలకొంది.ఈ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేకత కలదు.నదులు, సముద్రం, భారీ ఉప్పుటేర్లు, మేజర్ డ్రెయిన్లతో పాటు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు ఉద్దండులైన పరిశోధకులు, మీసాలు మెలెసే ప్రముఖ రాజకీయవేత్తలు ఉన్నారు. పశ్చిమ డెల్టాగా వరి మాగాణికి అంతార్జాతీయంగా పేరుపొందిన ఆక్వా,లేసు రంగాలకు ఈ నేల తలమానికం,డబ్బుకు డబ్బు పేరుకు పేరు ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో కనబడుతుంది.ఆధ్యాత్మికంగా రెండు పంచారామ క్షేత్రాలు ఈ నైసర్గికంలోనే నెలకొన్నాయి.ప్రపంచ సముద్రాలలో ఒకటైన బంగాళఖాతం ఈ పార్లమెంట్‌కు దక్షిణ సరిహద్దుగా వుంది దీంతో సముద్రఉత్పత్తులకు లోటేలేదు.ఆంధ్రాలోనే పేరు పొందిన కనకాయలంక తమలపాకులు ఈ నేల మీదవే,ఇక్కడ పులసలకు,గాజురొయ్యలకు, పందుగొప్పకు గొప్ప పేరుంది.ఉద్దండులైన కమ్యూనిస్టులు,కాకలుతీరిన సమరయోధులకు ఈ గడ్డ పుట్టినిల్లు. నరసాపురం పార్లమెంట్‌కు తొలి పార్లమెంటేరియన్‌గా సిపిఐకి చెందిన ఉద్దరాజు రామం 1957 లో శ్రీకారం చుట్టారు. సెకండ్ బార్డోలిగా పేరు పొందిన భీమవరం కొత్తగా రూపుదిద్దుకున్న పశ్చిమ గోదావరి జిల్లాకు కేంద్రం. ప్రస్తుత ప్రభుత్వం జిల్లా కేంద్రాన్ని మార్చగలిగింది గానీ రాజ్యాంగం రీత్యా పేరు పొందిన నరసాపురం అనే పేరును కదపలేకపోయింది.రాకెట్ ఇంధనాన్ని అందించే తణుకు, ఉల్లిపాయలు అపరాలకువాణిజ్య కేంద్రంగా పేరుపొందిన తాడేపల్లి గుడెం, క్షీరారామలింగేశ్వర స్వామి కొలువైనపాలకొల్లు,సముద్రతీర కేంద్రం, లేసులకు పుట్టినిల్లు,మూడువందల సంవత్సరాల విశేష చరిత్ర గల ఎంబెర్‌మన్నార్ స్వామి ఆలయం గల నరసాపురం,విప్లవ వీరుడు అల్లూరి పురిటిగడ్డ మోగల్లు,టిటిడి ఛైర్మన్లుగా పనిచేసిన రామచంద్ర రాజు, బాపిరాజుల కేర్‌ఆఫ్ ఉండి నియోజకవర్గం ఈ లోక్‌సభ లోనివే.సైకిల్‌తో జతకట్టినప్పుడల్లా కమలం ఈ నియోజకవర్గంలో వికసించింది.2019 ఎన్నికల్లో వారి మధ్య వైరమే త్రిబుల్‌ఆర్‌ను ఎంపీగా చేసింది.2019 ఎన్నికలలో రఘురామకృష్ణంరాజుకు 4,49,234 ఓట్లు రాగా తెలుగుదేశం నుంచి పోటీచేసిన కలవపూడి శివకు 4,16,558 ఓట్లు,జనసేన అభ్యర్థి పవన్‌సోదరుడు నాగబాబుకు 2,50,802ఓట్లు,కనుమూరి బాపిరాజుకు 13,941(కాంగ్రెస్) ఓట్లు, బిజెపి అభ్యర్థి పైడికొండల మాణిక్యాలరావుకు 12,414 ఓట్లు వచ్చాయి.చిత్రంగా ఈ ఎన్నికలో నోటాకు కూడా 12,109 ఓట్లు రావడం విశేషం.ఇప్పుడు కూటమిలో సామాన్య కార్యకర్తగా బిజెపిలో జెండా పట్టుకున్న భూపతిరాజు శ్రీనివాసవర్మ 2024 ఎన్నికల్లో ప్రధానపోటీ ఇస్తున్నారు. జనసేన, తెలుగుదేశం,బిజెపి త్రిముఖ వ్యూహంతో వైసిపి అభ్యర్థిపై తలపడుతున్నారు.వైసిపి అభ్యర్థిగా ఎవరూ ఎప్పుడు ఊహించని గూడూరి ఉమాబాలను జగన్ బరిలోకి దింపారు.ప్రారంభంలో ఉమాబాలా..? అభ్యర్థి అన్నవారు ఇప్పుడు ఆమె ప్రచార సరళి దూకుడు చూసి జగన్ ఎంపిక నూరు శాతం కరెక్ట్ అంటున్నారు. ఆమెకు ఆ సామాజికవర్గ బలం కూడా కొండంత అండగా నిలిచింది.శ్రీనివాసవర్మ పార్లమెంట్ బరికి కొత్తకాదు.1994లో ఆయన పోటీచేసారు.అప్పటి నుండి నియోజకవర్గ సమస్యలపై పట్టుసాధించారు. అవసరమనుకున్నప్పుడు ఈ పదేళ్ళలో కేంద్రం నుండి నిధులు తేవడంలోను,కేంద్ర మంత్రుల వద్ద కూర్చుని ముఖ్యమైన పనులు చేయడంతోను,పార్టీ రాష్ట్ర అధ్యక్షులతో కలివిడిగా ఉంటూ వికసిత్ భారత్‌లో భాగస్వాములుగా నిలిచారు.ఆయనకు ఈ పార్లమెంట్‌లోనే కాకుండా ఉమ్మడి పశ్చిమ జిల్లాపై పరిపూర్ణ అవగాహన ఉంది.ఎందరో ఉద్దండులను కాదని కమలదళం వర్మను బరిలో దింపటానికి ఆయన వెనుక కులదళం, కరెన్సీ బలం లేకపోయినా సామాన్య కార్యకర్తగా భుజాలు అలిసిపోయే వరకు మోసిన జెండాను చూసి కమలం ఆయన చేతుల్లో పెట్టింది.పార్లమెంట్ నియోజకవర్గంలో 21మంది బరిలో వున్నా ప్రధాన పోటీ ఉమాబాలా వెర్సెస్ వర్మ 2024లుగా మారింది.ఆమె జగన్ ప్లస్ సంక్షేమంను నమ్ముకుని ముందుకు వెళుతున్నారు.శ్రీనివాసవర్మ మోడి ప్లస్ కూటమి ప్లస్ షణ్ముఖ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు.ఒకరు అందుకున్న సంక్షేమం తాలూకు సంతృప్తి ఈవిఎంలో ఓట్ల రూపంలో మారుతుందని మరొకరు కూటమి ఆరు హామీలు ప్లస్ కాపు సామాజిక వర్గం పవన్ అభిమానం అజేయంగా నిలుస్తుందని విశ్వసిస్తున్నారు. ఎవరికి వారు గెలుపుకోసం ఉషోదయం నుండి అర్ధరాత్రి వరకు కష్టపడుతునే వున్నారు.జనం దీవెన ఎవరికి ఉంటుందో చూడాలి. 2019 ఎన్నికలో ఈ లోక్‌సభకు ప్రధాన ప్రత్యర్థులుగా పోటీపడిన త్రిబుల్‌ఆర్, కలవపూడి శివ ఉండి అసెంబ్లీ బరిలో పోరుకు నిలవడం ఈ ఎన్నికల్లో విశేషం. లోక్‌సభకు మాత్రం ఇరువురు ప్రత్యర్థులకు అసెంబ్లీ నియోజకవర్గాలల్లో పెద్ద ఎత్తున క్రాస్ ఓటు జరుగుతుందని రాజకీయ గణాంక యోధుల అభిప్రాయం. అదే జరిగితే ఎడ్జ్ అభ్యర్థిని విన్నర్‌గా మారుస్తుందని నమ్మకం.





# టి-20 వరల్డ్ కప్‌కు ఉగ్ర ముప్పు



## ఉగ్ర సంస్థ ఇస్లామిక్ స్టేట్ నుండి బెదరింపున

## అత్యంత కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామన్న వెస్టిండీస్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తున్న టి20 ప్రపంచ కప్-2024 టోర్నీకి ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉంది. దీనికి సంబంధించి ప్రపంచ కప్ క్రీడలపై దాడులు చేయనున్నట్లు ఉగ్రవాదుల నుండి బెదిరింపులు రావడం ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. టి20 వరల్డ్ కప్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా జరిగే ప్రధాన ఈ వెంట్లను లక్ష్యంగా చేసుకుంటామని ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ బెదిరింపులకు దిగింది. ఐఎస్ఐకు చెందిన మీడియా గ్రూప్ నాషీర్ పాకిస్థాన్ ద్వారా ప్రపంచ కప్‌కు ముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాల సమాచారం అందింది. దీంతో క్రికెట్ మ్యాచ్‌లకు భద్రతా పరమైన ముప్పు పొంచి ఉందన్న భయాలను ఉత్తర పాకిస్థాన్ నుండి సమాచారం వచ్చినప్పటి నుండి క్రికెట్ వెస్టిండీస్ భయాందోళనలకు గురి చేసింది. ఈ టి20 ప్రపంచక కప్‌కు వెస్టిండీస్, అమెరికా ఆతిథ్యం ఇస్తున్నాయి. జూన్ 1 నుండి ప్రతిష్టాత్మక టోర్నీ ప్రారంభమై అదే నెల 29వ తేదీతో ముగియనుంది. ఇంకో 25 రోజుల్లో మొదలు కానున్న వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో పాల్గొనేందుకు వివిధ ప్రపంచ దేశాలు ఇప్పటికే తమ తమ జట్లను ప్రకటించాయి. ఈ నేపథ్యంలో తాగాజా ఈ టోర్నీకి ఉగ్రవాదుల నుండి ముప్పు ఏర్పడనుంది.

ఉగ్రదాడి బెదిరింపుల ఈ నేపథ్యంలో వెస్టిండీస్ క్రికెట్ బోర్డు అప్రమత్తమైంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు వెస్టిండీస్ క్రికెట్ బోర్డు (డబ్ల్యూసిబి) సిఇఒ జానీ గ్రేవ్స్ స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ కప్‌కు హాజరయ్యే ప్రతీ ఒక్కరి భద్రతే మా తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఇందు కోసం కట్టుదిట్టమైన ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామని వెల్లడించారు. నిఘా వర్గాల హెచ్చరికల ప్రకారం ప్రో-ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) మీడియా వర్గాలు క్రీడా కార్యక్రమాలపై హింసను ప్రేరేపించే ప్రచారాలను ప్రారంభించాయన్నారు. ఇందులో ఆఫ్ఘనిస్తాన్-పాకిస్థాన్ బ్రాంచ్, ఐఎస్-కె నుండి వీడియో సందేశాలు ఉన్నాయని వివరించారు. దీంతో ఒక సమగ్రమైన, బలమైన భద్రతా ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ కప్ ముప్పును ఎదుర్కొనేందుకు కారికామ్ మరియు భద్రతా ఏజెన్సీలు రంగంలోకి దిగాయని పేర్కొన్నారు.


బార్బడోస్ ప్రాంతీయ భద్రతా అధికారులు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తున్న ఈ టి20 వరల్డ్ కప్ ఈవెంట్‌కు వచ్చిన బెదిరింపులను పర్యవేక్షిస్తున్నారని తేల్చిచెప్పారు. కాగా వెస్టిండీస్‌లోని అంటిగ్వా, బార్బుడా, బార్బడోస్, గయానా, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్ అండ్ గ్రెనడైన్స్, ట్రినిడాడ్, టొబాగోలలో ఈ టీ 20 ప్రపంచ కప్ టోర్నీ సంబంధించి మ్యాచ్‌లు జరుగుతాయి. అయితే అమెరికాలోని ఫ్లోరిడా, న్యూయార్క్, టెక్సాస్ లలో జరగనున్న టీ 20 ప్రపంచ కప్ మ్యాచ్‌లకు మాత్రం ఎలాంటి ముప్పు వాటిల్లే సూచనలు లేవు.



# ఐపిఎల్ నుండి మయాంక్ ఔట్

**న్యూఢిల్లీ:** అత్యంత వేగవంతమైన బౌలింగ్‌తో సంచలనం సృష్టిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌లోని యువ పేసర్ మయాంక్ యాదవ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుండి అనూహ్యంగా వైదొలిగాడు. పొత్తి కడుపునకు గాయం కావడంతో మయాంక్ ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజనుకు దూరమయ్యాడని లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ ప్రధాన కోచ్ జస్టిస్ లాంగర్ వెల్లడించాడు. ఈ సారి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో 4 మ్యాచ్‌లు ఆడిన మయాంక్ 7 వికెట్లు పడగొట్టాడు. అయితే రెండు మ్యాచ్‌ల్లో మాత్రం అతడు తన కోటా ఓవర్లను పూర్తి చేయలేకపోయాడు. గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఒక ఓవర్ వేశాక పక్కన ఉన్న ఎముకల గాయంతో తప్పుకున్నాడు. నాలుగు వారాల పునరావాసం తర్వాత మళ్లీ జట్టులోకి వచ్చాడు. అయితే ముంబై ఇండియన్స్‌తో ఇటీవల జరిగిన మ్యాచ్‌లో మయాంక్ మళ్లీ గాయపడ్డాడు. మరోపక్క అత్యంత స్పీడ్ బౌలర్‌గా సంచలనాలు నమోదు చేస్తున్న మయాంక్‌పై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) దృష్టిసారించింది. 21 ఏళ్ల ఈ బౌలర్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇప్పటికే తన పేసర్ల కాంట్రాక్టు జాబితాలో చేర్చింది. అయితే తరచూ గాయాల బారిన పడుతున్న అతడిని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో చేర్చించి ప్రత్యేకంగా పునరావాస చర్యలు చేపట్టాలని భావిస్తోంది. గాయాల నుండి కోలుకుని ఫిట్‌నెస్ సాధిస్తే జూన్-జూలై నెలల్లో ఆస్ట్రేలియాలో పర్యటించే ఇండియా ఎ జట్టుకు ఎంపికచేయాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తద్వారా నవంబరు నెలలో ఆసిస్‌లో పర్యటించే భారత్ జట్టులోనూ మయాంక్‌ను చేర్చనుంది.

# భారత్ రెజ్లర్ పునియాపై సస్పెన్షన్ వేటు



**న్యూఢిల్లీ:** ప్రముఖ రెజ్లర్ బజరంగ్ పునియాకు నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) షాకిచ్చింది. డోపింగ్ పరీక్షకు శాంపిల్ ఇవ్వని కారణంగా అతడిపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్‌కు ముందు మార్చి 10వ తేదీన నేషనల్ యాంటీ డోపింగ్‌ఏజెన్సీ పునియా మూత్ర నమూనాలను సేకరించాలని కోరింది. కానీ అందుకు పునియా నిరాకరించడంతో అతడిపై క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. తదుపరి నిర్ణయం వెలువడే వరకూ అతడు ఏ ఈవెంట్లలో పాల్గొన కుండా సస్పెండ్ చేస్తున్నట్లు యాంటీ డోపింగ్ ఏజెన్సీ స్పష్టం చేసింది. ఇదే సమయంలో దీనిపై ఈ నెల 7వ తేదీ వరకూ స్పందించాలని బజరంగ్ పునియాకు అల్టిమేటం జారీ చేసింది. కాగా దీనిపై పునియా ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందిస్తూ తాను డోపింగ్‌టెస్టుకు శాంపిల్‌ఇచ్చేందుకు ఎప్పుడూ నిరాకరించలేదన్నాడు. అయితే యాంటీ డోపింగ్ పరీక్షకు వాడుతున్న కిట్లు గడువు ముగిశాయని తెలిపాడు. ముందు వాటిపై ఏచర్యలు తీసుకున్నారో చెప్పాలని తాను యాంటీ డోపింగ్ ఏజెన్సీ అధికారులను కోరానిి తెలిపారు. ఆ తర్వాత తనను పరీక్షించమని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. దీనిపై తమ న్యాయవాది త్వరలోనే సమాధానమిస్తారని పునియా వివరణ ఇచ్చారు. కాగా నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ విధించిన సస్పెన్షన్ నేపథ్యంలో ఒలింపిక్స్‌కు బరిలో దిగుతారా లేదా అనేది సందిగ్ధంగా మిగిలింది.

# ఒక్కో ప్లేయర్‌కు రూ.3 కోట్లు భారీ నజరానా



## బంపర్ ఆఫర్ ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు

**న్యూఢిల్లీ:** తమ దేశ క్రికెట్ ఆటగాళ్లను భారీ ప్రోత్సహకాలను అమలు చేయడం ద్వారా ట్రోఫీలను చేజిక్కించుకోవాని పాకిస్థాన్ భావిస్తోంది. ఇందులో భాగంగా పాక్ క్రికెట్ బోర్డు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ట్రోఫీని సాధిస్తే భారీ నజరానా టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో పాకిస్థాన్ క్రికెట్ జట్టు ట్రోఫీని దక్కించుకుంటే అందులోని ప్లేయర్లు ఒక్కొక్కరికి లక్ష డార్ల భారీ బహుమతిని ఇవ్వనున్నట్లు వెల్లడించింది. దీని ప్రకారం ఒక్కో ఆటగాడికి 3 కోట్ల రూపాయలు అందుకోనున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఈ విషయాన్ని వెల్లడించాడు. క్రికెట్ వేదికపై పాకిస్థాన్ టైటిల్ గెలవడం కంటే తమకు డబ్బు ఎక్కువ కాదని స్పష్టం చేశారు. గడ్డాఫీ స్టేడియం లాహోర్‌లో జాతీయ స్క్వాడ్‌తో తాజాగా జరిగిన సమావేశంలో చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఈ రివార్డులపై ప్రకటన చేశారు. మైదానంలో తమ పోరాట పటిమను ప్రదర్శించాలని ఆటగాళ్లను కోరారు. టి-20 ప్రపంచ కప్ టోర్నీలో ఆటగాళ్లు ఒత్తిడికి లోనుకాకుండా దృఢ సంకల్పంతో పాకిస్థాన్‌కు ప్రాతినిధ్యం వహిస్తారని నఖ్వీ ధీమా వ్యక్తం చేశాడు. కొంత మంది ఆటగాళ్లు అద్భుతమైన విజయాలను అభినందిస్తూ టి-20 మ్యాచ్‌లలో 3000 పరుగులను రేర్‌ఫీట్ సాధించినందుకు మొహమ్మద్ రిజ్వాన్‌కు, అదే విధంగా టి-20 ఫార్మాట్‌లో 100 వికెట్లు సాధించినందుకు ఫాస్ట్ బౌలర్ నసీమ్ షాకు మొహ్సిన్ నఖ్వీ ప్రత్యేక గ్రీన్ షర్టులను బహుకరించారు. కాగా పాకిస్థాన్ ఇటీవల్ న్యూజిలాండ్‌తో సిరీస్‌ను 2-2తో ముగించుకున్న సంగతితెలిసిందే. త్వరలో ఇంగ్లాండ్‌సిరీస్‌కు సిద్ధమవుతోంది. అలాగే జూన్ 1 నుండి వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న టి-20 వరల్డ్ కప్-2024 టోర్నీకి ఇప్పటికే అన్ని జట్లు దాదాపు తమ వరల్డ్ కప్ జట్లను కూడా ప్రకటించాయి. అయితే పాకిస్థాన్, శ్రీలంక క్రికెట్ బోర్డులు ఇంకా తమ తమ జట్లను ప్రకటించాల్సి ఉంది.

# వాణిజ్యం

# లాభాల్లో సెన్సెక్స్, నష్టాల్లో నిఫ్టీ

**ముంబై, మే 6:** ఉదయం భారీ లాభాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు ఇంట్రాడేలో ఒడుదుడుకుల తర్వాత ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 17పాయింట్ల స్వల్ప లాభంతో 73,878.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 33.15 పాయింట్లు నష్టపోయి 22,442.70 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 28 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 273 పాయింట్లను కోల్పోయాయి. ముగింపు సమయంలో నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ 2.76శాతం పెరిగింది. ఇదే క్రమంలో నిఫ్టీ పిఎస్‌యుబ్యాంకు ఇండెక్స్ 3.66 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 2.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ సూచి 1.75శాతం నష్టపోయాయి. ఎన్ఎస్ఇలో బ్రిటానియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్ టిఐఎమ్, సన్‌ఫార్మా, అపోలో హాస్పిటల్స్, అపోలో హాస్పిటల్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐబ్యాంకు, టాటా స్టీల్,జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా కన్జ్యూమర్, ఎయిర్ టెల్, విప్రో, హెచ్‌డిఎఫ్‌షి బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకు కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో టైటాన్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోల్ ఇండియా, బిపిసిఎల్, ఎస్‌బిఐ, అదానీ పోర్ట్స్, ఎన్‌టి పిసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఒఎన్‌జిసి, హిండాల్కో, గ్రాసిమ్ ఇండియా, హీరో మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌టి, రిలయన్స్, బజాజ్ ఫిన్ సర్వ్, పవర్ గ్రిడ్, బజాజ్ ఆటో, డాక్టర్ రెడ్డీస్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# ఇండీజీన్ ఐపిఒ షురూ..

**ముంబై, మే 6:** ఆరోగ్య సంరక్షణ రంగంలోని సంస్థలకు సాంకేతిక సేవలు అందించే ఇండీజీన్ లిమిటెడ్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. రూ.1,842 కోట్లు సమీకరించేందుకు సిద్ధమైంది. మే 8న పబ్లిక్ ఇష్యూ ముగియనుంది. ధరల శ్రేణి రూ.430-452గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు రూ.14,916తో కనీసం 33 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో రూ.760 కోట్ల విలువ చేసే కొత్త షేర్లను జారీ చేస్తున్నారు. మరో రూ.1,082 కోట్లషేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద విక్రయిస్తున్నారు. పబ్లిక్ ఇష్యూలో 50శాతం షేర్లను అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేశారు. ఈ కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.549 కోట్లు సమీకరించింది. రూ.452 ధర వద్ద 1.21 కోట్ల షేర్లను విక్రయించింది. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, మూలధన అవసరాలు, గత కొనుగోళ్ల బకాయిలు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఇండీజీన్‌ను 1998లో స్థాపించారు. ఈ కంపెనీ బయోఫార్మా, బయోటెక్, వైద్య పరికరాల తయారీ రంగంలోని క్లినికల్ ట్రయల్స్, నియంత్రణాపరమైన అంశాలు, ఫిర్యాదులు, అమ్మకాల వంటి విభాగాల్లో కంపెనీలకు తోడ్పాటునందిస్తుంది. 2023 మార్చిలో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తుల విలువ రూ.2,203 కోట్లుగా ఉంది. ఆదాయం రూ.2,364 కోట్లు, పన్నేతర లాభం రూ.266 కోట్లుగా నమోదైంది.




# 55% పెరిగిన ఇండియన్ బ్యాంకు నికరలాభం




**ముంబయి, మే 6:** ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంకు మార్చి నెలతో ముగిసిన త్రైమాసికంలో లాభాలు 55శాతం పెరిగినట్లు ప్రకటించింది. నాలుగో త్రైమాసికంలో 2247 కోట్ల రూపాయలు నికరలాభం ఆర్జించింది. బ్యాంకు అంతకుముందు ఏడాది ఇదే కాలానికిగాను 1447 కోట్లు మాత్రమే నికరలాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం బ్యాంకుపరంగా చూస్తే 16,887 కోట్ల వరకూ ఉంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 14,238 కోట్లు మాత్రమే రాబడులు సాధించింది. ఇక నికరవడ్డీ ఆదాయం తొమ్మిది శాతం పెరిగి 6015 కోట్లకు చేరింది. అంతకు ముందు ఏడాది 5508 కోట్లతో పోలిస్తే 9శాతం పెరిగిందని బ్యాంకు స్టాక్ ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను బ్యాంకు నికరలాభం 53శాతం పెరిగి 8063 కోట్లుగా ఉంది. గత ఏడాది లాభాలు 5282 కోట్లు మాత్రమే ఉంటే ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. మొత్తం రాబడులు కూడా 63,482 కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది 52,085 కోట్లు మాత్రమే ఆర్జించిందని తేలింది. బ్యాంకు నికర లాభాలు గణనీయంగా పెరగడంతో ఇండియన్ బ్యాంకు షేర్లు కూడా ట్రేడింగ్‌లో దూకుడు చూపించాయి. బిఎస్ఇలో ట్రేడింగ్ ముగిసే నాటికి 1.44శాతం పెరిగి 535.75 రూపాయలుగా కొనసాగాయి.

# నిరాశపరచిన ఇ-టూవీలర్స్ విక్రయాలు..

**ముంబై, మే 6:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విక్రయాలు ఏప్రిల్ నెలలో నిరాశపరిచాయి. దేశ వ్యాప్తంగా మార్చి నెలలో 1,37,146 యూనిట్లు రోడెక్కితే, గత నెలలో ఈ సంఖ్య సగానికంటే క్షీణించి 64,013 యూనిట్లకు పరిమితమైంది. సబ్సిడీ మొత్తం తగ్గడం, కొన్ని ప్రముఖ మోడళ్ల ధర పెరగడం ఈ క్షీణతకు కారణం. ఎన్నికల సీజన్ కావడం కూడా ప్రభావం చూపిందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. 2023 ఏప్రిల్‌లో కస్టమర్ల చేతుల్లోకి వెళితే ఈ-టూవీలర్ల సంఖ్య 66,873 యూనిట్లు. 2024 జనవరి, ఫిబ్రవరిలోప్రతినెలా 82 వేల యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. ఫేమ్-2 సబ్సిడీ అందుకోవడానికి మార్చి నెల చివరిది కావడం కూడా 1,37,146 యూనిట్ల గరిష్ట అమ్మకాలకు దోహదం చేసింది. కంపెనీలు మోడల్‌ను బట్టి రూ.4వేలతో మొదలుకుని రూ.16వేల వరకు ధరలను పెంచడం విశేషం. అయితే నూతన ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024 ఏప్రిల్ 1 నుంచి జులై 31 వరకు అమల్లో ఉంటుంది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనానికి గరిష్టంగా రూ.10వేలు, ఈ-రిక్షా, ఈ-కార్ట్‌కు రూ.25వేలు, ఈ-ఆటోకు రూ.50వేలు సబ్సిడీఆఫర్‌చేస్తారు. ఇక ఏప్రిల్ ఈ-టూవీలర్ల విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్, టివిఎస్ మోటార్ కో, బజాజ్‌ఆటో, ఏథర్‌ఎనర్జీ, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ టాప్‌లో నిలిచాయి.



# నియామకాలు తగ్గించిన కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ

**ముంబై, మే 6:** భారత ఐటి సేవల రంగంపై చాలా మంది యువత ప్రస్తుతం కోటిఆశలతో ఎదురుచూస్తున్నారు. కొత్త ఉద్యోగ నియమాకాలు మళ్లీ ప్రారంభం కావాలని భావిస్తున్నారు. అయితే తాజాగా డేటా మాత్రం షాకింగ్ వివరాలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఐటి సేవల రంగంలోని ప్రధాన కంపెనీలైన కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ ఉద్యోగుల నియామకాలను భారీగా తగ్గించేశాయి. రెగ్యులేటరీ ఫైలింగ్స్ డేటా ప్రకారం సదరు కంపెనీలు నియమించబడిన మొత్తం ఉద్యోగుల సంఖ్య 2022తో పోలిస్తే 2023లో ప్రపంచవ్యాప్తంగా 1,51,607 తగ్గింది. రెండు కంపెనీల ఉద్యోగుల్లో ఎక్కువ మంది భారతదేశంలోనే పనిచేస్తున్నారు. అంటే ఈ వార్త నేరుగా భారతీయ టెక్కీలపై ప్రభావాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. రెండు కంపెనీలు సంయుక్తంగా ఇండియాలో 4 లక్షల మంది టెక్కీలున నియమించుకుంటాయి. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న కాగ్నిజెంట్ 2022లో మొత్తంగా 1,32,000 మంది ఉద్యోగులను నియమించుకుంది. ఇదేక్రమంలో ఫ్రెంచ్ ఐటి కన్సల్టెన్సీ సంస్థ క్యాప్‌జెమినీ మొత్తం 1,40,789 మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంది. ఇదే విధంగా 2023లో కంపెనీల రిక్రూట్‌మెంట్ సరళిని గమనిస్తే కాగ్నిజెంట్ కేవలం 60వేల మందిని నియమించుకోగా, క్యాప్‌జెమినీ 61,182 మంది టెక్కీలను మాత్రమే నియమించుకుంది. రెండు కంపెనీలు సంయుక్తంగా 1,51,607 మందిని అంతకుముందు యేడాది కంటే తక్కువగా నియమించుకు న్నాయి. 2024 మార్చి త్రైమాసికంలో కాగ్నిజెంట్‌లో ఉద్యోగుల సంఖ్య 7,100 తగ్గి 3,44,400కి పడిపోయింది. ఇక ఇదే క్రమంలో భారతీయ ఐటి సేవల కంపెనీలను పరిశీలిస్తే, టాప్ టెక్ కంపెనీలైన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో మార్చితో ముగిసిన కాలానికి 2022 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే సుమారు 70వేల మంది టెక్కీలను తక్కువగా నియమించుకున్నాయని వెల్లడైంది. 2023లో కాగ్నిజెంట్ ఉద్యోగులను ఇళ్లకు పంపిచేందుకు పరిహారం రూపంలో 115 మిలియన్ డాలర్లను వెచ్చింది. అలాగే ఫెసిలిటీలను రద్దు చేసుకున్నందుకు 114 మిలియన్ డాలర్లను వెచ్చించినట్లు వెల్లడించింది. ఇదే క్రమంలో టెక్ కంపెనీలు జనరేటివ్ ఏఐ వినియోగం వల్ల కంపెనీలు ఫ్రెషర్ల లేదా లెవెల్ వన్ ఉద్యోగులను తక్కువగా నియమించుకునేలా చేసింది.




# నిమిషాల్లో రూ.800 కోట్లు లాస్!

**ముంబై, మే 6:** భారత్ స్టాక్ మార్కెట్లో అతిపెద్ద పెట్టుబడిదారుల్లో ఝున్‌ఝున్‌వాలా కుటుంబం ప్రముఖమైనది. అందుకే రాకేష్ ఝున్‌ఝున్‌వాలా మరణించినప్పటికీ, వారి కుటుంబ పోర్ట్‌ఫోలియోను చాలామంది ఇప్పటికే ఫాలో అవుతుంటారు. ఇప్పుడు పెట్టుబడి బాధ్యతలను ఆయన భార్య రేఖాచూసుకుంటున్నారు. రాకేష్ ఝున్‌ఝున్‌వాలా ఉన్నప్పటి నుంచి పెట్టుబడులు ఎక్కువగా టాటాలకు చెందిన టైటాన్ కంపెనీ షేర్లలో ఉండేవి. అయితే తాజాగా గతవారం చివరిలో టైటాన్ స్టాక్ తన మార్చి త్రైమాసికానికి సంబంధించిన ఫలితాలను ప్రకటించింది. దీంతో సోమవారంమార్కెట్లు ప్రారంభం కాగానే టైటాన్ కంపెనీ షేర్లు ఏకంగా 5శాతం క్షీణతను నమోదు చేశాయి. మార్కెట్ అంచనాలను నాలుగో త్రైమాసికంలో కంపెనీ అందుకోవడంతో విఫలం అవ్వడంతో స్టాక్ పతనానికిగురైంది. దీంతో రేఖా ఝున్‌ఝున్‌వాలాకు ఏకంగా నిమిషాల్లోనే రూ.805 కోట్ల భారీ నష్టం వాటిల్లింది. ఆమె పెట్టుబడి సంపద వందల కోట్లలోతగ్గిపోయింది. వివరాల్లోకి వెళితే, మార్చి 31, 2024 నాటికి ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీకి టైటాన్ కంపెనీలో 5.35 శాతం వాటాలున్నాయి. శుక్రవారం మార్కెట్లో టైటాన్ క్లోజింగ్ ప్రైస్ ప్రకారం వీటి మార్కెట్ విలువ దాదాపు రూ.16,792 కోట్లుగా ఉంది. సోమవారం షేర్ ధర పతనం కారణంగా టైటాన్ మార్కెట్ క్యాప్ ఏకంగా శుక్రవారం ఉన్న రూ.3,13,868 కోట్ల నుంచి ప్రస్తుతం రూ.2,98,815 కోట్లకు పడిపోయింది. సోమవారం ఇంట్రాడేలో టైటాన్ షేర్ ధర 5.18 శాతం మేర క్షీణతతో బిఎస్ఇలో ఒక్కోటి రూ.3,352.25కి పడిపోయింది. టైటాన్ జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాలను పరిశీలిస్తే, జ్యుయెలరీ వ్యాపారంలో కొనసాగుతున్న కంపెనీ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 7శాతం పెరిగి రూ.786 కోట్లకు చేరుకుంది. ఇదే క్రమంలో త్రైమాసికంలో కంపెనీ ఆదాయంవార్షిక ప్రాతిపదికన 17శాతం వృద్ధితో రూ.10,047 కోట్లుగా నమోదైంది. పసిడి, వెండిధరలు విపరీతమైన పెరుగుదల క్రమంలో జ్యుయెలరీ వ్యాపారంలో బలహీనమైన డిమాండ్ వాతావరణం, తీవ్రమైన పోటీ వినియోగదారుల ఆఫర్‌ల కారణంగా ఆభరణాల వ్యాపారం మార్జిన్‌లు తగ్గుదలకు దారితీసినట్లు ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ అభిప్రాయపడింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.